
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 301 పేజీలు : 10+4 వెల : 6.50

పార్లమెంటు సందర్భంగా రేపు అఖిలపక్ష భేటీ 5వ

కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు: ఏడుగురు సజీవదహనం

## 5 రాష్ట్రాల ఎగ్జిట్‌పోల్స్

**తెలంగాణ**

| మొత్తం 119 | కాంగ్రెస్ | బిఆర్‌ఎస్ | బిజెపి | ఇతరులు |
|---|---|---|---|---|
| చాణక్య స్ట్రాటజీస్ | 67-78 | 22-31 | 6-9 | 6-7 |
| సీ-ప్యాక్ | 65 | 41 | 4 | 9 |
| సిఎన్‌ఎన్ న్యూస్-18 | 56 | 48 | 10 | 5 |
| ఇండియా టీవీ-సీఎన్‌ఎక్స్ | 63-79 | 31-47 | 2- 4 | 5-7 |

**రాజస్థాన్**

| మొత్తం 199 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| దైనిక్‌భాస్కర్ | 98-105 | 85-95 | 00 |
| ఇండియాటుడే,యాక్సిస్ మై ఇండియా | 80-100 | 86-106 | 1-2 |
| ఇండియా టివి, సిఎన్‌ఎక్స్ | 80-90 | 94-104 | 00 |

**ఛత్తీస్‌గఢ్**

| మొత్తం 90 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| దైనిక్‌భాస్కర్ | 35-45 | 46-55 | 00 |
| ఇండియా టుడే యాక్సిస్ మై ఇండియా | 36-46 | 40-50 | 00 |
| ఇండియా టివి సిఎన్‌ఎక్స్ | 30-40 | 46-56 | 00 |

**మధ్యప్రదేశ్**

| మొత్తం 230 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| దైనిక్ భాస్కర్ | 95-115 | 105-120 | 00 |
| ఇండియా టుడే యాక్సిస్ మైఇండియా | 140-162 | 68-90 | 0-2 |
| ఇండియా టివి సిఎన్‌ఎక్స్ | 140-159 | 70-89 | 00 |

**మిజోరం**

| మొత్తం 40 | బిజెపి | కాంగ్రెస్ | ఎంఎన్‌ఎఫ్ | జడ్‌పిఎం |
|---|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 00 | 2-8 | 15-21 | 12-18 |
| ఇండియా టివి సిఎన్‌ఎక్స్ | 0-2 | 8-10 | 15-21 | 12-18 |
| జన్‌కీ బాత్ | 0-2 | 7-10 | 10-14 | 15-25 |


గురువారం చింతమడకలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు

### చెదురుమదురు ఘటనల మధ్య పోలింగ్ ప్రశాంతం

ఇవిఎంలు మొరాయించడంతో పలుచోట్ల ఆలస్యం..

సమస్యాత్మక కేంద్రాల వద్ద భారీగా పోలీసుల మొహరింపు

22 వేల మంది మైక్రో అబ్జర్వర్ల నియామకం

119 -బిఆర్ఎస్, కాంగ్రెస్ -118, బిజెపి -111 సీట్లలో పోటీ

విధుల్లో 1.85 లక్షల మంది సిబ్బంది

# ఓటెత్తిన తెలంగాణ

## పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఓటింగ్ 70 శాతానికి పెరిగే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్30:** చెదురుమదురు ఘటనల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం మందకోడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత పోలింగ్ పుంజుకుంది. సాయంత్రం వరకు పోలింగ్ వేగంగానే సాగింది. పట్టణ ప్రాంతాల్లో ఉదయం ప్రముఖులు ఓట్లు వేసినప్పటికీ, తర్వాత సాధారణ ఓటర్లు ముందుకు వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లే కూలీలు ఉదయమే ఓటింగ్‌లో పాల్గొని పనులకు వెళ్లారు. ఉదయం 9 గంటల వరకు 8 శాతం పోలింగ్ జరగ్గా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 36.69శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 63.94 శాతం పోలింగ్ జరిగింది. తర్వాత లైన్‌లో ఉన్న ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో పోలింగ్ శాతం 70శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. గత 2018లో 73శాతం పోలింగ్ జరిగింది. సరిహద్దులోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సిర్పూర్, చెన్నూరు,బెల్లంపల్లి,మంచిర్యాల,ఆసిఫాబాద్,మంథని,భూపాలపల్లి,ములుగు, పినపాక,ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. మిగిలిన 106 నియోజకవర్గాల్లో... సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఎన్నికల్లో మొత్తం 2,290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అందులో 2068 మంది పురుషులు 221 మంది మహిళలు ≫2


చింతమడకలో సిఎం కెసిఆర్


కొడంగల్‌లో రేవంత్


అంబర్‌పేటలో కిషన్‌రెడ్డి

# కెసిఆర్‌కు ఇక కలలే!

### అక్రమ సంపాదనతో అధికారం శాశ్వతమనుకున్న సిఎం

### బిఆర్ఎస్ 25 సీట్లకంటే మించి రావు

### కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకోవచ్చు: రేవంత్‌రెడ్డి


గురువారం మీడియాతో పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్,నవంబర్ 30 ప్రభాతవార్త:** అక్రమంగా సంపాదించిన సంపాదనతో ఎన్నికల్లో గెలుపొందడం ద్వారా అధికారంలో శాశ్వతంగా ఉండొచ్చని కెసిఆర్ కలలు కన్నారని కానీ తెలంగాణ సమాజంలోని చైతన్యం ముందు ఆయన అహంకారం ఓడిందని టిపిసిసి అధ్యక్షుడు కామారెడ్డి అభ్యర్థి అన్నారు.అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత కామారెడ్డిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు.

బిఆర్ఎస్ 25 సీట్ల కంటే మించి ఎక్కువ గెలిచే అవకాశం లేదని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈరోజు నుంచి సంబరాలు చేసుకోవచ్చని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యర్తలు గెలుపు కోసం తీవ్రంగా క్షేత్రస్థాయిలో పనిచేశారని ఆయన అన్నారు. తెలంగాణ చైతన్యవంతమైనదని కామారెడ్డి ప్రజలు నిరూపించారని ఆయన అన్నారు. ఓటమి ఖాయమని తెలిసినప్పుడల్లా కెసిఆర్ నియోజకవర్గం మార్చారని విమర్శించారు. గతంలో సిద్దిపేట, కరీంనగర్, మహబూబ్‌నగర్, గజ్వేల్, ఇప్పుడు కామారెడ్డి పోటీ చేశారని ప్రజలు ఓడించి గట్టి గుణపాఠంనేర్పుతున్నారని ఆయన అన్నారు. డిసెంబర్ 3 ఎన్నికల ఫలితాలు వచ్చే రోజుకు ప్రత్యేకత ఉంది శ్రీకాంతాచారి ఆత్మార్పణంతో తుదిశ్వాస విడిచి తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్ళాడని ఉద్యమంలో ప్రాణత్యాగాలు వుంటాయని తెలిపాడని అన్నారు. శ్రీకాంతాచారి యదర్మరాజుతో పోరాడి డిసెంబర్3న ప్రాణత్యాగం చేసిన రోజున ఫలితాలు వస్తున్నాయి. ఎంతో మంది యువత తెలంగాణ వస్తే తమ కలలు పండుతాయని ఆశించి ప్రాణం తీసుకున్న శ్రీకాంతాచారి మరణించిన రోజున ఫలితాలు రావడం యాదృచికం ఎందుకంటే ఈ ప్రభుత్వం పదేళ్ళలో యువతను విస్మరించింది. తెలంగాణ యువపిల్లల భవిష్యత్‌ను నిర్లక్ష్యం చేసిన డిసెంబర్ 3ననే కెసిఆర్ పాలన ముగియాలని ఆయన తలరాతపై రాసినారు. దొరల తెలంగాణ అంతమైపోతుంది. సోనియాగాంధీ ఆశిస్సులతో డిసెంబర్ 9న తెలంగాణ ఆవిష్కృతమైనరోజున మా ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయబోతుంది. చాలామంది మేం చెప్పింది నమ్మలేదు. కానీ ప్రజల చైతన్యంపై మాకు నమ్మకం వుంది.తెలంగాణకు పట్టిన పదేళ్ళపీడ తొలగిపోనుంది. ఎగ్జిట్ పోల్ అన్నీకూడాకాంగ్రెస్ అధికారంలోకివస్తుందని చెబుతున్నాయి. ≫2

# హ్యాట్రిక్ కొడతాం

### 70కి పైగా సీట్లతో మళ్లీ అధికారం

### ఎగ్జిట్ పోల్స్ చూసి కంగారు పడొద్దు: మంత్రి కెటిఆర్



గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్30:** ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చూసి కంగారు పడాల్సిన పనిలేదని, 70కి పైగా స్థానాల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొడతామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ తమకు వ్యతిరేకంగా ఉండటం ఇది తొలిసారి కాదన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రకమైన ఎగ్జిట్ పోల్స్‌ను గతంలోనూ చూశామని, ఎగ్జిట్ పోల్ తప్పు అని నిరూపించడం మాకు కొత్తేమీ కాదని తెలిపారు. కొన్ని మీడియా సంస్థలు సర్వేలు చేయకుండా... ఏదో 200 మందిని అడిగినట్లు చేసి... దాన్ని గొప్పగా చేసి చూపిస్తారని, గతంలో ఐదు మీడియా సంస్థలు సర్వేలు చేస్తే అందులో ఒక్కటే నిజమైందని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. అస్సలు ఏ లాజిక్‌తో ఎగ్జిట్ పోల్స్ ఇస్తున్నారో అర్థం కావట్లేదని, ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తోందని అన్నారు. 2018 ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 88 సీట్లు వస్తాయని ఏ సర్వే కూడా గుర్తించలేకపోయిందని... అప్పటి ఫలితాలు ఎలా ఉన్నాయో ప్రజలు చూశారని కెటిఆర్ అన్నారు. ప్రస్తుతం 88కి పైగా స్థానాలు వస్తాయని అంచనా వేసినప్పటికీ కొన్ని కారణాల వల్ల 70కి పైగా స్థానాల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందన్నారు. ఎగ్జిట్ పోల్స్‌కు అంత శాస్త్రీయత ఉందని తాము అనుకోవట్లేదన్నారు. పోలింగ్ జరుగుతుండగానే ఎగ్జిట్ పోల్స్ సర్వే జరుగుతుందని, ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చూసి కార్యకర్తలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఒకవేళ డిసెంబర్ 3న ఎగ్జిట్ పోల్స్ తప్పు అయితే... తప్పు జరిగిందని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెబుతారా? అని ఎగ్జిట్ పోల్స్ ప్రచురించిన మీడియా సంస్థలను ప్రశ్నించారు. ఎవ్వరూ కన్ఫ్యూజన్ కావొద్దని... వందకు 100శాతం అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు. గత 90 రోజులుగా కష్టపడ్డ మా కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గంట,గంటన్నర సేపు పోలింగ్ జరిగేది ఉందని, 70కి పైగా స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇంకా పోలింగ్ శాతం తేలలేదని ఫైనల్ పోలింగన ఎంత జరిగిందేని శుక్రవారం ఉదయం తెలుతుందని తెలిపారు.

### ఎంపీలు, ఎమ్మెల్యేలపై నమోదైన కేసుల విచారణకు

## ప్రత్యేక ధర్మాసనం

### హైకోర్టు సిజె అలోక్ అరాధే

**హైదరాబాద్, నవంబరు 30 , ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎంపీలపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణకు ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేయాలని హైకోర్టు నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికేసులు పెండింగ్‌లో ఉన్నాయో డిసెంబర్15 లోగా పూర్తి వివరాలను సమర్పించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, జస్టిస్ టి వినోద్‌కుమార్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారి చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఎమ్మెల్యేలు, ఎంపీలపై నమోదైన క్రిమినల్ కేసులపై హైకోర్టు సుమోటోగా విచారణ చేస్తోంది. ఈ పిటిషన్‌ను గురువారంమరోమారు విచారించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కేసులను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ప్రాధాన్యత క్రమంలో వివరాలను సమర్పించాలని ఆదేశించింది. ఉరిశిక్ష, యావజ్జీవ శిక్షలు ఖరారయ్యే కేసులకు ≫2

# 'సాగర్' వద్ద ఉద్రిక్తత

### తెలంగాణ, ఎపి పోలీసుల హైడ్రామా

### ఒకరినొకరు అడ్డుకొనడంతో టెన్షన్, టెన్షన్

### టెంట్లు, ముళ్లకంచెలతో 500 మంది పోలీసుల పహారా

### ఎన్నికల రోజున సెంటిమెంట్ రగిల్చే యత్నం: రేవంత్


నాగార్జున సాగర్ వద్ద భారీగా మొహరించిన పోలీసు బలగాలు

**హైదరాబాద్,నవంబర్ 30,ప్రభాతవార్త :** తెలంగాణలో బుధవారం ఓవైపు బ్యాలెట్ పోరుకు ఇవిఎంలు సన్నద్ధం చేస్తున్న సమయంలో నాగార్జున సాగర్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు తెలెత్తాయి. సాగర్ డ్యామ్‌పైకి ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అధికారులను, పోలీసులను వెళ్ళకుండా తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారు. తెలంగాణ పోలీసులు నాగార్జునసాగర్ వైపు వెళ్ళకుండా గేటు వేసి ఆంధ్రప్రదేశ్ అధికారగణంను అడ్డుకున్నరు. గేటు తీయమని శాంతియుతంగా ఎపి అధికారులు చెప్పినా తెలంగాణ పోలీసులు వినలేదు. ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్న గేటుకు సంబంధించిన సెన్సార్‌ను తెలంగాణ పోలీసులు పగలగొట్టారు. ఎపి ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు వారి సెక్యూరిటీ కల్పించారు. పోలీసుల సహకారంతో సాగర్ డ్యామ్‌పై ఏపి సరిహద్దుల్లో తమ పరిధిలో ఇరిగేషన్ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుడ్రామ్‌వద్ద ఇంకా ఉద్రిక్త పరిస్థితి ≫2



## ఓటర్లను ప్రలోభపెట్టిన బిఆర్ఎస్, కాంగ్రెస్

### బిజెపికి మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నా: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి చాలా సమర్ధవంతంగా పని చేసిందని, శక్తి మేరకు పనిచేశామని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి వెంకట రమణారెడ్డి గెలుపు అవకాశాలు దెబ్బతీయాలనే కుట్రతోనే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కామారెడ్డికి వచ్చారన్నారు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. ఇక్కడ బిజెపి అభ్యర్థి వెంకట రమణారెడ్డి భారీ మెజారీటితో ముఖ్యమంత్రి కెసిఆర్‌పై గెలవబోతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో కూడా బిజెపికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. యువత, పేదలు, బిసిలు, దళితులు, రైతులు బిజెపివైపు ఉన్నారని చాలా స్పష్టమవుతుందన్నారు. పోలింగ్‌లో బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్న విశ్వాసాన్ని కిషన్‌రెడ్డి వ్యక్తం చేశారు. అవినీతి, కుటుంబ పార్టీలు తెరవెనుక పనుతున్న కుట్రలను తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పదేళ్ల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏం చేసిందో, అదేవిధంగా బిఆర్ఎస్ కూడా ఏం చేసిందో వాటిపై చర్చ జరపకుండా డబ్బులు, మద్యం పంచడం, మజ్లీస్ పార్టీతో కలిసి బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారన్నారు. సాధ్యంకాని హామీలు ఇవ్వడం లాంటి వాటిపై ఆ పార్టీలు నమ్మకం పెట్టుకున్నాయన్నారు. వాస్తవ విషయాలపై ఈరెండు పార్టీలకు విశ్వాసం లేదని కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామీణ ప్రాంతాలలో బిజెపి కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడిందన్నారు. దీక్షా దివస్ పేరుతో బిఆర్ఎస్ పార్టీ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సిగ్గువిడిచి ప్రచారం చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలువస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్‌సరళితమకు అనుకూలంగా ≫2



గురువారం చింతమడకలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న సిఎం కెసిఆర్ దంపతులు



నందినగర్‌లో మంత్రి కెటిఆర్ దంపతులు



సిద్ధిపేటలో కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేసిన మంత్రి హరీష్

# పోటెత్తిన తెలంగాణ

≫ కాగా... ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. బిఆర్ఎస్ మొత్తం 119 స్థానాల్లో పోటీ చేయగా.. 118 చోట్ల కాంగ్రెస్, 111 చోట్ల బిజెపి పోటీ చేశాయి. భారతీయ జనతా పార్టీ మిత్రం పక్షం జనసేన 8 స్థానాల్లో బరిలో నిలిచింది. సిపిఎం 19,సిపిఐ ఒకచోట,బిఎస్పీ నుంచి 108 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇతర పార్టీలు,స్వతంత్రులు పెద్ద సంఖ్యలో పోటీలో నిలిచారు. అత్యధికంగా ఎల్‌బి నగర్‌లో 48 మంది పోటీ చేస్తుండగా... అత్యల్పంగా నారాయణపేట,బాన్సువాలో కేవలం ఏడుగురు మాత్రమే బరిలో నిలిచారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. 27,094 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు చేశారు.

దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 80 ఏళ్ల పైబడిన వారికి ఉచిత రవాణా సదుపాయం కల్పించారు. బ్రెయిలీ లిపిలోనూ ఓటరు స్లిప్పులు, నమూనా బ్యాలెట్లు ముద్రించారు. ఓటింగ్ శాతం పెంచేందుకు స్థానిక సంస్కృతిని చాటేలా 644 మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 120 కేంద్రాలను దివ్యాంగులు, 597 కేంద్రాలను మహిళలు, 119 కేంద్రాలను పూర్తిగా యువ ఉద్యోగులే నిర్వహించారు.

ఎన్నికల పరిశీలన కోసం 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు,స్క్వాడ్లను ఎన్నికల కమిషన్ నియమించుకుంది. దీంతో ఈ ఎన్నికల్లో దాదాపు 1.85 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొనున్నట్లు సమాచారం. 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు కోసం కేంద్ర ఎన్నికల సంఘం 375 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను, రాష్ట్ర ప్రభుత్వం 50వేల మంది పోలీసులను కేటాయించింది. ఎన్నికల కోసం 12,570 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన అధికారులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టారు. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్త ఘటనలు చోటు చేసుకున్నా... మొత్తంగా పోలింగ్ ప్రశాంతంగానే ముగిసినట్లు అధికారులు తెలిపారు.

కాగా, అన్ని నియోజకవర్గాల్లోని బూత్‌లలో పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాలు ముందు అంటే ఉదయం 5 గంటలా 30 నిమిషాలకు మాక్ పోలింగ్ చేపట్టారు. ఉదయం పోలింగ్ సమయాల్లో పలు పోలింగ్ యంత్రాలు మొరాయించాయి. తర్వాత వాటి స్థానాల్లో వెంటనే మరో పోలింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి పోలింగ్‌కు అంతరాయం కలగకుండా చేశారు. రాష్ట్రంలో మొత్తం 3కోట్ల 26లక్షల 2వేల 799 మంది ఓటర్లు ఉండగా,. అందులో పురుషులు ఒక కోటీ 62లక్షల 98వేల 418 ఓట్లు, మహిళలు ఒక కోటీ 63లక్షల ఒక వెయ్యి 705 ఓట్లు ఉన్నాయి. అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా 2676 ట్రాన్స్‌జెండర్ ఓట్లు ఉన్నాయి. కొత్తగా యువ ఓటర్లు(18-19)




హైదరాబాద్‌లో గురువారం కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన అనంతరం సిరా చుక్కను చూపుతున్న సిఇఒ వికాస్‌రాజ్

9లక్షల 99వేల 667 మంది ఉన్నారు. అందులో అబ్బాయిలు 5లక్షల 70వేల 274 మంది, అమ్మాయిలు 4లక్షల 29వేల 273 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్స్ 120 మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్ ఓటర్లు (80వేల పైబడి) 4లక్షల 40వేల 371 మంది ఉన్నారు. వీరి కోసం ఉచిత రవాణా సదుపాయం ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 2,944,దివ్యాంగులు 5లక్షల 6వేల 921 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల వయస్సు వారి సంఖ్య 9 లక్షల 99వేల 667 ఉన్నారు. అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని 59వేల 779 బ్యాలెట్ యూనిట్లను పోలింగ్ కోసం వినియోగించారు. రిజర్వ్ బ్యాలెట్ యూనిట్లు కలిపి 75వేల 464 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో ఉంచారు. 44వేల 828 కంట్రోల్ యూనిట్లు,49వేల 460 వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించారు. ఈవీఎం యంత్రాలకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిచేసేందుకు వీలుగా 400కు పైగా ఈసీఐఎల్ ఇంజనీర్లు తమ సేవలు అందించారు.

ఉదయం పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో కాసేపు పోలింగ్ నిలిచిపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు.

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ 33వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం పనిచేయలేదు, చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని 63వ నంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించింది. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని 117వ బూత్‌లో,హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని బిఎస్ఎన్ఎల్ పోలింగ్ బూత్ 153లో ఓటింగ్ యంత్రాలు పనిచేయలేదు. అధికారులు తక్షణమే స్పందించి దానిని సరిచేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రెజిమెంటల్ బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బూత్ నెంబర్ 209 ఈవీఎం మొరాయించింది.

దీంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలోని 199వ బూత్‌లో ఈవీఎం మొరాయించింది,. దీంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మరోవైపు మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సండోన్‌పల్లి గ్రామంలోని 85వ నంబర్ పోలింగ్ కేంద్రంలో వీవీ ప్యాట్ యంత్రం మొరాయించింది. దీంతో సుమారు గంట సేపు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. వెంటనే అక్కడ చేరుకున్న అధికారులు వీవీ ప్యాట్ యంత్రాన్ని సరిచేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ పాఠశాల ఈవీఎం మొరాయించింది.

దీంతో ఓటర్లు గంటల తరబడి క్యూ లైన్‌లోనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని గాంధీనగర్ పోలింగ్ కేంద్రంలోని ఓటింగ్ యంత్రం పనిచేయలేదు. సాంకేతిక సమస్య తలెత్తడంతో గంటసేపు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. అధికారులు వెంటనే మరో ఈవీఎం యంత్రాన్ని ఏర్పాటు చేసి ఎన్నిక సజావుగా సాగేందుకు ఏర్పాట్లు చేశారు.

| SINGAM KUIL VIOLET THURSDAY DrawDate on:30/11/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:215 | DAY - KUIL SERIES Dr No:215 |
| 1st Prize Rs.100000/- 526487 | 1st Prize Rs.100000/- 251694 |
| 2nd Prize Rs.7000/- 56456 | 2nd Prize Rs.7000/- 98296 |
| 3rd Prize Rs.3500/-<br>06779 21837 26496 28895 37683<br>44106 47373 49147 55245 64818 | 3rd Prize Rs.3500/-<br>02521 05450 06850 07704 17413<br>45392 48872 70292 75450 98675 |
| 4th Prize Rs.200/-<br>1158 1970 3059 4180 4734 5022 6327<br>6483 7674 8163 | 4th Prize Rs.200/-<br>0018 0400 0675 1565 2374 3375 3803<br>5734 7734 8564 |
| 5th Prize Rs.100/-<br>0826 1921 2317 3094 4048 6392 6709<br>8538 9178 9512 | 5th Prize Rs.100/-<br>1213 1234 2262 3139 3491 3564 3702<br>3989 4573 6078 |
| 6th Prize Rs.50/-<br>0152 2111 3404 4572 5882 7333 8907<br>0212 2138 3447 4592 5948 7369 9072<br>0260 2207 3487 4637 6047 7487 9133<br>0268 2466 3516 4736 6075 7714 9294<br>0479 2511 3617 4794 6085 7746 9420<br>0486 2585 3874 4956 6124 7861 9441<br>0497 2726 3953 4972 6287 7868 9573<br>0633 2790 4026 5040 6314 7871 9671<br>1017 2890 4152 5076 6351 8206 9826<br>1213 3058 4284 5103 6613 8210 9917<br>1331 3179 4378 5362 6736 8300<br>1506 3271 4389 5597 6835 8546<br>1647 3369 4514 5603 6838 8556<br>2036 3378 4525 5811 7155 8712<br>2051 3397 4554 5855 7162 8777 | 6th Prize Rs.50/-<br>0198 1963 3369 4637 5836 7728 9272<br>0273 1980 3381 4690 6116 7893 9312<br>0411 2095 3497 4716 6149 8028 9341<br>1160 2110 3876 4798 6245 8285 9361<br>1249 2245 3977 4838 6310 8448 9395<br>1292 2397 4339 5025 6352 8526 9452<br>1324 2465 4347 5059 6476 8761 9495<br>1406 2597 4360 5104 6562 8798 9549<br>1420 2801 4403 5249 6731 8882 9705<br>1427 2833 4556 5328 6752 8887 9887<br>1555 2894 4566 5420 6846 8891<br>1605 2945 4576 5433 7307 8895<br>1642 2950 4578 5637 7319 8927<br>1726 2978 4579 5684 7571 8943<br>1863 3023 4629 5710 7683 9194 |

| ROSA DEAR PLATINUM THURSDAY DrawDate on:30/11/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:215 | DAY - DEAR SERIES Dr No:215 |
| 1st Prize Rs.100000/- 769543 | 1st Prize Rs.100000/- 942268 |
| 2nd Prize Rs.7000/- 76351 | 2nd Prize Rs.7000/- 33907 |
| 3rd Prize Rs.3500/-<br>01726 28695 30044 32994 41796<br>42549 43393 58729 65433 85332 | 3rd Prize Rs.3500/-<br>00518 04421 10734 29438 32958<br>48361 60248 78373 89853 96909 |
| 4th Prize Rs.200/-<br>0025 1599 3550 4869 5863 6106 6366<br>7549 8407 9498 | 4th Prize Rs.200/-<br>0467 1630 1822 2215 2257 2447 3409<br>4736 7298 8358 |
| 5th Prize Rs.100/-<br>0523 0561 2030 2059 2828 6286 6719<br>8646 9672 9791 | 5th Prize Rs.100/-<br>0017 0393 0631 0715 2017 2614 3385<br>4623 5095 6388 |
| 6th Prize Rs.50/-<br>0264 1260 2977 4264 5976 7440 8814<br>0295 1507 2985 4407 6003 7470 8898<br>0540 1598 3073 4603 6282 7680 9089<br>0541 1765 3175 4841 6414 7755 9394<br>0556 1937 3272 4872 6438 7888 9525<br>0740 2016 3330 4929 6521 7962 9601<br>0850 2102 3354 5174 6761 8052 9605<br>0885 2190 3467 5392 6777 8290 9775<br>0934 2298 3756 5400 6888 8301 9827<br>0966 2301 3925 5586 7004 8404 9886<br>1155 2316 3988 5666 7018 8417<br>1156 2437 4013 5726 7227 8570<br>1157 2438 4030 5868 7233 8604<br>1179 2450 4188 5871 7260 8671<br>1256 2919 4253 5879 7297 8676 | 6th Prize Rs.50/-<br>0373 1390 3566 5130 6178 7416 9395<br>0747 1411 3616 5162 6293 7437 9400<br>0767 1584 3735 5302 6347 7450 9504<br>0812 1740 3933 5326 6634 7754 9542<br>0841 1987 3988 5485 6674 8080 9738<br>0997 2316 4107 5493 6763 8100 9750<br>1042 2485 4264 5525 6773 8155 9784<br>1074 2510 4394 5544 6850 8466 9794<br>1079 2629 4491 5608 6884 8643 9814<br>1111 2834 4743 5624 6949 8934 9876<br>1224 3002 4857 5760 6978 9016<br>1225 3092 4910 5994 7102 9189<br>1227 3183 4928 6002 7164 9216<br>1360 3256 5103 6011 7221 9230<br>1361 3400 5125 6022 7224 9232 |

| THANGAM VAIRAM GAME THURSDAY DrawDate on:30/11/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:215 | DAY - VAIRAM SERIES Dr No:74 |
| 1st Prize Rs.100000/- 345701 | 1st Prize Rs.50000/- 449292 |
| 2nd Prize Rs.7000/- 80334 | 2nd Prize Rs.7000/- 10685 |
| 3rd Prize Rs.3500/-<br>06836 14142 15178 20858 31725<br>32196 32844 42631 56196 96952 | 3rd Prize Rs.3500/-<br>10641 45489 48405 61610 62872<br>66195 70226 81278 83413 84260 |
| 4th Prize Rs.200/-<br>0571 1688 2470 2979 3048 4251 4829<br>5269 7958 8399 | 4th Prize Rs.200/-<br>0077 2207 2530 2692 3293 4422 6055<br>6949 8619 9586 |
| 5th Prize Rs.100/-<br>0604 3037 3167 3276 7158 7658 7893<br>8526 8952 9161 | 5th Prize Rs.100/-<br>0255 0317 0571 0766 4633 5523 6366<br>8967 9299 9422 |
| 6th Prize Rs.50/-<br>0056 2092 3435 4604 6383 7369 8834<br>0111 2102 3481 4623 6419 7445 8993<br>0188 2136 3523 4750 6465 7459 9002<br>0273 2224 3768 4885 6579 7619 9061<br>0353 2327 3799 4997 6615 7775 9228<br>0557 2479 3810 5231 6699 7907 9501<br>0802 2527 3978 5306 6706 7926 9589<br>0817 2731 4199 5464 6730 8116 9626<br>1030 2853 4282 5490 6909 8282 9641<br>1052 3025 4304 5516 6943 8289 9705<br>1059 3039 4326 5553 6966 8400<br>1238 3101 4418 5608 7063 8452<br>1348 3173 4434 6221 7067 8558<br>1871 3340 4474 6262 7092 8571<br>2036 3351 4494 6327 7156 8648 | 6th Prize Rs.50/-<br>0078 1833 3546 4670 5988 7428 8879<br>0107 1845 3628 4696 5998 7461 8881<br>0164 2115 3658 4700 6048 7647 8997<br>0212 2293 3733 4750 6070 8022 9012<br>0586 2304 3755 4947 6106 8026 9483<br>0592 2317 3914 5050 6258 8222 9591<br>0767 2439 4078 5334 6574 8241 9727<br>0815 2607 4182 5361 6663 8280 9889<br>0922 2802 4280 5402 6693 8406 9908<br>0972 2860 4424 5411 6836 8422 9973<br>1142 3011 4431 5474 6928 8447<br>1254 3461 4502 5659 6950 8518<br>1295 3497 4596 5764 7069 8639<br>1543 3508 4638 5854 7192 8711<br>1607 3545 4647 5875 7221 8818 |

| NALLANERAM MANI GAME THURSDAY DrawDate on:30/11/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:215 | DAY - MANI SERIES Dr No:74 |
| 1st Prize Rs.50000/- 333866 | 1st Prize Rs.50000/- 638110 |
| 2nd Prize Rs.7000/- 59166 | 2nd Prize Rs.7000/- 50181 |
| 3rd Prize Rs.3500/-<br>33815 38124 47052 52008 64750<br>70082 79594 90865 93804 99844 | 3rd Prize Rs.3500/-<br>10859 21926 28173 72858 76099<br>77273 85459 91993 93202 96606 |
| 4th Prize Rs.200/-<br>0365 0965 1501 3343 4650 5245 5931<br>7915 9545 9820 | 4th Prize Rs.200/-<br>5601 5986 6008 6144 6289 6368 7637<br>9301 9367 9447 |
| 5th Prize Rs.100/-<br>0572 4038 4150 4260 4774 6139 6239<br>8877 9616 9652 | 5th Prize Rs.100/-<br>1478 2390 3398 3648 3895 5013 5391<br>5756 6123 6352 |
| 6th Prize Rs.50/-<br>0027 1474 3236 4299 5606 7051 8611<br>0049 1485 3294 4336 5714 7060 8640<br>0129 1519 3348 4506 5840 7258 8817<br>0217 1549 3385 4599 5941 7317 8915<br>0241 1567 3389 4652 5949 7466 8945<br>0242 1653 3445 4711 5970 7652 8988<br>0406 1812 3529 4760 6043 7720 9065<br>0681 2045 3533 4833 6173 7723 9276<br>0782 2315 3650 4905 6318 7727 9657<br>0799 2497 3725 4966 6444 7750 9821<br>0826 2578 3855 5096 6615 8011<br>0934 2701 3924 5407 6801 8036<br>1106 2804 4144 5423 6810 8264<br>1181 2807 4282 5448 6852 8450<br>1422 2855 4295 5453 6976 8597 | 6th Prize Rs.50/-<br>0075 1076 3786 5006 6884 7903 9135<br>0149 1171 3819 5026 6960 7977 9185<br>0207 1202 3902 5221 6981 7985 9270<br>0235 1361 3915 5332 7028 8127 9346<br>0244 1373 4019 5346 7098 8183 9437<br>0247 1593 4029 5407 7260 8201 9514<br>0297 1863 4166 5507 7365 8263 9676<br>0356 1902 4345 5805 7382 8336 9750<br>0510 2848 4390 6009 7387 8472 9754<br>0520 2853 4453 6066 7568 8486 9761<br>0674 3013 4504 6233 7645 8508<br>0776 3021 4602 6355 7659 8692<br>0896 3056 4603 6469 7668 8741<br>1047 3091 4918 6490 7702 8869<br>1062 3170 4925 6514 7708 9122 |

| KUMARAN VISHNU FIRE THURSDAY DrawDate on:30/11/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:215 | DAY - VISHNU SERIES Dr No:215 |
| 1st Prize Rs.50000/- 822563 | 1st Prize Rs.50000/- 437575 |
| 2nd Prize Rs.7000/- 52440 | 2nd Prize Rs.7000/- 48961 |
| 3rd Prize Rs.3500/-<br>00833 06489 06780 07322 09314<br>18960 31707 54659 79008 80864 | 3rd Prize Rs.3500/-<br>04651 07676 26028 34808 35510<br>69165 72211 74596 75626 83379 |
| 4th Prize Rs.200/-<br>0180 1673 3707 3986 4131 5212 7113<br>7180 8046 8124 | 4th Prize Rs.200/-<br>0957 1242 1296 1758 5361 6128 6834<br>7091 7374 8831 |
| 5th Prize Rs.100/-<br>0979 3114 3602 4155 4367 5871 6402<br>6533 8765 9533 | 5th Prize Rs.100/-<br>2276 2490 2920 4137 5312 6941 7327<br>8044 8269 9046 |
| 6th Prize Rs.50/-<br>0008 1181 2466 4365 5819 8006 9370<br>0368 1279 2497 4415 6011 8047 9429<br>0381 1285 2538 4441 6022 8191 9576<br>0425 1465 2701 4468 6055 8310 9640<br>0432 1584 2892 4520 6223 8323 9698<br>0464 1616 3055 4532 6260 8490 9789<br>0739 1779 3151 4588 6291 8526 9840<br>0880 1848 3461 4796 6873 8605 9891<br>0886 1931 3558 4852 7052 8892 9894<br>0929 2002 3605 5382 7186 9033 9965<br>0964 2172 3661 5386 7251 9059<br>1016 2187 3693 5613 7489 9071<br>1057 2199 3747 5657 7591 9074<br>1079 2222 4095 5684 7670 9240<br>1163 2385 4174 5794 7909 9355 | 6th Prize Rs.50/-<br>0249 1679 3329 4784 6621 8597 9346<br>0479 1738 3776 4933 6729 8636 9371<br>0630 1804 3813 4952 6779 8658 9437<br>0682 1878 3934 4982 6999 8722 9514<br>0939 1879 4073 4988 7135 8784 9599<br>1021 1983 4123 5334 7149 8785 9658<br>1114 2023 4142 5458 7257 8840 9786<br>1119 2273 4388 5599 7297 8907 9794<br>1129 2393 4389 5613 7445 8928 9843<br>1197 2631 4418 5651 7481 8931 9927<br>1246 2654 4439 5683 7596 8965<br>1294 2767 4503 5757 8193 9111<br>1317 2902 4535 6174 8460 9288<br>1421 3053 4587 6448 8467 9295<br>1659 3288 4725 6561 8491 9301 |

| SWARNALAXMI LION SILVER THURSDAY DrawDate on:30/11/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:215 | DAY - LION SERIES Dr No:74 |
| 1st Prize Rs.50000/- 139656 | 1st Prize Rs.50000/- 351930 |
| 2nd Prize Rs.7000/- 85127 | 2nd Prize Rs.7000/- 49378 |
| 3rd Prize Rs.3500/-<br>17924 28208 39216 41256 52151<br>52933 63574 74225 85604 96768 | 3rd Prize Rs.3500/-<br>16663 27646 38473 49984 51204<br>62281 73749 84409 84876 95339 |
| 4th Prize Rs.200/-<br>0193 1052 2709 6391 6653 7144 8644<br>9067 9238 9431 | 4th Prize Rs.200/-<br>2287 2798 3405 6564 7246 7626 7858<br>8010 9113 9240 |
| 5th Prize Rs.100/-<br>3159 5271 5357 5420 6561 7622 7854<br>8848 9403 9775 | 5th Prize Rs.100/-<br>2600 4370 4382 4741 6244 6534 7004<br>7502 9401 9742 |
| 6th Prize Rs.50/-<br>0047 0927 2537 4460 6046 7663 8735<br>0200 0944 2732 4651 6089 7688 8770<br>0275 1179 2741 5034 6094 7737 8910<br>0278 1315 2763 5078 6213 7863 8915<br>0339 1415 2826 5172 6299 7933 9127<br>0508 1627 2842 5181 6419 7944 9273<br>0551 1666 2904 5283 6528 7951 9561<br>0616 1770 3247 5290 6604 7969 9715<br>0622 1783 3556 5339 6817 7978 9967<br>0657 1862 3742 5390 6902 8011 9994<br>0659 1885 3948 5564 7087 8064<br>0805 2087 4060 5568 7118 8173<br>0812 2303 4138 5710 7240 8542<br>0868 2343 4271 5960 7402 8607<br>0873 2493 4335 6032 7423 8637 | 6th Prize Rs.50/-<br>0212 1457 3124 4576 5541 7310 8852<br>0238 1597 3136 4590 5683 7397 8964<br>0492 1777 3151 4613 5768 7437 9211<br>0549 1821 3220 4623 5896 7472 9246<br>0551 1932 3323 4648 6091 7683 9328<br>0561 1968 3459 4751 6295 7748 9476<br>0562 2188 3520 4997 6454 8037 9769<br>0599 2235 3542 4999 6641 8168 9797<br>0613 2273 3636 5096 6708 8458 9816<br>0682 2364 3941 5132 6723 8469 9997<br>0847 2457 3958 5160 6731 8495<br>0991 2584 4079 5252 6754 8519<br>1020 2590 4290 5408 7138 8647<br>1161 2716 4329 5480 7179 8716<br>1408 2851 4485 5535 7285 8828 |

## ఓటు హక్కును వినియోగించుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్

### అంబర్‌పేటలో కిషన్‌రెడ్డి, కొడంగల్‌లో రేవంత్ రెడ్డి

### నందినగర్‌లో కెటిఆర్, సిద్దిపేటలో హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్30:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిద్దిపేట జిల్లా చింతమడకలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సతీసమేతంగా వెళ్లి ఓట్లు వేశారు. ఓటు వేసేందుకు ఆయన హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వెళ్లారు. అంబర్‌పేటలోని పోలింగ్ కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఓటు వేశారు. బిజెపి జాతీయ కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ జ్యోతినగర్‌లో ఓటు వేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా, సిద్దిపేట భారత్‌నగర్ అంబిటస్ స్కూల్‌లో మంత్రి హరీశ్‌రావు దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బంజరాహిల్స్‌లోని నందినగర్‌లో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, బిఎస్‌డిఎవి పబ్లిక్ స్కూల్‌లో ఎమ్మెల్సీ కవిత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డిజిపి అంజనీకుమార్, సిఐడీ చీఫ్ మహేశ్ భగవత్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వరంగల్‌లోని పెరికవాడ ప్రభుత్వ కాలేజీలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్ భార్య,కుమార్తెతో కలిసి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు.నల్లగొండ పట్టణంలోని నాగార్జునకాలనీలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కామారెడ్డి జిల్లా స్వగ్రామం బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం గ్రామంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సతీసమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి బంజారాహిల్స్ ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైఎస్ షర్మిల తెలంగాణలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బోయినపల్లిలో మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శి అరవింద్‌కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గోషామహల్ బిజెపి అభ్యర్థి రాజాసింగ్ పోలింగ్ కేంద్రానికి బైక్‌పై వెళ్లారు.

## 'సాగర్' వద్ద ఉద్రిక్తత

≫ కొనసాగుతున్నది. అర్ధరాత్రి నుంచి డ్యామ్‌పై ఆంధ్రప్రదేశ్ పో పోలీసులు పెద్ద ఎత్తునచేరుకున్నారు. 26గేట్లులో మధ్యలో 13గేట్ల వద్ద ముళ్ళ కంచె,టెంట్లు వేసుకొని మోహరించారు. విద్యుత్ ఉత్పతి చేస్తూ కుడికాల్వకు అధికారులు నీటిని విడుదల చేసుకున్నారు. 5వ గేట్ ద్వారా గంటలకు 500 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రెండు రోజుల్లో డ్యామ్ డెడ్ స్టోరేజ్‌కు చేరుకోనున్నది. దీంతో సాగర్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతాంగం ఆందోళన గురవతున్నారు. డ్యామ్‌పై ఎపి వైపు వాహనాలు రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. సుమారు 500 మంది పోలీసులతో ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారులు కలిసి వచ్చిన ఆశాఖ ఉన్నతాధికారులు తమను అడ్డుకున్న డ్యామ్ సిబ్బందిపై అడ్డుకున్నారు. మొబైల్ ఫోన్‌లతో పాటు అక్కడి సిసిటివి కెమెరాలను ధ్వంసంచేశారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి డ్యామ్ వద్దచేరుకుని ఏపి పోలీసులతో మాట్లాడి ముళ్ళ కంచె తొలగించాలని కోరారు. ఎపి పోలీసులు ససేమిరా అన్నారు దీనితో ఆయన వెనక్కి వెళ్ళారు .నాగార్జునసాగర్ డ్యామ్ నిర్వహణను కృష్ణా నది యాజమాన్య బోర్డు బోర్డు తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించింది. నాగార్జునసాగర్ ఘటనపై రేవంత్ స్పందిస్తూ ఎన్నికలు వచ్చినప్పుడల్లా తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని రాజకీయ లబ్ధి కోసం కెసిఆర్ పన్నాగలు పన్నుతున్నారు.ఏం ఆశించి ఇలా చేస్తున్నారో కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్నది. ఎన్నికల సమయంలో ఇలాంటి పనులు చేయడం కేసిఆర్‌కు అలవాటే. ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సాగర్ డ్యామ్ అక్కడ ఉంటుందని, నీళ్ళుఎక్కడికీ పోవు, సామరస్యపూర్వకంగా ఇలాంటి సమస్య పరిష్కరించుకోవాలి. ఎన్నికలపై ఇలాంటి కుట్రలు పనిచేయవు. దేశాలే నీటి సమస్యలు పిష్కరించుకుంటున్నప్పుడు రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించుకోలేమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు సమయస్ఫూర్తి ఉన్న వాళ్ళని, సమస్యను అర్థం చేసుకోగలిగే వాళ్ళ అన్నారు. పోలింగ్‌కు ముందురోజు సెంటిమెంట్ రగిల్చేందుకుయత్నించారు అని విమర్శించారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఘటనపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రసమితి పార్టీని బిఆర్ఎస్ చేసి ఇంకా తెలంగాణ సెంటిమెంట్ ఏందీ అని ప్రశ్నించారు. తెలంగాణ, ఆంధ్ర ఫీలింగ్ తీసుకొచ్చే కెసిఆర్ అండ్ టీమ్ రెచ్చగొట్టే యత్నం చేస్తోంది. నాగార్జునసాగర్ ఇష్యూ ఇప్పుడే ఎందుకు తెరపైకివచ్చింది? తెరవెనుక ఎవరున్నారు? కెసిఆర్ ఫాల్స్ రాజకీయాలు అంటూ తీవ్ర విమర్శలుచేశారు.

## వారం - వర్జ్యం

తేది : 01-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
బ.చవితి మ.3.31, పునర్వసు సా.4.40,
వ.రా.1.25-3.10, దు.ఉ.8.34-9.19,
2) మ.12.18-1.03, అనురాధ కార్తె
శుభసమయం ఉ.9.35-10.15
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొనుగోలు అమ్మకాల వల్ల లాభపడతారు. ఉద్యోగంలో చికాకులు సమసిపోతాయి.

**వృషభం :** గతంలో పొదుపు చేసిన ధనం ఇప్పుడు ఉపయోగపడుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**మిథునం :** మీ మీద నమ్మకాన్ని గుడ్‌విల్‌ను మరింత బలపరచుకుంటారు. వస్తులాభం.

**కర్కాటకం :** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. స్వల్ప అనారోగ్య సూచన.

**సింహం :** అనేకాంశాలలో అనుభవం మిమ్ములను ముందుకు నడుపుతుంది. వస్తులాభం.

**కన్య :** విదేశీయాన వ్యవహారాలు సానుకూలమవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల :** స్త్రీల సహాయసహకారాలు లభిస్తాయి. సేవాసంస్థలకు హితోధిక సహాయం అందిస్తారు.

**వృశ్చికం :** విదేశీయాన వ్యవహారాలు అనుకూలిస్తాయి. సంతానం కొరకు అధికంగా ఖర్చు చేస్తారు.

**ధనుస్సు :** కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా ఉంటాయి. తనఖా వస్తువులు విడిపిస్తారు. ధనలాభం.

**మకరం :** ప్రతి విషయంలోనూ ఎంతోకొంత స్వంతలాభం పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** క్రీడారంగంలోని వారికి ప్రఖ్యాతి లభిస్తుంది. సంఘంలో పేరు ప్రఖ్యాతలు ఇనుమడిస్తాయి.

**మీనం :** భూములు కొనుగోలు వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యపరంగా నలతగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## బిఆర్ఎస్, కాంగ్రెస్

≫ కనిపిస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ మరింత కఠినంగా వ్యవహరించాల్సి ఉండేదని ఆరోపించారు. పోలీసు శాఖ కెసిఆర్ కన్నుసన్నల్లోనే పనిచేసిందన్నారు. డబ్బులు పంచుతుంటే పోలీసు శాఖ నిస్సాహాయంగా చూస్తూ ఉండిపోయిందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటీపడి డబ్బులు పంచారని, కానీ యువత బిజెపి మద్దతుగా పనిచేశారన్నారు. ఎన్నికలు సజావుగా జరిగాయని, పోలింగ్‌లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాం వద్ద జరిగిన ఘటనను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్, వైఎస్సాఆర్ పార్టీలు కలిసి ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తున్నాయన్నారు. కృష్ణానదీ యాజమాన్య బోర్డు జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ విషయంలో ఏపి ప్రభుత్వం వ్యవహరించిన తీరు సరికాదని అన్నారు. అనుమతి లేకుండా గేట్లు ఎత్తి నీరు తీసుకెళ్లడం మంచి సంప్రదాయం కాదన్నారు. ఏపికి తాగునీరు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని చర్చల ద్వారా ఇరు రాష్ట్రాలు పరిష్కరించుకోవాలన్నారు.

## కెసిఆర్‌కు ఇక కలలే!

≫ గతంలో పోలింగ్ ముగియగానే మీడియా ముందుకు వచ్చే కెసిఆర్ మీడియా మందుకు రాలేదు. ఆపార్టీ నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ప్రజలంటే వారికి చిన్నచూపు ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమే కాంగ్రెస్ పారదర్శక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ అధినేతలు ఎవరు కూడా ఆయనవలే నియంతృత్వంలో ఉండరు. అదిష్ఠానం సూచనలమేరకు సిఎల్‌పి సమావేశాలు నిర్వహిస్తాం సిఎల్‌పి నిర్ణయం మేరకు ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుంది పార్టీలో చర్చించి ప్రభుత్వం ఏర్పాటు తేదిని నిర్ణయిస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## విచారణకు ప్రత్యేక ధర్మాసనం

≫ మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. ఆ తర్వాత ఐదేళ్లు శిక్ష పడే కేసులు, అదే విధంగా వాయిదా వేసేందుకు వీలు పడని కేసులుగా ధర్మాసనం రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ కేసులను స్పెషల్ బెంచ్‌కు లిస్ట్ చేయాలని కోరింది. ప్రత్యేక కోర్టుకు జిల్లా జడ్జి స్థాయి న్యాయాధికారి ఉండాలని సూచించింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ బి నర్సింహాశర్మ, హైకోర్టు తరపున సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్ వాదనలు వినిపించారు.


# సిర్పూర్‌లో యథేచ్ఛగా రిగ్గింగ్

## రీపోలింగ్ నిర్వహించాలి: బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన పోలింగ్ సందర్భంగా సిర్పూర్ లో యథేచ్ఛగా రిగ్గింగ్ చేశారని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని కొన్ని పోలింగ్ బూత్‌ల్లో రీపోలింగ్ నిర్వహించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. బీఎస్పీ పోలింగ్ ఏజెంట్లను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనుచరులు మారణాయుధాలతో బెదిరించారని మండి పడ్డారు. ఈ నియోజకవర్గం నుంచే ప్రవీణ్‌కుమార్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. కాగజ్‌నగర్‌లోని బీఎస్పీ పోలింగ్ ఏజెంట్లను భయ భ్రాంతులకు గురిచేసి, పోలీసుల అండతో పోలింగ్ బూత్ నంబర్లు 55, 56, 75, 90 లను తమ అధీనంలోకి తీసుకొని ఈపీఎంలలో యధేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ప్రవీణ్ విమ ర్శించారు. అధికారం అండతో బీఆర్ఎస్ పార్టీ నేతలు యధేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడినందున రీపో లింగ్ నిర్వహించాలని బీఎస్పీ, బీజేపీ నేతలు పో లింగ్ బూత్‌ల ముందు భారీ ఎత్తున ధర్నాకు దిగారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్‌లో రీపోలింగ్ నిర్వ హించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న సినీప్రముఖులు






**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు.
సామాన్యులే కాదు..పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటేసేందుకు పలువురు సినీప్రముఖులు కూడా ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. కుటుంబసభ్యులతో కలిసి సమీపంలోని పోలింగ్ కేంద్రాల్లో క్యూలైన్లో నిలబడి ఓటువేశారు. జూబ్లీహిల్స్ క్లబ్‌లో భార్య సురేఖతో కలిసి మెగాస్టార్ చిరంజీవి తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ సైతం జూబ్లీహిల్స్‌లోని ఓబుల్‌రెడ్డి పబ్లిక్ స్కూల్‌లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రంలో తల్లి,భార్యతో కలిసి సామాన్యుడిలా క్యూలైన్లో నిలబడి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.
జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, నాగార్జున,మహేష్‌బాబు, జూబ్లీహిల్స్ క్లబ్‌లో నటుడు సుమంత్, బిఎస్ఎన్ఎల్ సెంటర్ పోలింగ్ బూత్ 153లో సినీనటుడు అల్లుఅర్జున్ ఓటువేశారు.
నటుడు వెంకటేశ్, ప్రముఖ దర్శకులు రాఘవేంద్రరావు, రాజమౌళి, తేజ, హీరో నితిన్, శ్రీకాంత్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# చింతమడకలో ఓటువేసిన కెసిఆర్ దంపతులు

## సిద్దిపేటలో ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి హారీశ్‌రావు దంపతులు



సిద్దిపేటలో ఓటు హక్కును వినియోగించుకున్న గుర్తు సిరాను చూపిస్తున్న మంత్రి హారీశ్‌రావు దంపతులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింత మడక లో సిఎం కెసిఆర్ దంపతులు గురు వారం ఓటు హక్కును వినియోగించు కున్నారు. హెలి కాప్టర్‌లో మధ్యాహ్నం తన స్వగ్రామమైన చింతమడకకు చేరుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో సిఎం కెసిఆర్ తన సతీమణి శోభతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తిరిగి ఆయన హెలికా ప్టర్‌లో ఫాం హౌస్‌కు వెళ్ళారు. అలాగే మంత్రి తన్నీరు హారీష్‌రావు పట్టణంలోని భారత్‌నగర్ అంబిటస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో తన సతీమణి శ్రీనిత, కుమారుడితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా చిట్టాపూర్ లో తాజా మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు బొప్పాపూర్‌లో ఓటు వేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి పోతారం, కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తుక్కాపూర్‌లో ఓటు వేశారు. గజ్వేల్ కాం గ్రెస్ అభ్యర్థి నర్సా రెడ్డి వర్గల్ మండల కేంద్రంలో ఓటుహక్కు వినియోగించు కున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలో దంప తులతో కలిసి ఓటుహక్కును వినియోగిం చుకున్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అంతా సాఫీ

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పోలీసు పహారా

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి గురువారం జరిగిన ఎన్నికలు చెదురు వదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగి శాయి. మావోయిస్టు ప్రభావిత 13 నియోజ కవర్గాలలో కూడా పోలింగ్ ప్రక్రియ సాఫీగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకు న్నారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ఆదివారం జరగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పహారా పెంచారు. పోలింగ్ కేంద్రాల నుంచి ఇవిఎంలను ఓట్ల లెక్కింపు కేంద్రాలకు తరలించే ప్రక్రియ గురువారం అర్థరాత్రి వరకు కొనసాగే వీలుందని అధికారులు చెబుతున్నారు.
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సాఫీగా సాగేందుకు మూడు నెలలుగా పోలీసులు చేసిన సమిష్టి కృషి మంచి ఫలితాలను ఇచ్చింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందు రెండు నెలల కిందటే రాష్ట్రంలో రాజకీయంగా హడావిడి మొదలవడం తెలిసిందే. ఈ ఎన్నికల కోసం అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో వు న్న బిజెపి హోరాహోరీగా తలపడడంతో పోటీ రసవత్తంగా మారింది. ఈసారి ఎన్నికల్లో హింసకు కూడా అవకాశం వుందని నిఘా వర్గాలు హెచ్చరించడం, మావోయి స్టు ప్రభావిత 13 నియోజికవర్గాలలో నక్సల్స్ హింసకు పాల్పడే వీలుందనే సమాచారంతో పోలీసులు ఎన్నికల కోసం ముందుగానే బందోబస్తు స్కీంను పక్కాగా రచించి దానిని అంతే పక్కాగా ఆచరణలో అమలు చేశారు.
ఎప్పటిలాగే ఈ ఎన్నికలను కూడా మావోయిస్టు పార్టీ బహిష్కరించడం, ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఉమ్మ డి ఆదిలాబాద్‌కు చెందిన అధికార



పార్టీ ఎంఎల్ఎలు దుర్గం చిన్నయ్య, దివాకర్ రావులను హెచ్చరిస్తూ మావోయిస్టులు లేఖలు విడుదల చేయడం సంచలనం రేపింది. దీంతో వీరిద్దరికి పోలీసులు భద్రత పెంచారు. వీరితో పాటు అధికార పార్టీ ఎంఎల్ఎలు, ఎంఎల్ఎ అభ్యర్థులకు కూడా భద్రత పెంచారు.
ఇక ఎన్నికలకు రెండు రోజు ల ముందు ఖమ్మం జిల్లాలో ధాన్యం లారీని నక్సలైట్లు దగ్ధం చేయడం మరింత కలకలం రేపింది. ఈ ఘటన మరువక ముందే ఖమ్మం జిల్లా దుమ్ముగూడెం మండ లానికి చెందిన 25 మంది వ్యాపారులు ఛత్తీస్‌ఘడ్‌లో వారంతరపు సంతలో వ్యాపారాల నిమిత్తం ఆటోలు, ద్విచక్ర వాహనాలలో వెళుతుండగా నక్సలైట్లు కిడ్నాప్ చేసి ఇందులో కొందరిపై దాడిచేయడంతో పాటు వారి వస్తువులను కాల్చవేశారు. నక్సలైట్లకు వ్యతిరేకంగా పనిచేసినా, పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా మారినా చంపేస్తామని బె దిరించి కొన్ని గంటల తరువాత వదిలివేశారు. ఈ ఘటనలో ఛత్తీస్‌ఘడ్ పోలీసులకు ఖమ్మం నుంచి సరుకులు తరలిస్తున్న ఇద్దరు వ్యాపారులు తృటిలో తప్పించుకునా న్నరు. వీరిని నక్సలైట్లు కొంతదూరం వెంటాడినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ ఘటన కూడా పోలీసు శాఖలో కలకలం రేపింది. ఈ వరుస ఘటనల నేపథ్యం లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో భద్రత పెంచారు. ఇదే సమయంలో ఈ 13 సెగ్మెంట్లలో కేంద్ర బలగాలను మొహరించడంతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌కు సరిహద్దుగా వున్న ప్రాంతాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఇతరులను రాకుండా కట్టడి చేశారు. దీంతో ఈ ప్రాంతాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.
ఇక్కడ పో లింగ్ నాలుగు గంటలకే ముగియడం తో ఈవిఎంలను సాయుధ బందోబస్తు మధ్య కౌంటింగ్ కేంద్రాలకు తరలించసాగారు. మరోవైపు ఎన్నికల బందోబస్తు కోసం లక్ష మందికి పైగా పోలీసు బలగాలను ర ంగంలో దించిన పోలీసులు పోలింగ్ కేంద్రాలలో సిసి టివిలు అమర్చి ఎక్కడా ఎలాంటి గొడవలు తలెత్తకుండా జాగ్రత్తలు చేబట్టా రు. సున్నిత, అతిసున్నిత ప్రాంతాల ను ముందుగానే గుర్తించి ఆయాచోట్ల సాయుధ పోలీ సులను రంగంలో దించి ఎలాంటి ఉద్రిక్త ఘటనలు లేకుండా చూడడంలో పోలీసులు సఫలమయ్యారు.
రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోలింగ్ తీరును హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయం, బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు నిరంతరం పరిశీలిం చారు. మొత్తం మీద ఎన్నికలు సాఫీగా జరిగేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల పోలీసు బలగాలను ప్రణాళికా బద్ధంగా తరలించడం మంచి ఫలితాలను ఇచ్చిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.
పోలింగ్ ప్రక్రియ ముగియడంతో ఈవిఎంలను ఓట్ల లెక్కింపు కేంద్రాలకు తరలించే పనులు వేగం గా సాగుతున్నాయి. ఇది గురువారం అర్థరాత్రి వరకు సాగనుంది. ఆదివారం నాడు ఓట్ల లెక్కింపు జరగనుండడంతో అప్పటివరకు ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పారామిలటరీ పహారా వుండనుంది,



మేడ్చల్ జిల్లాలో ఓటు హక్కును వినియోగించుకోవటానికి పోలింగ్ కేంద్రంలో క్యూలో నిలబడిన ఓటర్లు

# మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 49.25 శాతం పోలింగ్ నమోదు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 30, ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లావ్యాప్తంగా ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 49.25 శాతం మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 54.62 శాతం పోలింగ్ నమోదు జరిగింది. మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 46.8శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 52.8 శాతం మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 42.6శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకు న్నారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవక్గంలో 46.2 శాతం మంది ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం ఓటర్లు 28,19,298 మంది ఓటర్లు ఉండగా వీరిలో జిల్లా వ్యాప్తంగా 49.25శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. అయితే కొన్నిచోట్ల కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఇవిఎంలు, మరి కొన్నిచోట్ల వివిప్యాట్లు సాంకేతికంగా మొరాయించటంతో సమాచారం అందుకున్న ఎన్నికల అధికారులు వెంటనే వాటిని మార్చి ఇవిఎంలను, వివి ప్యాట్స్‌ను సమకూర్చి పోలింగ్ సాఫీగా జరిగేలా చర్యలు సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకుల మధ్య విభేదాలు ఏర్పడి గొడవలు జరగడం, ఘర్షణలకు దిగగా పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది.

# రెండు చోట్ల ఓటు.. ఎక్కడ వేద్దాం

## సొంతూరు, నగరంలో ఓటు హక్కుతో ఓటర్లు అయోమయం

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం కొన్ని ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగినప్పటికీ అటు అభ్యర్థులు, ఇటు ఓటర్లు వింత సమస్యను ఎదుర్కొన్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ఓటర్లు లక్షలాది మంది విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలకు సంబంధించి స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. అయితే, వీరికి తమ సొంత ఊరితో పాటు నగరంలో నివసించే ప్రాంతంలోనూ ఓటు హక్కు ఉంది. ఇదే పెద్ద సమస్యగా మారింది. ముఖ్యంగా నగర శివార్లలోని ని యోజక వర్గాల పరిధిలోని ఓట ర్లు ఓటు వేసేం దుకు తమ సొంతూళ్లకు బయలుదేరి వెళ్లడంతో ఇక్కడి అభ్యర్థులు అయోమయానికి గురయ్యారు. దీంతో ఆ ఓటర్ల ఓట్లను రాబట్టుకునేందుకు అటు సొంత నియోజకవర్గాల అభ్యర్థులతో పాటు ఇటు నగర శివార్ల నియోజకవర్గాల అభ్యర్థులు కూడా పడరాని పాట్లు పడ్డారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర శివార్లలోని ఎల్బీనగర్‌లో పెద్ద ఎత్తున మునుగోడు నియోజకవర్గానికి చెందిన ఓటర్లు స్థిర నివాసం ఏర్పరచుకొని నివసిస్తున్నారు. అందులో చాలా మందికి ఎల్బీనగర్‌లో కూడా ఓటు హక్కు ఉండటం గమనార్హం. అయితే, వాళ్లంతా ఓటు హక్కు వినియోగించు కునేందుకు మునుగోడుకు తరలి వెళ్లడంతో ఇక్కడ ఆ నియోజక వర్గంలో ఓటింగ్‌లో భారీగా తేడా వచ్చే అవకాశం ఉంది. ఇక రాజేంద్రనగర్‌లో భారీగా పాలమూరు ఓటర్లు, శేరిలింగంపల్లిలో భారీగా సంగారెడ్డి, వికారాబాద్ ఓటర్లు, ఉప్పల్‌లో భారీగా భువన గిరి, పాలకుర్తి, మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన ఓటర్లు, అల్వాల్‌లో భారీగా గజ్వేల్‌కు చెందిన ఓటర్లు ఉన్నారు. ఇలా రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న వారు నగరంలోనే ఓటు వేయాలని ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు వేడుకొన్నారు. మరోవైపు, సొంతూళ్లలో పోటీ చేస్తున్న అభ్యర్థులు వీరికి రవాణా ఖర్చులు ఇవ్వడమో లేక రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసి మరీ ఓటర్లను నియోజకవర్గానికి రప్పించుకున్నారు. కొందరు నగరంలో ఓటు హక్కు వినియోగించుకోగా, చాలావరకు తమ సొంతూళ్లకు వెళ్లి ఓటు వేసి వచ్చారు. రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న ఓటర్లు సైతం అభ్యర్థుల మాదిరిగానే అయోమయానికి గురయ్యారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం

### ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ అన్నారు. భవిష్యత్ మన చేతుల్లోనే ఉందనే విష యాన్ని ఓటు హక్కు చాటుతుందని పేర్కొన్నారు. గురువారం కొండాపూర్ చిరెక్‌పబ్లిక్ స్కూల్‌లో సజ్జ నార్ కుటుంబసభ్యులతో కలసి ఓటు హక్కును విని యోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ పాల్గొనాలనీ, విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత, విద్యావంతులు ఓటువేయడాన్ని బాధ్యతగా భావించి పోలింగ్‌లో పాల్గొనాలని సజ్జనార్ పేర్కొన్నారు.

# ఓటేసిన ప్రముఖులు




ఓటు హక్కు వినియోగించుకుని బయటకు వస్తున్న సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లాలో శాసన సభ పోలింగ్ ప్రశాంతంగా ముగి సింది. ఉదయం పూట పోలింగ్ మంద కొడిగా సాగింది. ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు సుమారు 45శాతం పైగా పోలింగ్ నమోదైంది. క్రమ క్రమంగా ఓటర్లు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. దీంతో పోలింగ్ శాతం పుంజుకుంది. మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ శాతం 65కు పైగా చేరుకుంది. సిద్దిపేటలో 64.52 దుబ్బాకలో 70.48, గజ్వేల్ 62.35, హుహుస్నాబాద్‌లో 63.65 శాతం నమోదైంది. యువకులు, మహిళలు, పురుషులు, వృద్దులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో సాయంత్రం 5 గంటల వరకు సుమారు 79 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. దుబ్బాకలో 82.75 శాతం, హుస్నాబాద్‌లో 77.81 శాతం, గజ్వేల్‌లో 76.17 శాతం, సిద్దిపేటలో 73.03 శాతం పోలింగ్ జరిగింది. 5 గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన ఓటర్లు బారులు తీరడడంతో పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా టిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ తన సతీమణి శోభతో కలిసి సిద్దిపేట రూరల్ మండలం చింతమడ్కలోని తన స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు కుటుంబీకులు పట్టణంలోని భారత్‌నగర్ అంబిటస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో తన సతీమణి శ్రీనిత, కుమారుడితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి పట్టణంలోని భారత్‌నగర్ విద్యాభారతి పాఠశాలలో ఏర్పాటు చేసిన బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ దంపతులు
పట్టణంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావుతో పాటు కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు వివిధ గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. దుబ్బాక నియోజకవర్గంలో దుబ్బాక మండలం బొప్పాపూర్‌లో బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు, పోతారంలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి, తొగుట మండల పరిధిలోని తుక్కాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించు కున్నారు. గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వర్గల్ మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలో తన దంపతులతో కలిసి గ్యాస్ సిలిండర్‌కు పూజ చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తుందని పూజ చేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయా పార్టీల అభ్యర్థులు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఆదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికారులు వినియోగించారు.




ఓటు హక్కును వినియోగించుకొని బయటకు వస్తున్న పోలీసు కమిషనర్ శ్వేత

### ఓటు వేసిన కలెక్టర్, సిపి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ కొండపాక మండలం దుద్దెడ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే దుద్దెడ మోడల్ స్కూల్‌లో ఏర్పాట చేసిన పోలింగ్ కేంద్రంలో సీపీ శ్వేత తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్‌జీవన్‌పాటిల్ జిల్లాలోని వివిధ మండలాల్లో పర్యటించి పోలింగ్ తీరును పరిశీలించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## సిరిసిల్లలో 73.42 శాతం.. వేములవాడలో 70.17 శాతం నమోదు

**సిరిసిల్ల బ్యూరో, నవంబరు 30, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రశాం తంగా ముగిసింది. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా జరిగింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.
సాయంత్రం 5 గంటల వరకు సిరిసిల్ల నియోజకవర్గంలో 73.42 శాతం, వేములవాడ నియోజకవర్గంలో 70.17 శాతం పోలింగ్ నమోదు అయింది. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సాయంత్రం 5 గంటలలోపు పోలింగ్ స్టేషన్ల క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. సిరిసిల్లలో 21 మంది, వేములవాడలో 16 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. సిరిసిల్ల నియోజవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కెటిఆర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి, బిజెపి అభ్యర్థి రాణిరుద్రమలు పోటీ చేశారు. వేములవాడలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు, కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్, బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావులు పోటీలో ఉన్నారు. ప్రధాన పార్టీల మధ్య పోటాపోటీ నెలకొంది. ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఇవిఎంలను తంగళపల్లి మం డలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌కు తరలించి స్ట్రాంగ్ రూముల్లో భద్రపర్చనున్నారు.




పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు

వార్త

సైన్యానికంటే చక్కని రక్షణ ఇచ్చేది ఉత్తమ శిక్షణ పొంది, నియంత్రణలో ఉన్న మనస్సు.

–స్వామి చిన్మయానంద

# ఖరీదైన వ్యాపారంగా ప్రజాస్వామ్యం?

రాజ్యం వీరభోజ్యం అన్నరాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో, టక్కుటమార విద్యలు ఎన్ని అయినాప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా అధికశాతం నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయం కాకపోయినా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మార్చడానికి వెనుకాడడం లేదు. ప్రజలు ఏమనుకుంటారో, వారికి ఏమని సమాధానం చెప్పుకోవాలో తదితర విషయాలు ఏమీ పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా, ఎన్ని చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. ఈ ఆరాటపోరాటంలో చట్టం, నిబంధనలను ఖాతరు చేయడంలేదు. అధికారులన్నా, చట్టమన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు జరుగుతున్నఎన్నికల్లో పట్టుబడుతున్న బంగారం,డబ్బు, చీరలు, తదితర వస్తువులను పరిశీలిస్తే ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు అవీఇవీ అనికాదు. ఏవి ఇస్తే వారు తమకు ఓటువేస్తారననే తర్జన భర్జనలు చేసి అందిస్తున్నారు. నువ్వెంత ఇస్తే నేన్నంత ఇస్తా పోటీపడి డబ్బులు పంచుతున్నారు. అందులోనూ దశలవారీగా డబ్బులు అందిస్తున్నారు. ఇలాంటివి ఎన్నో పోలీసులకు పట్టుబడిన వాటిల్లో ఉన్నాయి. ఇవి ఎవరో ఇచ్చిన సమాచారం మేరకో లేక ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడుతున్నవి మాత్రమే. వారి దృష్టికి రాకుండా జరుగుతున్నవి ఇంతకు వందరెట్లు ఎక్కువగాఉండవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల తనిఖీల్లో దాదాపు ఎనిమిదివందల కోట్ల రూపాయల వరకు విలువ చేసే నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఒక్కరోజే మూడువందల కోట్ల రూపాయల విలువైన మద్యం, మాదకద్రవ్యాలు, నగదు పట్టుబడింది. బుధ వారం రాత్రి కూడా భారీగానే డబ్బు పంపిణీ జరిగింది.కొందరు పోలీసు అధికారులు కూడా ఈ అక్రమాల్లో భాగస్వాములు కావడం అత్యంత దురదృష్టకరం. బుధవారం నలుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు కూడా వేశారు. ఇందుకు ప్రధాన కారణం చట్టం పట్ల భయభక్తులు లేకపోవడమే. ప్రధానంగా ఈ కేసుల పరిష్కారంలో జరుగుతున్న తీవ్రజాప్యం ఇలాంటి వారికి ధైర్యాన్ని ఇస్తున్నది. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు దాఖలైన కేసులు యేళ్లతరబడి వివిధ స్థాయిల్లో కోర్టుల్లో పెం డింగులో ఉంటున్నాయి. వాటి తీర్పు వచ్చేసరికి ఐదేళ్ల కాలపరిమితి దాటి మళ్లీ కొత్తగా ఎన్నికలు వస్తున్నాయి. పెరుగుతున్న కేసులకు అనుగుణంగా కోర్టుల సంఖ్యను, సిబ్బందిని పెంచకపోవడం వల్ల ఇతర కేసులతో పాటు ఈ కేసులు కూడా పెండింగులో ఉంటున్నాయి. ఈ కేసులన్నీ పూర్తి కావడానికి ఎన్ని దశాబ్దాలు పడుతాయో చెప్పలేని పరిస్థితి.అందుకే 'సత్వర న్యాయం ముగింట న్యాయం'అనే నినాదంతో 1990లో ప్రారంభమైన న్యాయ సంస్కరణలు నేటికీ వాస్తవ రూపం దాల్చలేకపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం కారణమే ఈ వక్ర మార్గానికి దోహదం చేస్తున్నది. రాజకీయాల పట్ల ఏహ్యాభావం ఏర్పడుతున్నది. విద్యావంతులు, మేధావులు రాజకీయాల్లోకి రావడానికి అంతగా ఇష్టపడడం లేదు. భవిష్యత్తును తీర్చిదిద్ది దేశాన్ని పురోగాభివృద్ధివైపు నడిపించాల్సిన వారిపై ఈ భావం నెలకొనడం సమాజానికి ఏమాత్రం మంచిదికాదు. గతంలో ఎంతో పటిష్టంగా విద్యార్థి సంఘాలు ఉండేవి. వాటికి ఎన్నికలు జరిగేవి. అక్కడి నుంచి నాయకుడు ఉద్భవించేవాడు. విద్యాసమస్య లేకాక సాధారణ పౌరులసమస్యలకు కూడా ఆనాటివిద్యార్థి నాయకులు స్పందించేవారు, ఉద్యమించేవారు. ప్రజా సమస్యలపై విద్యార్థిసంఘాలకు ఒక అవగాహన ఉండేది. విశాఖ ఉక్కు ఉద్యమం విద్యార్థి నాయకులు నిర్వహించిందే. మొత్తంమీద ఎన్నికలు జరుగుతున్న తీరుచూస్తే ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. అంగ, ఆర్థికబలం ఉన్నవారి గుత్తసొత్తుగా రూపు దాల్చుకుంటున్నది. మూటలకొద్దీ నల్లధనం, సంచుల కొద్దీమద్యం, మాదకద్రవ్యాలు సరఫరా చేయగలిగినవారే ఎన్నికలకు అర్హులనే అభిప్రాయం బలపడుతున్నది. దశాబ్దాల తరబడి పార్టీ సేవలో కాలంగడిపిన సామాన్య కార్యకర్తలు ఈ పోటీలకు దూరమైపోతున్నారు. దాదాపు అన్ని పార్టీల్లో ఇదేధోరణి పెరిగిపోతున్నది.కులం,డబ్బుతోపాటు నేరచరిత కలిగినవారి అభ్యర్థిత్వాలే పరిశీలనలోకి వస్తున్నాయి. అలాంటి వారిని రెడ్‌కార్పెట్‌తో పార్టీల్లోకి స్వాగతం పలుకుతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బు తిరిగిరాబట్టుకోకుండా ఉంటాడా? ఇందుకు ఆయన ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఎలా ఉండగలుగుతారు? అందుకే రాజకీయాలకు సామాన్య కార్యకర్తలే కాకుండాఆదర్శవిధానాలు, నీతినిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి.గెలుపుగుర్రాల కోసమే పార్టీలు అన్వేషిస్తున్నాయి. ఏమిచేసైనా, మరెన్ని తప్పులకు పాల్పడి అయినా విజయందక్కించుకోగలడనే నమ్మకంతో టిక్కెట్లు కేటాయించే దుస్సంప్రదాయానికి రాజకీయాలు దిగజారాయి.తాము చేసినతప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయో అనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటగలుపుతున్న కొందరు రాజకీయ నేతల చర్యలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్ప డుతున్నాయి.ఈపరిస్థితి పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. దీనికి పరిష్కారం ప్రజాచైతన్యం ఒక్కటే.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



గాంధీజీ

## ప్రజావాక్కు



### సుఖాంతమైన టన్నెల్ ప్రమాదం

ఉత్తరాఖండ్‌లో హైవే నిర్మాణంలో భాగంగా నిర్మితమవుతున్న సిల్క్‌క్యారా టన్నెల్ కూలి 41 మంది కార్మికులు చిక్కుకున్న ఉదంతం సుఖాంతం కావడం ఆనందదాయకం. 17 రోజుల పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా బిక్కుబిక్కుమంటూ గడిపిన వారంతా క్షేమంగా, ఆరోగ్యంగా తిరిగి రావడంలో కీలక పాత్ర వహించినరెస్క్యూ టీమ్స్‌కు అభినందనలు. ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన జాతీయ విపత్తు నిర్వహణ శాఖ,రాష్ట్రశాఖ, ఇతరసంబంధిత శాఖలు చక్కటి సమన్వయంతో పనిచేశాయి.అయితే అడుగడుగునా ఊహించని అవాంతరాలు,యంత్రపరికరాల వైఫల్యాలు ఎదురయ్యాయి. ఆపరేషన్ మొదట్లోనే కార్మికులతో కమ్యూనికేషన్ ఏర్పాటు చేయగలిగి, వారికి నిరంతరాయంగా ఆహారం, నీరు సరఫరా చేయగలగడంతో సహాయ చర్యల విజయంపై ఆశలు నిలిచాయి. పలు మార్లుఆశనిరాశల మధ్య ఊగిసలాట,అవసరానికి అనుగుణంగా మార్చుతూపోయే ప్రణాళికలు, వాటి విజయాలు, వైఫల్యాలు ఉత్కంఠభరితంగా మారాయి. ఏమైనా భద్రతా ప్రమాణాల ఉల్లంఘన జరిగి ఉంటే సరిదిద్దాలి.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వృత్తిపరంగా ఆదుకోవాలి

ప్రభుత్వాలు ఇచ్చే ప్యాకేజీలవల్ల ప్రయోజనంలేదు. ఇచ్చిన రోజే డబ్బుని ఖర్చుచేసేస్తారు. ప్రతిఇంటికి కనీసం ఏదైనా ప్రభుత్వ ఉద్యోగమిస్తే ఆర్థిక భద్రతఉంటుంది. ఆ కుటుంబానికి ఆసరా ఉంటుంది. జాగ్రత్తగాఖర్చు చేస్తూ పొదుపు చేసినట్లయితే ఆ కుటుంబం భవిష్యత్తు బాగుంటుంది. రైతు భరోసా, ఆటో భరోసా వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. చేతివృత్తుల వారికి డబ్బులు ఇవ్వకుండా కిట్‌లు ప్రభుత్వం ఇవ్వాలి. గంగపుత్రులకు వలలు, రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇలా వృత్తిపరంగా అందించాలి.

–కిశోర్‌కుమార్, విశాఖజిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్యస్కీమ్ వర్తింపచేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డుల జారీపై ప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింపచేసే ఇతర స్కీముల్లాగే ఆదర్శ పాఠశాలల సిబ్బందికి కూడా వర్తింప చేయాలి. ఆదర్శపాఠశాలల సిబ్బంది కూడా ఒక రకంగా ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తింపబడతారు.

– పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

### పర్యావరణంపై దృష్టి సారించాలి

తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలు పర్యావరణ రహితంగా ఉన్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యను పరిష్కరించే విధాన పత్రాలుగా కాక, వివిధ సామాజిక అస్తిత్వాల కోరికల చిట్టాకు సంబంధించిన వాగ్దాన ప్రకటనలుగా ఉన్నాయి.ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని పర్యావరణ సంక్షోభం చుట్టుముట్టిన నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో అమలు చేయవలసిన పర్యావరణహిత వ్యవసాయ, పారిశ్రామికవిధానాలపై ఏఒక్క రాజకీయ పార్టీఎన్నికల ప్రణాళికలో దృష్టి కేంద్రీకరించ లేదు. ఓట్లకోసం తక్షణం లబ్ధి చేకూర్చే పింఛన్‌లు ఇస్తామంటూ వాటిని పెంచుతామంటూ అన్ని పార్టీలు పోటాపోటీగా వాగ్దానాలు చేశాయి. మొక్కలు నాటి అడవులను 50 శాతానికి పెంచుతామని ఏఒక్కనాయకుడు చెప్పడంలేదు.వాతావరణ మార్పులకారణంగా తీవ్రదుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఎన్నికల సమయంలో ఏఒక్క రాజకీయ పార్టీ కూడా పర్యావరణాన్ని కాపాడుతాం అంటూ వాగ్దానం చేయలేదు.

–జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### వంతెనలు నిర్మించాలి

చాలా కల్వర్టులపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. చాలా గ్రామాలకు వేళ్లే రహదారులపై ఉన్న కల్వర్టులపై రక్షణ గోడలు లేవు. కల్వర్టులపై రక్షణ గోడలు లేని కారణంగా ప్రమాదాలు తరచు సంభవిస్తున్నాయి.ప్రజాసంక్షేమం కొరకుఎన్నో పథకాలు పెడుతున్న ప్రభుత్వం ప్రమాదాల భారీనపడుతున్న కల్వర్ట్‌లపై వంతెనలు నిర్మించాలి. ఎక్కడెక్కడ కల్వర్టులపై రక్షణ గోడలు అవసరమో అక్కడ సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తీసుకొని అవి నిర్మితం కావడానికి నిధులు విడుదల చేయాలి.

–షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్న దురలవాట్లు!

అతిచిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయి చెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీజనకులకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం.

–బి.మధుసూదన్, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రేపటి ఉజ్వల భవితవైపు దిశానిర్దేశం

*జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్థగోళ దేశాల గళాన్ని మరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది. అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది. ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం.*



ప్రధాని నరేంద్రమోడీ

భారతదేశం జి20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టి నేటితో 365 రోజులు పూర్తయ్యాయి. వసుధైక కుటుంబం అంటే ' ఒకే భూమి- ఒకే కుటుంబం- ఒకే భవిష్యత్తు' స్ఫూర్తిని చాటేలా పునరంకితమవుతూ పునరుజ్జీవనానికి బీజం వేసిన క్షణమది. మనం నిరుడు ఈ బాధ్యత స్వీకరించే నాటికి యావత్ ప్రపంచ బహుముఖ సవాళ్లతో సతమతం అవుతోంది. ఆ మేరకు క్షీణిస్తున్న బహుపాక్షికత నడుం కొవిడ్-19 మహమ్మారి దుష్ప్రభావం నుంచి కోలుకోవడం, నానాటికీ పెరుగుతున్న వాతావరణ మార్పుసమస్యలు, ఆర్థిక,అస్థిరత, వర్ధమాన దేశాల్లో రుణభారం తదితరాలన్నీ చోటు చేసుకున్నాయి. అలాగే ఘర్షణలు, వివాదాలు, స్పర్థాత్మకతల మధ్య ప్రగతి సంబంధిత సహకార భావన దెబ్బతిని, పురోగమనం కుంటుపడింది. ఈ నేపథ్యంలో జి20 నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన భారతదేశం ఆనాటి దుస్థితి నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించి ప్రత్యామ్నాయం చూపాలని నిశ్చయించుకుంది. ఇందులో భాగంగా జిడిపి కేంద్రక ప్రగతి నుంచి మానవ కేంద్రక పురోగమనం వైపు మళ్లాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది. మన మధ్య విభజన తెస్తున్న కారణాన్ని కాకుండా మనల్ని ఏదిఏకం చేయగలదో దానిగురించి గుర్తు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. దీంతో అంతిమంగా అంతర్జాతీయ చర్చలు పరిణామశీలమై కొందరి స్వార్థానికి కాకుండా అందరి ఆకాంక్షలు, ప్రయోజనాలకు పెద్దపీట వేయక తప్పలేదు. అయితే ఇందుకోసం ముఖ్యంగా చేయాల్సిందల్లా బహుపాక్షికతలో మూలాల నుంచి సంస్కరణలు తేవడం. 'సార్వజనీనత ఆకాంక్షాత్మకత, కార్యాచరణాత్మకత, నిర్ణయాత్మకత' అనే నాలుగు పదాలు జి20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో మన విధానమేమిటో సుస్పష్టంగా నిర్వచించాయి.అటుపైన జి20 సభ్యదేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించిన 'న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం (ఎన్డీఎల్డీ)ఈ సూత్రాల అమలులో మన నిబద్ధతను ప్రస్ఫుటం చేసింది. సార్వజనీత అన్నది మన అధ్యక్ష పదవికి ఆత్మవంటిది. దీనికి అనుగుణంగా ఆఫ్రికా సమాఖ్య (ఎయు)కు జి20లో శాశ్వతసభ్యత్వం కల్పించడం ద్వారా 55 ఆఫ్రికా దేశాలను ఈ వేదికమీదకు చేర్చాం. దీంతో ప్రపంచ జనాభాలో 80 శాతానికి ప్రాతినిధ్యం వహించే విధంగా జి20 విస్తరించింది. తద్వారా అంతర్జాతీయ సవాళ్లు, అవకాశాలపై మరింత సమగ్ర చర్చలను ఈ క్రియాశీలవైఖరి ప్రోత్సహించింది. ఇక దక్షిణార్థగోళం దేశాల గళం పేరిట భారతదేశం తొలిసారిరెండు దఫాలుగా నిర్వహించిన శిఖరాగ్ర సదస్సు బహుపాక్షికత నవోదయానికి శుభారంభం పలికింది. ఈ విధంగా దక్షిణార్థగోళ దేశాల సమస్యలను భారతదేశం అంతర్జాతీయ చర్చల ప్రధాన స్రవంతిలోకి తెచ్చింది. తద్వారా ప్రపంచ ప్రగతికి మార్గ ప్రణాళికలో వర్ధమాన దేశాలు తమవంతు ప్రాతినిధ్యం వహించే కొత్త శకానికి నాంది పలికింది. సార్వజనీనత అన్నది భారతదేశీయ విధాన ఉత్తేజాన్ని జి20కి వ్యాపింపచేసింది.ఆ మేరకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి తగినట్లుగా జి20కి భారత నాయకత్వం ప్రజాధ్యక్షతగా రూపొందింది. ఈ మేరకు ప్రజాభాగస్వామ్యం కింద నిర్వహించిన అనేక కార్యక్రమాల ద్వారా 140కోట్ల మంది పౌరులకు జి20 చేరువైంది. ఇందులో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకూ భాగస్వామ్యం ఇవ్వబడింది.అలాగే జి20 నిర్దేశాలకు అనువుగా వాస్తవిక అంశాలపై అంతర్జాతీయ దృష్టిని విస్తృతప్రగతి లక్ష్యాలవైపు మళ్లించేలా భారత్ బాధ్యత వహించింది. ప్రపంచం సాధించాల్సిన లక్ష్యాలపై 2030 నాటి గడువుకు నేడు మనం అత్యంత కీలకమైన మధ్యకాలంలో ఉన్నాం. అందువల్ల 2023కు సంబంధించి జి20 కార్యాచరణ ప్రణాళికను భారత్ రూపొందించింది. ఇది సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలను వేగవంతం చేయడంతో పాటు ఆరోగ్యం,విద్య,లింగ, సమానత్వం,పర్యావరణ సమతౌల్యం, పరస్పర అనుసంధానిత సమస్యల పరిష్కారం కోసం విస్తృత కార్యాచరణ ఆధారిత విధానం వగైరాలను సూచించింది.





ఈ ప్రగతి ప్రణాళిక పురోగమనానికి జనహిత మౌలిక సదుపాయాలు (డిపిఐ) అత్యంత కీలకం. ఆ మేరకు 'ఆధార్, యుపిఐ, డిజిలాకర్' వంటి డిజిటల్ ఆవిష్కరణల విప్లవాత్మక ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూసిన భారత్ తనవంతుగా నిర్ణయాత్మక సిఫారసులు చేసింది. జి20 ద్వారా మనం జనహిత మౌలిక సదుపాయాల భాండాగారం ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేశాం. దీన్ని ప్రపంచ సాంకేతిక సహకారంలో గణనీయ పురోగమనంగా పేర్కొనవచ్చు. ఈ భాండాగారంలో 16దేశాల నుంచి 50కిపైగా దేశాలు 'డిపిఐ'లున్నాయి. సమగ్రాభివృద్ధి శక్తిని సద్వినియోగం చేసుకునే దిశగా దక్షిణార్థగోళ దేశాలు వీటిని అనుసరించడమేకాక తమదైన 'డిపిఐ'ల నిర్మాణం,వినియోగం కోసం ఈ భాండాగారాన్ని చక్కగా వాడుకోవాలి. మన ఏకైక భూగోళం కోసం తక్షణ,శాశ్వత, సమాన మార్పు సృష్టి లక్ష్యంగా మనం ప్రతిష్టాత్మక, సమగ్రమైన లక్ష్యాలను అనుసరిస్తున్నాం.భూగోళ పరిరక్షణ,పేదరిక నిర్మూలన నడుమ మన ఎంపికకు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం ఎలాగో 'ఎన్డీఎల్డీ' నిర్దేశిత 'హరిత ప్రగతి ఒప్పందం' వివరిస్తుంది. పరస్పర పూరకాలైన ఉపాధి-పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ స్పృహతో వినియోగం, భూగోళహిత ఉత్పాదనకు తగిన ప్రణాళికను సూచిస్తుంది. ఇక 2030 నాటికి ప్రపంచ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ప్రతిష్టాత్మక రీతిలో మూడురెట్లు పెంచాలని కూడా జి20 తీర్మానం పిలుపునిచ్చింది. మరోవైపు ప్రపంచ జీవ ఇంధన కూటమి ఏర్పాటు, హరిత ఉదజని కోసం సమిష్టి కృషి, పరిశుభ్ర, హరిత ప్రపంచ నిర్మాణంపై జి20 ఆదర్శాలు కాదనలేని నిజాలు. భారత్ అనాదిగా అనుసరిస్తున్న విలువలు ఇవే. అలాగే సుస్థిర జీవనం కోసం జీవనశైలి (లైఫ్) వంటివాటి ద్వారా ప్రపంచం మన ప్రాచీన అనుసరణీయ సంప్రదాయాల ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఉత్తరార్థగోళ దేశాల నుంచి గణనీయ ఆర్థిక సహాయంతో పాటుసాంకేతిక చేయూతను కోరడంద్వారా వాతావరణ న్యాయం- సమానత్వం విషయంలో మన నిబద్ధతను కూడా ఎన్డీఎల్డీ నొక్కి చెప్పింది. కాగా అభివృద్ధికి ఆర్థికచేయూత పరిమాణంలో తొలిసారిగా ఆశించిన మేర రెట్టింపు పెరుగుదల నమోదైంది. ఆ మేరకు ఈ సాయం బిలియన్ల స్థాయి నుంచి ట్రిలియన్ల స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో వర్ధమాన దేశాలు 2030 నాటికి తమ దేశీయ ప్రగతి లక్ష్యాల (ఎన్డీసీ)ను సాధించడానికి 5.9ట్రిలియన్ డాలర్లు అవసరమని జి20 అంగీకరించింది.భారీస్థాయిలో నిధులసమీకరణ అవసరం దృష్ట్యా మెరుగైన, విస్తృత, ప్రభావశీల బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల ప్రాముఖ్యాన్ని కూడా జి20సుస్పష్టం చేసింది. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేపట్టాలన్న డిమాండ్ విషయంలోనూ భారత్ ప్రముఖపాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఐరాస భద్రతామండలి వంటిప్రధానాంగాల పునర్నిర్మాణం మరింత సమాన ప్రపంచక్రమాన్ని నిర్ధారిస్తుంది.న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం లింగసమానత్వానికి పెద్దపీట వేసింది. ఆ మేరకు ఇది వచ్చే యేడాదికల్లా మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యాచరణ బృందం ఏర్పాటు అవసరాన్ని నొక్కిచెప్పింది. భారత మహిళా రిజర్వేషన్ బిల్లు-2023 ద్వారా పార్లమెంటు రాష్ట్ర శాసనసభలలో మూడింట ఒకవంతు స్థానాలను మహిళలకు కేటాయించడంద్వారా మహిళాచోదక ప్రగతిపై భారత్‌నిబద్ధతను జి20 ప్రతిబింబించింది. విధానపరమైన సమన్వయం, విశ్వసనీయ వాణిజ్యం, ప్రతిష్టాత్మక వాతావరణ కార్యాచరణపై దృష్టిసారిస్తూ ఈ కీలక ప్రాధాన్యాలన్నిటా పరస్పర సహకార స్ఫూర్తిని ఎన్డీఎల్డీ చాటిచెప్పింది.మన అధ్యక్షత సమయంలో జి20 ద్వారా 87నిర్ణయాలుతీసుకోవడంతోపాటు 118పత్రాలకు ఆమోదం సాధించడం గర్వించదగిన అంశం.మునుపటితో పోలిస్తే ఇదెంతో గణనీయమైన పెరుగుదల. మన జి20 అధ్యక్షత సమయంలో భౌగోళిక-రాజకీయాంశాలు, ఆర్థికవృద్ధి-ప్రగతిపైవాటి ప్రభావం వగైరాలపైనా చర్చలకుభారత్ నాయకత్వం వహించింది.ఉగ్రవాదం,విచక్షణరహితంగా పౌరుల ప్రాణాలు తీయడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేసింది. అంతేకాకుండా ఉగ్రవాదాన్ని తుదముట్టించడమనే విధానంతోనే ఈ బెడదను నిర్మూలించడం సాధ్యమని స్పష్టంచేసింది. మనం శత్రుత్వం స్థానంలో మానవత్వాన్ని స్వీకరించాలి.ఆమేరకు ఇది యుద్ధయుగం కాదనే వాస్తవాన్ని పునరుద్ఘాటించాలి. జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడంనాకెంతో సంతోషం కలిగిస్తోంది.ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్థగోళ దేశాల గళాన్నిమరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది.అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది.ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సుదిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం.●

# ఎయిడ్స్ గురించి అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

మానవాళి మనుగడకు పెనుసవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవి ఇప్పటికీ చాలా దేశాలను వణికిస్తోంది. దీనిబారిన కోట్లాది మంది పడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవి సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబరు 1 ప్రపంచ ఎయిడ్స్ దినం. సంభోగాలవల్ల, రక్త మార్పిడి వల్ల,తల్లినుండి బిడ్డకు,కలుషిత సిరంజిలవల్ల ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుంది. ముందు ఈ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారు.కాని శక్తివంతమైన మందులు,ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలిక, నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి అను వైరస్ వలన వస్తుంది.ఎయిడ్స్ ఏది ఎక్వైర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సిండ్రోంకు పొట్టిపేరు. శరీరంలో రోగనిరోధక శక్తి, బాహ్యకారణాల వల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్ఐవి వైరస్ మనుషులకు మాత్రమే సోకుతుంది.హెచ్ఐవి వైరస్ మనుషులలో చేరిన వెంటనే రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధిగ్రస్తులు జలుబు తదితర అంటు రోగాలబారిన త్వరగా పడతారు.అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గినకొద్దీ ఎయిడ్స్ ఆహ్వానిత వ్యాధులు రావడం మొదలు పెడతాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధకశక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరంలోకి చేరుకుంటాయి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా, ఆరోగ్యవంతులెవరికీ రావు.జ్వరం,నోటిపూత,చర్మవ్యాధులు, నీరసం, నీళ్లవిరేచనాలు, ఆకలి తగ్గిపోవడం, అలసట, పది శాతం బరువుని కోల్పోవడం,గ్రంథులవాపు, మొదలైనవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు. కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ఐవి బాధితులపై వివక్ష చూపారు.ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ 2016లో యూకేలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరుతాకడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది.కానీ తాకడంవల్లో,కన్నీళ్లు, చెమట, లాలాజలం,మూత్రం ద్వారానో హెచ్ఐవి సోకదు. హెచ్ఐవి రక్తం ద్వారా వ్యాపించినప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు.హెచ్ఐవి వైరస్ కొద్దిసేపు మాత్రమే వాటి లోపల జీవించగలుగుతుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం హెచ్ఐవి ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి తమకు హెచ్ఐవి సోకినట్లు తెలీదు.దాంతో ఇతరులకు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ. ఎలాంటి హెచ్ఐవి లక్షణాలు బయటపడకుండా ఓ మనిషి 10-15 యేళ్లు జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలివారంలోకనిపించొచ్చు. ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తినితగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయటపడతాయి. హెచ్ఐవి సోకిన 47 శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువస్థాయిలో ఉంటుందని, రక్తపరీక్షల్లో కూడా అది బయటపడదని 'యూఎన్ఎయిడ్స్' చెబుతోంది. ప్రతిసారీ వైరస్ తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ 'సప్రెస్డ్' దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింప చేయకుండా కూడా పిల్లలకు జన్మనివ్వొచ్చు. ●

# ప్రాణాలను హరిస్తున్న రోడ్డు ప్రమాదాలు

డి.జె.మోహన్

ఒకదేశం సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థకీలకభాగాన్ని పోషిస్తుంది. సువిశాలమైన భారతదేశంలో రవాణా జాతీయ, రాష్ట్ర,గ్రామీణ రహదారులు గుండా జరుగుతుంది. మనదేశంలో అన్నిరహదారులు కలిపి 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్డు వ్యవస్థగా ఉన్నది. మొత్తం రవాణా వ్యవస్థలో సరుకు రవాణాలో 71 శాతం, ప్రయాణీకుల రవాణాలో 85 శాతం రోడ్డు మార్గం ద్వారానే జరుగుతున్నాయి. ఈ తరుణంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనలు కలిగిస్తున్నాయి. ఇటీవల జాతీయ రోడ్డు రవాణా,రహదారుల మంత్రిత్వశాఖ న్యూఢిల్లీ వారు 2022 సంవత్సరానికి గాను రోడ్డు ప్రమాదాలపై నివేదికను విడుదల చేశారు. దీనిప్రకారం జాతీయ రహదారులు 1.32 లక్షల కి.మీ (2.1శాతం) రాష్ట్ర రహదారులు 1.80 లక్షల కి.మీ (2.8 శాతం) ఇతర రహదారులు 60.58 లక్షల కి.మీ (95.1శాతం) పొడవు కలిగి ఉన్నాయి. ఈ నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 4,61,312 రోడ్ల ప్రమాదాలలో (జాతీయ రహదారులలో 1,51,990 రాష్ట్ర రహదారులలో 1,06,682, ఇతర రహదారులలో 2,05,633) 1,68,491 మంది ప్రాణాలు కోల్పోగా (జాతీయ రహదారులపై 61,038,రాష్ట్ర రహదారులలో 41,012 ఇతర రహదారులలో 66,441) 4,43,366 మంది గాయాల పాలయ్యారు.(జాతీయ రహదారులపై 44,352, రాష్ట్ర రహదారులలో1,06,485 ఇతర రహదారులలో 1,92,529) అదే 2021 సంవత్సరంలో మొత్తం 4,12,432 రోడ్డుప్రమాదాలలో 1,53,972మంది మృత్యువాతపడగా 3,84,448 మంది క్షతగాత్రులయ్యారు. 2021 కంటే 2022లో పెరిగిన శాతం వరుసగా 11.9 శాతం, 9.4 శాతం,15.3 శాతంగాఉంది. సగటున ప్రతి గంటకు 53 ప్రమాదాలలో 10 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మొత్తం ప్రమాదాలలో 33.80శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు వదులుతున్నారు. ఇందులో గుర్తుతెలియని వాహనాల వలనే అత్యధికంగా 30,486 (18.10శాతం) మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక లక్ష జనాభాకు పెరుగుతున్న ప్రమాదాల సంఖ్య 2021 సంవత్సరంలో 30.3 ఉండగా 2022 సంవత్సరం వచ్చేసరికి ఇది33.5కి పెరిగింది. 100ప్రమాదాల్లో ఎంత మంది చనిపోయారో తెలియచేసే సంఖ్యని రోడ్డు ప్రమాద తీవ్రత అంటారు. ఇది 2021 సంవత్సరంలో 37.3గా ఉంటే 2022 సంవత్సరం వచ్చేసరికి 36.5కి తగ్గింది. ఈ సంఖ్య అత్యధికంగా మిజోరాం (85),బీహార్ (82.4), పంజాబ్ (77.50)గా ఉంది. మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఈ తీవ్రత జాతీయ సగటు 36.5కంటే తక్కువగానే ఉంది.దేశ సగటు కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్,రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. దేశం మొత్తంమీద ఉన్న పదివేల వాహనాలకు 1970 సంవత్సరంలో 103.5 మంది,1980సం॥లో 53.10 మంది, 1990సం॥లో 28.20 మంది, 2000 సం॥లో



16.2మంది, 2010 సం॥లో 10.50 మంది చనిపోగా 2020 సం॥లో వచ్చేసరికి 4.2 మంది మాత్రమే చనిపోయారు. చూడడానికి ఇవి తగ్గుతున్నట్లు అనిపిస్తున్నా రానురాను వాహనాల సంఖ్య పెరిగిపోతుండడంతో ప్రమాదాలు, మరణాలు ఎక్కువగుతున్నాయి. 31 మార్చి 2020నాటికి రిజిష్టర్ కాబడిన 32.6కోట్ల వాహనాల్లో ద్విచక్ర వాహనాలు 74.7 శాతం కార్లు, జీపులు, టాక్సీలు 13.4 శాతం ఇతర వాహనాలు 6.9 శాతం సరుకు రవాణా వాహనాలు 4.4 శాతం,బస్సులు 0.7శాతం వాటాలు కలిగిఉన్నాయి. మొత్తం రహదారుల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల వాటా కేవలం ఐదు శాతమే అయినప్పటికీ, మొత్తం ప్రమాదాలలో 56.1 శాతం ఈ రెండు రహదారుల్లో జరగడం గమనార్హం. దేశంలో 2022లో జరిగిన ప్రమాదాలలో తమిళనాడు 18,972 (12.5 శాతం) మొదటి స్థానంలో ఉండగా, కేరళ 17,627 (11.6 శాతం), ఉత్తరప్రదేశ్ 14990 (9.9శాతం) మధ్యప్రదేశ్ 13,860 (9.1శాతం) కర్ణాటక 13,384 (8.8శాతం) తరువాత నాలుగు స్థానాల్లో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లోఆంధ్రప్రదేశ్ 8650(5.7శాతం) తెలంగాణా 7505 (4.9శాతం)తో వరుసగా ఏడు,ఎనిమిది స్థానాల్లోఉన్నాయి. ప్రమాదాలకు కారణాలలో మొదటిది అతివేగం. దీనవలన 2022 సం॥లో 72.3శాతం ప్రమాదాలు జరిగాయి. 71.2 శాతం మంది ప్రాణాలు కోల్పోయారు.72.8 శాతం మంది గాయాలపాలయ్యారు. తరువాత కారణాలతో మద్యం లేదా డ్రగ్స్ సేవించి డ్రైవింగ్ చేయడం, ఇంకా రాంగ్‌రూట్లలో వెళ్లడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, మొబైల్ ఫోన్లతో డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కారులలో సీటు బెల్టు పెట్టుకోకపోవడం, లైసెన్స్ లేకుండా మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి కారణాలతోపాటుగా గతుకులతో కూడిన రహదారులు కూడా మరో ప్రధానమైన కారణం. ఇంకా పాదాచారుల నిర్లక్ష్యం. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో ప్రయాణం చేయడం,అర్ధరాత్రి తరువాత కూడా వాహనాలు నడపడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయస్సు మళ్లిన వారు డ్రైవింగ్ చేయడం, నోపార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడంతోపాటుగా స్పీడ్‌బ్రేకర్స్ మీద తెలుపుచారలు గుర్తించకపోవడం, మలుపుల దగ్గర సైన్‌బోర్డు ఏర్పాటు చేయకపోవడం వంటివి కూడా ఇతర కారణాలు. ప్రమాదాలలో కుటుంబ యజమాని మృత్యువాత పడితే ఆ కుటుంబాలు వీధిన పడతారు. నైపుణ్యంగల వారు చనిపోతే వారి సేవలు లభించక దేశ జిడిపిపై ప్రభావం పడుతుంది.సరుకులతో వెళ్తున్న వాహనాలు ప్రమాదానికి గురైతే యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు పనికి రాకుండాపోతాయి. బీమా సంస్థలకు కూడా ఎంతోనష్టం వాటిల్లుతుంది.అతివేగంగా వాహనాలు నడుపరాదు. బ్లూటూత్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు,కార్లలో ప్రయాణం చేయువారు సీటుబెల్టులు ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు రంగు, రేడియం ఎరుపురంగు చారలు ఉండేటట్లు చూడాలి. అవసరం లేని వారికి స్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై జరి మానాతోపాటుగా ఐదు సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా ఆ బండి యజమానులపైనా జరిమానాతోపాటుగా వారి లైసెన్సులు కూడా రద్దు చేయాలి. ●

# భారత్ నౌకాదళం చేతికి మూడు అత్యాధునిక నౌకలు!



**న్యూఢిల్లీ,నవంబరు 30 :** శత్రు జలాంతర్గములను ఎదుర్కొనేందుకు నౌకదళానికి అదనపు శక్తి లభించింది. మూడు సరికొత్త యుద్ధ నౌకలు నేడు నౌకదళానికి అందుబాటులోకి వచ్చాయి. భారత నౌకదళంచేతికి యాంటి సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో ఉప యోగించే అత్యాధునిక యుద్ధ నౌకలు అందాయి. కొచ్చి షిప్ యార్డులో నిర్మిస్తున్న మొత్తం ఎనిమిది నౌకల్లో భాగంగా తయారైన మూడు షిప్‌లను నేడు ప్రారంభించారు. ఈ నౌకలకు ఐఎన్ఎస్ మహె, ఐఎన్ఎస్ మల్వాన్, ఐఎన్ఎస్ మాంగ్రోల్ అని పేర్లు పెట్టారు. వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్, స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్ అధిపతి సూరజ్ బెర్రీ, ఇండియన్ నేవల్ అకాడమీ కమాండంట్ పునీత్ భల్ సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్ మాట్లాడుతూ.. భారత్‌కు అద్భుతమైన నౌక నిర్మాణ సంస్థ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది మహె ఏఎస్‌డబ్ల్యూ నౌకలను నిర్మించేందుకు 2019లో కొచ్చిన్ షిప్‌యార్డ్ భారత ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొంది. ఈ నౌకలు ఇప్పటికే నేవీలో ఉన్న అభయ్ శ్రేణి ఏఎస్‌డబ్ల్యూ కార్వెట్టీల స్థానాన్ని భర్తీ చేయనున్నాయి. ఈ కొత్త నౌకలు తీర ప్రాంతాల్లో యాంటీ సబ్‌మెరైన్ ఆపరేషన్లు, సముద్రంలో సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో వినియోగించే రాకెట్లు, మైన్స్, 30 ఎంఎ గన్స్, 12.7 ఎంఎం స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్ ఉన్నాయి. ప్రతినౌక 78 మీటర్ల పొడవు, 11.36 మీటర్ల వెడల్పుతో 896 టన్నుల బరువు ఉన్నాయి. ఇవి సముద్ర జలాల్లో అత్యధికంగా గంటలకు 25 నాట్స్ (45 కిలో మీటర్లు) వేగంగా ప్రయాణించగలవు. ఒక్కసారి ప్రయాణం ప్రారంభిస్తే.. 1800 నాటికల్ మైళ్లు వెళ్లగలవు. ఈనౌకలో 57మందిసిబ్బంది ఉంటారు. దేశ నౌకాశక్తి ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. ఇక షిప్‌యార్డ్ సీఎండీ మధు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వంటి సమస్యలను ఎదుర్కొన్నా, విదేశీ మారకద్రవ్య, ఉక్రెయిన్ యుద్ధ సమస్య లున్నా.. ఈనౌకలను తాము నిర్ణీత ధరకే అంద జేశామని పేర్కొన్నారు.

**భారత్‌కు మరిన్ని యుద్ధ విమానాలు..**

మరిన్ని యుద్ధ విమానాలను భారత్ సమకూర్చు కోనున్నది. దీనికి సంబంధించిన భారీ డీల్‌కు డిఫెన్స్ ప్యానెల్ ఒకే చెప్పింది. భారత వైమానిక దళం (ఐఎఎఫ్)కోసం 97 తేజస్ లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణమంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. భారత్ వైమానిక దళం (ఐఎఎఫ్)కోసం 97తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. అలాగే మరిన్ని యుద్ధ విమానాలు పొందేందుకు లైన్ క్లియర్ చేసింది.

156 ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా అనుమతించింది. వీటిలో 90 హెలికాప్టర్లు ఆర్మీకి, 66 హెలిక్టార్లు ఐఎఎఫ్‌కు కేటాయించ నున్నారు. కాగా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)కు చెందిన ఎస్‌యూ-30ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ అప్‌గ్రేడ్ ప్రోగ్రామ్‌కు కూడా డిఫెన్స్ ఆక్విజిషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. దేశీ యంగా తయారు చేస్తున్న తేజస్ విమానాలు, ప్రచండ్ హెలికాప్టర్ల డీల్ విలువ రూ.1.1 లక్షల కోట్లు అని రక్షణ మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ 65 శాతానికి పైగా స్వదేశీ భాగాలతో దేశీయంగా రూపొందించి అభి వృద్ధి చేసిన యుద్ధ విమానమని పేర్కొన్నారు.



## బందీలు విడుదలవుతున్న వేళ.. హమాస్ చెరలో
# 10 నెలల చిన్నారి మృతి!

**కివ్, నవంబరు 30:** రెండువైపులా బందీల విడుదల కోసం ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరో మారు పొడిగించారు. ఈ మేరకు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. 'బందీలను విడుదల కోసం మధ్యవర్తుల ప్రయత్నాల నేపథ్యంలో కాల్పుల విరమణ కొనసా గుతోంది' అని పేర్కొంది. గడువు పూర్తి కావడానికి కొద్ది నిమిషాల ముందు ఈ ప్రకటన వెలువడింది. అయితే ఆ ఒప్పందం గురించి మాత్రం ఏ వివరాలు వెల్లడించలేదు. శుక్రవారం వరకు ఈ సంధి కొన సాగుతుందని ఖతార్ తెలిపింది. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపి దాదాపు 240 మందిని హమాస్ కిడ్నాప్ చేసింది. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఆ పిల్లల్లో 10 నెలల చిన్నారి మృతి చెందినట్లు హమాస్ తాజాగా ప్రక టించింది. ఆ పిల్లాడితో పాటు అతడి తల్లి, నాలు గేళ్ల సోదరుడు కూడా చనిపోయినట్లు తెలిపింది. ప్రస్తుత కాల్పుల విరమణకు కొద్దిరోజుల ముందు గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో వీరు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పింది. హమాస్ ప్రకటనలో వాస్తవాలను అంచనా వేస్తున్నట్లు ఇజ్రా యెల్ వెల్లడించింది. 'గాజాలోని బందీల భద్రతకు హమాస్‌దే పూర్తి బాధ్యత. హమాస్ చర్యలు తొమ్మిది మంది చిన్నారులతో సహా బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాయి' అని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ చిన్నారి తొమ్మిది నెలల వయసులో బందీగా మారాడు.

## అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ కన్నుమూత


**వాషింగ్టన్, నవంబరు 30:** అమెరికా విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ దౌత్యవేత్త హెన్రీ కిసింజర్ (100) కన్ను మూశారు. నోబెల్ శాంతిబహుమతి గ్రహీత అయిన ఆయన అమెరికాకు రెండు పర్యాయాలు విదేశాంగ మంత్రి పనిచేశారు. అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, జెరాల్డ్‌ఫోర్డ్ హయాంలో ఆయన ఈ శాఖ బాధ్య తను నిర్వర్తించారు. కనెక్టికట్‌లోని నివాసంలో బుధవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు 'కిసింజర్ అసోసియేట్స్' ప్రకటించింది. 1923 మే 7న జర్మ నీలో కిసింజర్ జన్మించారు. 1938లో ఆయన కుటుంబం అమెరికాకు వలస వెళ్లింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సైన్యంలో సేవలు అందించారు. హార్వర్డ్ నుంచి పట్టా పొందిన ఆయన అదే యూనివర్శిటీలో 17 యేళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ ఏజెన్సీలకు కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించారు. వియత్నాంలో విదేశాంగ శాఖకు మధ్యవర్తిగా సేవలు అందించారు. నాటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సత్సంబంధా లను ఉపయోగించుకొని అక్కడి సమాచారాన్ని నిక్సన్ వర్గాలకు చేరవేసేవారు. వియత్నాం యుద్ధా నికి ముగింపు పలుకుతానని ప్రకటించి అధికారం లోకి వచ్చిన నిక్సన్, ఆయన్ను జాతీయ భద్రతా సలహాదారు హోదాలో శ్వేతసౌధానికి ఆహ్వానిం చారు. 1973లో విదేశాంగ బాధ్యతలూ స్వీకరించి అమెరికా దౌత్యవిధానాలపై చెరగని ముద్ర వేశారు. అరబ్-ఇజ్రాయెల్ వివాదాన్ని పరిష్కరించడంలో కిసింజర్ కీలక పాత్ర పోషించారు. దాదాపు 32 రోజుల పాటు జెరూసలెం, డమస్కస్ మధ్య నిరంతర పర్యటనలు చేస్తూ, సిరియా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికారు.

# పట్టపగలు మహిళా టీచర్ కిడ్నాప్

**హాసన్(కర్ణాటక), నవంబరు 30:** రాష్ట్రంలోని హాసన్ జిల్లాలో పట్టపగలు 23 ఏళ్ల మహిళా టీచర్‌ను దుండగులు ఎస్‌యువిలోకి బలవంతంగా ఎక్కించి కిడ్నాప్‌చేసిన వైనం కలకలం సృష్టించింది. సిసిటివి విజువల్స్ చూస్తుంటే ఈ కిడ్నాప్ ఎంతో గగుర్పాటుకు గురిచేసింది. హాసన్ జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు స్పందించి గాలింపు చేపట్టారు. మహిళా టీచర్ సమీపంలోనే ఎస్‌యు విని నిలిపిఉంచిన దుండగులు అటుగా ఎదురు వస్తున్న ఒక దుండగుడు మరోఇద్దరు కలిసి మహిళా టీచర్‌ను కిడ్నాప్‌చేసారు. మహిళాటీచర్‌పేరు అర్పిత అని తేలింది. ఆమె తల్లి ఈ కిడ్నాప్‌పై స్పందించి సమీప బంధువు రాము అనే యువకుడు ఈ దురాగ తానికి పాల్పడినట్లు తెలిపింది. నాలుగేళ్ల పాటు ఇద్దరూ కలిసిమెలిసి ఉన్నారని కొంతకాలం నుంచి దూరంగా ఉంటుండటంతో సహించలేక రాము ఈ దురాగతానికి ఒడిగట్టాటని తెలిపింది. కిడ్నాప్‌పై స్పందించిన పోలీసులు మూడు గాలింపు బృందాలను రంగంలోనికి దించారు. మహిళ ఒక స్కూలులో పనిచేస్తోంది. స్కూలు మూసివేసిన తర్వాత తిరిగి వస్తున్న తరుణంలోనే ఈ కిడ్నాప్ జరిగింది.

కనకదాస జయంతం సందర్భంగా కర్నాటకలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఈక్ర మంలో అటుగా వస్తున్న అర్పితను వెంబడిస్తూ ఒక దుండగుడు కనిపించాడు. మరొక వ్యక్తి పక్కనే నిలుచుని ఉండటం, ఎస్‌యువి నెమ్మదిగా వచ్చి అక్కడ ఆగి ఉండటం ఆ తర్వాత డోర్ తెరిచి ఆమెను అందులోకి బలవంతంగా తోసివేయడం సిసిటివిలో రికార్డు అయింది. పోలీసులు క్రైమ్ సీన్‌ను సందర్శించి స్థానికులను కొంత సమాచారం కోసం వాకబుచేసారు.

## నూతన రామాలయ ప్రారంభోత్సవంలో
# పాక్ కళాకారుల ప్రదర్శనలు



**లక్నో, నవంబరు 30 :** అయోధ్యలో నిర్మిత మవుతున్న నూతన రామాయలం వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా రామలీల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీని సినిమా ఆర్టిస్టులు ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. అలాగే పాకిస్తాన్‌తో సహా 14 దేశాలకుచెందిన కళాకారులు కూడా దీనిలో భాగస్వాములు కానున్నారు.

రాముని కథను సజీవంగా ప్రదర్శించేందుకు వీరంతా ఇప్పటి నుంచే సాధన చేస్తున్నారు. రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈసారి జనవరిలో అత్యంత వైభవంగా రామలీలను ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా రామలీల కార్యక్రమం ప్రతి సంవ త్సరం దసరా రోజు జరుగుతుంది. అయితే ఇప్పుడు 2024 జనవరి 17 నుంచి 22 వరకు సరయూ తీరంలో ఉన్న రామకథా పార్క్‌లో రామలీలను ప్రదర్శించనున్నారు.

రాబోయే జనవరిలో జరిగే రామలీలలో తొలిసారిగా సినీ కళాకారులతో పాటు విదేశా కళాకారులు కూడా కనిపించనున్నారని రామలీల కమిటీ ఛైర్మన్ సుభాష్ మాలిక్ తెలిపారు.

రష్యా, మలేషియా, అమెరికా, లండన్, దుబాయ్, ఇజ్రాయెల్, ఆఫ్ఘనిస్తాన్, జపాన్, చైనా, జర్మనీ, అమెరికా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లకు చెందిన కళాకారులు అయోధ్యలో జరిగే రామలీలలో కనిపించనున్నారని పేర్కొ న్నారు.

అనేక దేశాల కళాకారులు, సినీ కళాకారులతో సంయుక్తంగా రామలీలను ప్రదర్శించడం ఇదే తొలిసారి. అది కూడా శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో నిర్వహించడం ఇదే మొదటి సారి అవుతుంది. రామ్‌లీల కార్యక్రమాన్ని పర్యాటక శాఖ మంత్రి జైవీర్ సింగ్ ప్రారంభిస్తారి కమిటీ ప్రధాన కార్యదర్శి శుభమ్ మాలిక్ తెలిపారు. కాగా ఈ ఏడాది దసరా సందర్భంగా జరిగిన రామలీల కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ఫ్లాట్ ఫారమ్‌లలో 32 కోట్ల మంది వీక్షించారు.

## రేపు అఖిలపక్ష సమావేశం

### 32 పెండింగ్ బిల్లులపైనే ఎన్టీయేపక్షం ఫోకస్

**న్యూఢిల్లీ,నవంబరు 30:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు వచ్చేనెల నాల్గవ తేదీనుంచి ప్రారంభిం చనున్నదున డిసెంబరు 2వ తేదీ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయిం చింది. ఈ శీతాకాల సమావేశాల్లోనే కీలక బిల్లుల ముసాయిదాలపై చర్చించి ఆమోదింపచేసుకు నేందుకు అధికార ఎన్డీయే యోచనచేస్తుంటే ప్రతిపక్షాలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సార్లు సభల సమావేశాలుంటాయి. డిసెంబరు 22వ తేదీవరకూ కొనసాగుతాయని ఇప్పటికే అధికారికంగా ప్రకటిం చారు. ఈలోపు అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్ని పార్టీను సంప్రదించి సమన్వయంతో చర్చలు జరిపి కీలక బిల్లులు ఆమోదింపచేసుకోవాలని అధి కార బిజెపి యోచిస్తోంది. వీటిలో కొన్ని బ్రిటిష్ కాలంనాటి చట్టాలస్థానంలో వచ్చే కొత్త బిల్లులు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ ఆమోదింప చేసుకు నేందుకు శీతాకాల సమావేశాలు ఇపుడు వేదిక అవు తున్నాయి.పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్ జోషి ఇందుకు సంబంధించి శనివారం సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. వివిధ పార్టీల సీని యర్ నాయకులతోపాటు రాజ్‌నాథ్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయాల్ తదితరులు హాజర వుతారు.

## కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు
### ఏడుగురు కార్మికులు మృతి

**గాంధీనగర్, నవంబరు 30 :** కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. మంటల్లో కాలి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో 27 మంది కార్మికులు కాలిన గాయాలయ్యాయి. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. ఏథర్ ఇండస్ట్రీస్‌లో కెమికల్ స్టోరేజీ ఈ ట్యాంకులో మంటలు చెలరే గాయి. దీంతో భారీగా పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మి కులు పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు అదృశ్యమయ్యారు. కాగా, ఫైర్ సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తర్వాత అదృశ్యమైన కార్మికుల కోసం గురువారం వెతికారు. ఈ నేపథ్యంలో ఏడుగురు కార్మికులు కాలి బూడి దగా మారినట్లు గుర్తించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపారు.



## తమిళనాడులో కుండపోత వర్షాలు

**చెన్నై, నవంబరు 30:** తమిళనాడులో చెన్నైతో సహా పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తు న్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతున్నాయి. వరదనీటితో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎక్కడ చూసిన వర్షపు నీరే దర్శనమిస్తున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చెన్నైలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. భారీ వర్షాల నేపథ్యంలో చెన్నై, చెంగల్ పట్టు, రాణిపేట్, కంచిపురం జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు సెలవులు ప్రకటించారు. అదే విధంగా తిరువళ్లూర్ లోని స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. చెన్నైతో పాటు పలు జిల్లాల్లో బుధవారం రాత్రి కూడా భారీ వర్షం నమోదైంది. చెన్నై, కాంచీపురం, తిరువళ్లూర్‌లోని అనేక వీధులు దాదాపు మోకాళ్ల లోతు నీటితో నిండిపోయాయి. వర్షానికి సంబంధిం చిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డిసెంబర్ 2, 3 తేదీల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆ తమిళనాడులోని 25 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.

## పన్నూ హత్య కుట్ర కేసు..
# భారత్ వ్యక్తిపై అమెరికా అభియోగాలు



**వాషింగ్టన్, నవంబరు 30:** ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికాలో కుట్ర జరిగిందంటూ కొద్దిరోజుల క్రితమే తెలిసింది. ఈ హత్య కుట్రలో భారత్‌కు చెందిన నిఖిల్ గుప్తా అనే వ్యక్తి ప్రమేయం ఉందంటూ తాజాగా అమెరికా అటార్నీ కార్యాలయం ఆరోపించింది. 'సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని బహిరంగంగా ప్రచారం చేసే భారత సంతతికి చెందిన అమెరికా పౌరుడిపై న్యూయార్క్‌లో హత్యకు కుట్ర జరిగింది. ఈ నిమిత్తం నిందితుడికి భారత్‌నుంచి ఆదేశాలు అందాయి' అని యుఎస్ జస్టిస్ విభాగం అభియో గాలు మోపించింది.

అయితే ఈ అభియోగ పత్రాల్లో పన్నూ పేరును ప్రస్తావించలేదు. నిఖిల్‌గుప్తాను ఈ యేడాది జూన్‌లో చెక్ రిపబ్లిక్ అధికారులు అదుపులోకి తీసు కున్నారు. అతడికి తమకు అప్పగించాలని ఆదేశంపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ కేసును తాము పరిశీలిస్తున్నామని, ఈ హత్యకోసం నిఖిల్‌కు భారత్ నుంచి ఆదేశాలు అందాయని ఆరోపించడం సరికాదని భారత వర్గాలు పేర్కొన్నాయి. ఈ హత్య కుట్రలో అతడి ప్రమేయం లేకపోవడంతో అమెరికా వద్ద ఎలాంటి ఆధారాలు లేవని వ్యాఖ్యానించాయి. ఈ కేసుల కారణంగా అమెరికా-భారత్ మధ్య సంబంధాలు దెబ్బతినకుండా సంప్రదింపులు జరు గుతున్నాయని తెలిపారు. అలాగే అవసమైతే, గుప్తాకు న్యాయ సాయం అందిస్తామన్నాయి. ఇక ఈ కేసులో నిఖిల్ గుప్తా దోషిగా తేలితే గరిష్టంగా 20యేళ్ల జైలుశిక్షపడనుంది. పన్నూ హత్య కుట్రను అగ్రరాజ్యం భగ్నం చేసిందని, ఈ విషయాన్ని అమెరికా అధికా రులు భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లు గతంలో కథనాలు వెలువడిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ ఘటనపై అమె రికా ఎఫ్‌బిఐ దర్యాప్తు చేస్తున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడిం చాయి. దీనిపై అప్పుడు భారత విదేశాంగ స్పందించింది. 'భారత్-అమెరికా భద్రతా సహకారంపై ఇరు దేశాల మధ్య ఇటీవల కొన్ని చర్చలు జరిగాఇ. వీటిలో భాగంగా వ్యవస్థీకృత నేరగాళ్లు, ఉగ్రవా దులు, వారి మధ్య సంబంధాలు తదితర అంశాల గురించి అమెరికా అధికారులు కొంత సమాచార మిచ్చారు. 'ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేశాం. దర్యాప్తులో గుర్తించిన అంశాల ఆధారంగా భారత్ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుంది' అని తాజాగా భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు.

# పోలీస్ స్టేషన్ నుండి విడియోకాల్
## రూ.3.7 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



**బెంగళూరు, నవంబరు 30:** మన దగ్గర సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయి. వేలు, లక్షలే కాదు కోట్లు కొట్టేసే రేంజ్‌కి సైబర్ మోసగాళ్లు ఎదిగిపో యారు. ఎదుటోడి వీక్ పాయింట్ మీద దెబ్బ కొడుతూ వారికి ఏ మాత్రం అనుమానం రాకుండా కోట్లు గుంజేస్తున్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ఇన్ఫోసిస్ ఉన్నతోద్యోగి దగ్గర్నుంచి అక్ష రాలా మూడు కోట్ల డెబ్బై లక్షలు గుంజేశారు. ట్రాయ్ అధికారులు, సిబిఐ అధికారులు, ముంబై పోలీసుల పేరిట బెదిరించి భారీ మొత్తం కొట్టేశారు. మేం టెలికాం రెగ్యులేటరీ అధికారులం, మీ పేరుతో ఉన్న సిమ్ కార్డ్‌ను దుర్వినియోగం చేశారంటూ బాధితుడికి ఫోన్‌కాల్ వెళ్లింది. చట్టవిరుద్ధమైన ప్రకటనలను ప్రచారం చేశారంటూ ఆయన్ను భయ పెట్టారు. ఆ తర్వాత ముంబై పోలీస్ విభాగానికి చెందిన సీనియర్ ఆఫీసర్ మీతో మాట్లాడతారంటూ ఫోన్‌కాల్‌ను మరొకరికి షిఫ్ట్ చేశారు. మీరు విచారణ కోసం ముంబై, ఢిల్లీ రావాల్సి ఉంటుంది. మిమ్మల్ని అరెస్ట్ చేసే అవకాశమూ ఉందని హడలగొట్టారు.

మేము చెబుతుంటే మీకు ఆషామాషీగా ఉందను కుంటాకదా, లైట్ తీసుకుంటే మీరే ఇబ్బంది పడ తారు. మేం చెప్పేది మీరు నమ్మడం లేదనుకుంటా. అయితే ఇదిగో చూడండి అంటూ ఓ పోలీస్‌స్టేషన్ నుంచి ఆయనకు వీడియో కాల్ చేశారు. ఆ వీడియో కాల్‌లో ఇన్ఫోసిస్ ఉద్యోగికి ఖాకీ దుస్తుల్లో ఉన్న పోలీసులు కనిపించారు. వారంతా తమ ఐడి కార్డులు, కంప్లెయింట్ కాపీని చూపించారు. మీరు అరెస్ట్ కావద్దంటే మేం చెప్పినంత నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్ద సంఖ్యలో బ్యాంక్ ఖాతాల వివరాలు పంపించారు. దీంతో బాధితుడు నవం బర్ 21 నుంచి 23 తేదీల మధ్య ఆ ఖాతాలకు డబ్బును పంపించాడు. ఆ తర్వాత గానీ తాను మోసపోయానని ఆ పోలీస్‌స్టేషన్ అంతా సెట్టింగ్ అని, ఐడి కార్డులు, కంప్లెయింట్ కాపీ ఫేక్ అని ఇన్ఫోసిస్ ఉద్యోగికి తెలియలేదు. దీంతో నవంబర్ 25. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఐటి యాక్ట్, ఐపిసి సెక్షన్లు 419, 420 కింద సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.3 కోట్లకు పైగా మొత్తం కావడంతో కేసును సిఐడికి ట్రాన్స్ ఫర్ చేయాలని నిర్ణయించారు. బాధితుడు ఏయే ఖాతాలకయితే నగదు పంపించాడో ఆ ఖాతాలను ఫ్రీజ్ చేసేందుకు బ్యాంకు అధికారుల సాయం కోరు తున్నారు. మీకుకూడా ఇలాంటి కాల్స్‌వస్తే స్పందిం చవద్దని అధికారులు ప్రజలను కోరుతున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచి స్తున్నారు. ఇన్ఫోసిస్‌లో పెద్ద స్థాయిలో ఉన్న ఉద్యో గినే బురిడీ కొట్టించారంటే ఈ కేటుగాళ్ల మామూలోళ్లు కాదు మరి.

# చిరంజీవి ఆరోగ్యబీమాను దేశవ్యాప్తంగా అమలుచేస్తాం
## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



**వాయనాడు, నవంబరు 30:** రాజస్థాన్‌లోని తమ పార్టీప్రభుత్వం ప్రవేశపెట్టిన చిరంజీవి ఆరోగ్య పథకానికి మంచి గుర్తింపు లభించిందని, నిరుపేద లకు అత్యంత విలువైన వైద్యసౌకర్యాలు అందా యని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా చిరంజీవి ఆరోగ్యపథకం అమలు చేస్తామని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇదేవిధమైన అనేక పథకాలనుకూడా అధికారంలోనికి వచ్చినవెంటనే అమలుకు తెసానతమన్నారు. సుల్తాన్ బాథేరిలోని ఒకప్రైవేటు ఆసుపత్రిని కొత్తబ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడిన రాహుల్ గాంధీ ఈసందర్భంగా మాట్లాడుతూ చిరంజీవి ఆరోగ్యపథకంవల్ల నిరుపేదలు విలువైన సేవలు పొందుతున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్యవ్యవస్థను ప్రక్షాళన చేయా ల్సిన అవసరం ఉందన్నారు. కారుచౌక ధరలకే ఖరీదైన వైద్యం నిరుపేదలకు అందేటట్లు జాతీయ స్థాయిలో ఒక పథకం అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

రాజస్థాన్‌లో తాము ఇదే తరహా కృషి చేసామని, మంచి ఫలితాలు వచ్చాయన్నారు. 2024లో మేం అధికారంలోకి వస్తే ఇలాంటి అన్ని పథకాలను దేశవ్యాప్తంగా అమలుచేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాజస్థాన్‌లో అమలుచేసిన చిరంజీవి హెల్త్ ఇన్సూరెన్స్ స్కీంను ప్రశంసించింది. దేశం మొత్తానికి ఈ పథకం ఒక మోడల్‌గా పని చేస్తుందని వెల్లడించింది.

మెడికల్ కవరేజిని 50 లక్షలవరకూ పెంచడంతో పాటు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు విలువైన వైద్యం లభించేందుకు తోడ్పడిందని అన్నారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ రాజస్థాన్ ప్రజలు ఈసమగ్ర కవరేజిపట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. వివిద వైద్యవిధానాల్లో ఉచిత చికిత్సలను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వీటిలో కిడ్నీ, కాలేయమార్పిడి వంటివి కూడా ఉన్నాయని, కేన్సర్; గుండసంబంధిత వ్యాధుఏలకు కూడా చికిత్సలు, శస్త్రచికిత్స, డయాలసిస్, డెంటల్ ఇంప్లాంట్స్ వంటి వాటిని కూడా రకల్పిస్తున్నారని అందువల్లనే ఈ చిరంజీవి ఆరోగ్యపథకం ఎంతో మేలుచేస్తోందని అన్నారు.

దేశ ఆరోగ్యరంగంలో చిరంజీవి ఆరోగ్యబీమా దేశవ్యాప్త అమలుకు ఏకైక ఉతనంతమ పథకం అని రాజస్థాన్‌లో తాముమళ్లీ అధికారంలోకి వస్తే ఈ బీమా కవరేజిని 50 లక్షలకు పెంచుతా మని, అదేమొత్తం దేశవ్యాప్తంగా అమలుకు తెస్తా మన్నారు.

# ఖమ్మం జిల్లాలో గెలుపు, ఓటములపై భారీగా బెట్టింగ్‌లు

- ఉత్కంఠ రేపుతున్న ఫలితాలు
- జిల్లాలో 73.77 శాతం పోలింగ్ నమోదు
- భారీగా మోహరించిన పోలీసు బలగాలు
- ఎన్నికల సరళిని సమీక్షించిన కలెక్టర్, సిపి

**ఖమ్మం, నవంబరు 30, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల వ్యాప్తంగా గురు



ఖమ్మం జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన మహిళలు

వారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. చిన్నపాటి చెదురు, ముదురు ఘటనలు మినహా, పోలింగ్ ప్రశాతంగా ముగియడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఉదయం 7. గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5. గంటలకు ఎన్నికలు ముగియగా, కొన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ముగిసే సమయానికి ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరి ఉండటంతో రాత్రి సమయం వరకు పోలింగ్ కొనసాగుతూనే ఉంది. సాయంత్రం 5. గంటలకు 73.77 శాతం పోలింగ్ నమోదు కాగా, ఎన్నికల సరళి మరింత పెరిగే అవకాశం ఉంది. 1456 పోలింగ్ స్టేషన్‌లలో అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 12 లక్షల 16 వేల 796 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జాబితాను అధికారులు రూపొందించారు. ఉదయం 9.గంటలకు 5 నియోజకవర్గాల వ్యాప్తంగా 10.68 శాతం పోలింగ్ నమోదు కాగా, ఉదయం 11 గంటలకు 26.03 శాతం, అదే విధంగా మధ్యాహ్నం 1.గంటకు 42.93 శాతానికి పెరిగింది.

మధ్యాహ్నం 3. గంటలకు 63.62 శాతానికి నమోదు కాగా, నిర్ణీత సమయం సాయంత్రం 5. గంటలకు 73. 77 శాతం ఓటింగ్ నమోదైంది. రాత్రి 8. గంటల వరకు కూడా కొన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరి ఉన్నారు. ప్రధానంగా ఈ ఎన్నికల ఫలితాలపై జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెట్టింగ్ రాయుళ్లు బెట్టింగ్‌లు కాస్తున్నారు. మాజి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ తరుపున మంత్రి అజయ్‌పై పోటీ చేస్తుండగా, ఈ స్థానం ఎవరు కైవశం చేసుకుంటారనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోర ఓ అభ్యర్థి ఓటుకు రూ. 2 వేలు చొప్పున పంపిణీ చేయగా, తన సమీప ప్రత్యర్థి ఓటుకు రూ. 3 వేలు చొప్పున పంపిణీ చేశారు. ఐనా కూడా గెలుపు పై ధీమా కోల్పోయి రఘునాథపాలెం మండల వ్యాప్తంగా ప్రతి ఓటరకు రూ. 5వేల చొప్పున పంపిణీ చేయడం విశేషం. డబ్బు పంపిణీ అంశం ఏ మేరకు ఫలిస్తుందో ఏమో కానీ ఇరువురు అభ్యర్థుల్లో మాత్రం నువ్వా, నేనా అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పాలేరులో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోటీ చేస్తుండగా, సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేంధర్‌రెడ్డిపై ఏ మేరకు మెజార్టీ సాధిస్తారో అన్న అంశంపై జోరుగా బెట్టింగ్ రాయులు పందాలు కాస్తున్నారు.

సీఎల్‌పీ నేత భట్టి విక్రమార్క మధిరలో మరో సారి విజయకేతనం ఎగరేవేసేందుకు ఎన్నికల బరిలో దిగగా, తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి డబ్బు పంపిణీ అంశంలో వెనుకబడి ఉన్నట్లు తను నమ్ముకున్న పార్టీ వారే నట్టేట ముంచి డబ్బులు అందజేయలేదని, ఎన్నికలకు ఒక్క రోజు ముందే కన్నీటి పర్యంతమైయ్యారు. దీంతో దాదాపు కాంగ్రెస్ అభ్యర్థి విజయం నల్లేరుపై నడకగానే ఉన్నట్లు తెలుస్తుంది. మిగిలిన నియోజకవర్గాలలో పోటీ నువ్వా, నేనా అన్నట్లుగా కొనసాగింది. మొత్తం మీద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 నియోజకవర్గాలు ఉండగా, ఎక్కువ మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకే చేరే అవకాశం ఉన్నట్లు ఎగ్జిట్ ఫోల్స్ సర్వేలు వెల్లడిస్తున్నాయి.

జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్‌ను అమలులో ఉంచారు. ఎన్నికలు ప్రారంభమైనప్పటి నుండి జిల్లా కల్టెర్ విపి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్‌లు నూతన కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుండి ఎన్నికల సరళిని సమీక్షించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భారీ పోలీస్ భద్రతను ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని చోట్ల పోలింగ్ బూత్ నెంబర్లు తెలియక ఓటర్లు ఆందోళనకు గురయ్యారు.

కొన్ని పార్టీలకు కార్యకర్తలు ఓటర్లను ప్రలోబ పెట్టేందుకు పోలింగ్‌బూత్ వద్ద హడావిడి చేశారు. కొందరు నాయుకులు పోలింగ్‌బూత్ వద్దనే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ తమ అభ్యర్థికి చెందిన గుర్తులను చూపించారు. కొన్ని చోట్ల ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు చిన్నపాటి గొడవలకు దిగారు. మొత్తం మీద జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈవిఎంలను భారీ బందోబస్తు నడుమ సిబ్బంది స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# లాసెట్ కౌన్సెలింగ్ మొదటి విడతలో 5,912 సీట్ల కేటాయింపు

## 6వ తేదీ వరకు కాలేజీల్లో చేరాలి: అడ్మిషన్ల కన్వీనర్ రమేష్‌బాబు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా లాసెట్‌లో 5912 సీట్ల కేటాయింపు చేసినట్టు లా సెట్ కౌన్సెలింగ్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను గత నెల 11న జారీ చేయగా దరఖాస్తులు అప్‌లోడ్ చేసుకోవడానికి 23 వరకు కల్పించారు. 3 సంవత్సరాల లా కోర్సుతో పాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. 24న అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటించారు. 25 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశ మిచ్చారు. 27న వెబ్‌ఆప్షన్ల ఎడిట్ సౌకర్యం కల్పించగా.. గురువారం సీట్ల కేటా యింపు చేశారు. సీటు పొందిన వారు డిసెంబర్ 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. మొత్తం 12,835 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 5912 మందికి సీట్ల కేటాయింపు చేశారు. డిసెంబర్ 4 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 4064 సీట్లు.. 5 సంవత్సరాల కోర్సులో 1903 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక పీజీ లాసెట్‌లో 927 సీట్లు అందబాటులో ఉండగా.. వాటిలో మూడు సంవత్స రాల కోర్సులో 3589 సీట్లను.. 5 సంవత్సరాల కోర్సులో 1579 సీట్లను.. ఎల్‌ఎల్‌ఎంలో 744 సీట్లను కేటాయించారు. మొత్తంగా 5912 సీట్లను మొదటి విడత సీట్ల కేటాయింపులో చేపట్టారు.

# బాలల దినోత్సవాల్లో దంత సంరక్షణపై అవగాహన



చిన్నారుల చేత కేక్ కట్ చేయిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, నవంబరు 30, ప్రభాతవార్త:** బాలల దినోత్సవాల్లో భాగంగా ఎంఎన్‌ఆర్ డెంటల్ కళాశాల సారథ్యంలో నిర్వహించిన వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. ఈ సందర్భంగా పలువురు దంతవైద్యులు నోటి సంరక్షణను అర్థం చేసుకోవడం, సమగ్రతను కాపాడుకోవడం అన్న అంశంపై అవగాహన సదస్సును వివిధ పాఠశాలల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వారి తల్లిదండ్రులకు నోటి ఆరోగ్యంపైన వారి తల్లిదండ్రులకు నోటి సంరక్షణపై అపోహలపై అవగాహన కల్పించారు.

బాలల దినోత్సవాల్లో భాగంగా సుమారు 1,279 మంది విద్యార్థులకు దంత పరీక్షలు అవసరమైన చికిత్సలు అందించారు. పిల్లలకు దంత పరిజ్ఞానాన్ని మెరుగుపరిచే డెంటల్ క్రాస్‌పజిల్స్, మైండ్ అండ్ బాడీ కోఆర్డినేషన్, ఆటలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, పెయింటింగ్, ఉపన్యాస పోటీలు కేజీ విద్యార్థుల నుంచి ఉన్నత పాఠశాల విద్యార్థుల వరకు నిర్వహించారు. పళ్లను శుభ్రపరచుకోవడానికి సరైన పద్ధతి, నోటి పరిశుభ్రత ప్రక్రియను వివరించారు. చిన్నారుల్లో పాలపళ్ల ప్రాధాన్యత, డెంటల్ అవల్షన్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నసీమూన్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్నేహిత, పిజి విద్యార్థులు, హౌస్‌సర్జన్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుస్తోందన్న రేవంత్ ప్రకటనతో శ్రేణుల్లో ఉత్సాహం

## మంత్రి పదవులపై అప్పుడే కాంగ్రెస్ నేతల ఆశలు

## ఎవరెవరికి వరిస్తాయో అంచనాలు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందని సంబరాలు చేసుకోవాలని టిపిసిసి చీఫ్, ఎన్నికల సారథి ఎ రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన తర్వాత రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. పదేళ్ల అధికారానికి దూరంగా ఉన్న పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. ఎగ్జిట్ పోల్ సర్వేలు కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటి స్థానాలు గెలవబోతోందని ప్రకటించడంతో వారిలో నమ్మకాన్ని పెంచాయి. డిసెంబర్ 3 న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఫలితాలు ఏ పార్టీకి అనుకూలంగా ఉంటాయో చెప్పలేం...కానీ.... గెలిచిపోయామన్న ధీమాతో పార్టీ నేతలు ఉన్నారు. అంతేకాదు...,ఎవరెవరిని మంత్రి పదవులు వరిస్తాయో కూడా లెక్కలు వేసి మరీ చెబుతున్నారు. ఒక్క సీఎం పదవి తప్ప జిల్లాల వారిగా ఎవరెవరికి మంత్రి పదవులు వస్తాయో గాంధీభవన్‌లో అంచనాలు వేసుకుంటున్నారు. మంత్రి పదవుల విషయంలో అన్ని ప్రాంతాలు, కులాలు, మతాలకు సమ ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు. దక్కుతాయనుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి. సీఎం రేసులో ఉన్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క తప్ప మిగతా ఎవరెవరికి మంత్రులుగా అవకాశాలు ఉంటాయో కాంగ్రెస్ వర్గాలు చెబుతున్న వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మెల్యేలుగా గెలిస్తే మంత్రులుగా మాజీ మంత్రులు డి శ్రీధర్ బాబు (మంథని), దామోదర రాజనరసింహ (ఆందోల్ ), కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ ), కొండా సురేఖ (వరంగల్ తూర్పు ), టి జీవన్ రెడ్డి (జగిత్యాల), మహ్మద్ అలీ షబ్బీర్ (నిజామాబాద్ అర్బన్ ), తుమ్మల నాగేశ్వరరావు ( ఖమ్మం) ,గడ్డం ప్రసాద్‌కుమార్ (వికారాబాద్ ), ఉత్తమ్‌కుమార్ రెడ్డి లేదా ఆయన సతీమణి పద్మావతి ( హుజూర్‌నగర్ ,కోదాడ ), జి వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), మధుయాష్కీ గౌడ్ ( ఎల్‌బి నగర్) , అంజన్‌కుమార్ యాదవ్ (ముషీరాబాద్ ), మైనంపల్లి హన్మంతరావు ( మల్కాజిగిరి ), ప్రేమ్ సాగర్ (మంచిర్యాల), ఎస్‌ఎ సంపత్‌కుమార్ (అలంపూర్) తదితరులు ఉంటారు.

# ఎన్టీపిసిలో 9,697 మిలియన్ యూనిట్ల విద్యుత్

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్టీపీసీ) రామగుండం ప్రాజెక్టులో గత నెలాఖరు వరకూ 9,697 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్‌ఎఫ్)లో 79.04 శాతం పూర్తి చేశారు. ఈ మేరకు ఒక ప్రకటనో ఎన్టీపీసీ అధికారులు వీటి వివరాలను వెల్లడించారు. మొత్తం 7 యూనిట్లలో 2010 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని 800 మెగావ్లా యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తికి నాలుగు రోజుల క్రితం అంతరాయం కలిగింది. బూడిద వెళ్లే మార్గంలో లీకేజీ కావడంతో సాంకేతిక లోపం తలెత్తినట్లు ఎన్టీపీసీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం లీకేజీకి సంబంధించిన రిపేర్ పనులు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# కమాండ్ కంట్రోల్ నుంచి ఎన్నికల సరళిని పరిశీలించిన అధికారులు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేక పోలీసు పరిశీలకుడుగా వున్న విశ్రాంత ఐపిఎస్ అధికారి దీపక్ మిశ్రా, ప్రత్యేక సాధారణ పరిశీలకుడుగా వున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి అజయ్ వి నాయక్‌లు పోలింగ్ రోజైన గురువారం నాడు బంజారా హిల్స్ లోని కమాండ్ కంట్రోల్‌ను సందర్శించారు.



బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఎన్నికల సరళిని పరిశీలించేందుకు వచ్చిన ఎన్నికల పరిశీలకులతో సిటీకొత్వాల్ సందీప్ శాండిల్య

ఈ సందర్భంగా వారికి సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా స్వాగతం పలికి కమాండ్ కంట్రోల్ ప్రత్యేకతను వివరించారు. దీంతో పాటు నగర వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో పోలింగ్ సరళిని ఇక్కడ వున్న ఆరు వేల సిసి కెమెరాల ద్వారా ఎలా గమనిస్తున్నదీ కూడా వివరించారు. ఈ సందర్భంగా ఇద్దరు పరిశీల కులు కొద్దిసేపు కమాండ్ కంట్రోల్‌లో గల సిసి కెమెరాలను పరిశీలించి ఇవి ఎలా పనిచేస్తాయనే దానిపై అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట సిటీ పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్‌తో పాటు కమాండ్ కంట్రోల్ ఎస్‌పిలు రాధేష్ మురళి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 4 వరకు జెఇఇ మెయిన్ దరఖాస్తు గడువు

- 6 నుంచి 8 వరకు ఎడిట్ అవకాశం
- జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మొదటి సెషన్
- ఫిబ్రవరి 2 నుంచి రెండో సెషన్‌కు దరఖాస్తులు
- ఏప్రిల్ 1 నుంచి 15 వరకు పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లోని ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 మొదటి సెషన్ దరఖాస్తుకు సంబంధించిన గడువును పెంచుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులను ఈ నెల 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపింది. వాస్తవంగా దరఖాస్తు గడువు నవంబర్ 30 వరకు ఉండగా.. దానిని కాస్త డిసెంబర్ 4వ తేది రాత్రి 9 గంటల వరకు.. ఫీజు చెల్లించడానికి రాత్రి 11.59 గంటల వరకు అవకాశం కల్పించారు.

దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులు తమ దరఖాస్తులో సవరణలు చేసుకోవడానికి ఈ నెల 6 నుంచి 8 వరకు అవకాశం కల్పించారు. మొదటి సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌కు సంబంధించిన అడ్మిట్ కార్డులను పరీక్షలకు మూడు రోజుల ముందు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించనున్నారు. మొదటి సెషన్ పరీక్షలు ముగిసిన అనంతరం ఫిబ్రవరి 12న ఫలితాలను విడుదల చేయనున్నారు.

జేఈఈ మెయిన్ పరీక్షలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున.. 13 భాషల్లో నిర్వహించనున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడిశా, పంజాబీ, తమిళ్, ఉర్దూ భాషల్లో పరీక్షలను నిర్వహించను న్నారు. ఇక జేఈఈ మెయిన్-2024 రెండో సెషన్‌కు సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 2 నుంచి మార్చి 2 వరకు స్వీకరించనున్నారు. ఇక రెండో సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఫలితాలను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నారు.

ఈసారి దేశవ్యాప్తంగా దాదాపు 8.50 లక్షల మంది దరఖాస్తు చేసే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 1.50 లక్షల మంది దరఖాస్తు చేసే అవకాశం ఉంటుందని జేఈఈ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రూ.45 వేల కోట్ల విలువైన లిథియం, కోబాల్ట్ బ్లాక్‌ల వేలం

## కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అత్యంత విలువైన మూలకాల్లో ఒకటిగా ఉన్న లిథియం, కోబాల్ట్, టైటానియం, కోబాల్ట్ మూలకాల వేలాన్ని కేంద్రం ప్రారంభించింది. ఇందులో తొలి విడతగా 20 బ్లాక్‌లను వేలం వేస్తున్నట్లు కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. వీటి విలువ 45 వేల కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. మొత్తం 100 బ్లాక్‌లను వేలం కోసం గుర్తించినట్లు చెప్పారు. వీటిలో తొలి విడతగా 20 బ్లాక్‌లను వేలం వేస్తున్నట్లు వివరించారు. కాగా ఈ 20 బ్లాక్‌లు ఉత్తరప్రదేశ్, గుజరాత్, జార్ఖండ్, బీహార్, తమిళనాడు, ఒడిశా, చత్తీస్‌ఘడ్, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాల్లో ఉన్నాయి. ఈ 20 బ్లాక్‌ల్లో 16కి కాంపోజిట్ లైసెన్సులు జారీ చేస్తారు. మిగిలిన నాలుగు బ్లాక్‌లకు లైసెన్సులు జారీ చేయబడతాయి. కాంపొజిట్ లైసెన్సుల కింద నిల్వల అన్వేషణ అనుమతించబడుతుంది. టెండర్ కోడ్ చేసిన వారిలో అత్యధిక రాయల్టీ రేట్ల ఆధారంగా బిడ్డర్లను కేంద్రం ఎంపిక చేయనుంది. టెండర్ల డాక్యుమెంట్ల విక్రయం ఈ నెల 29 నుండి ప్రారంభమైందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.

# కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 66.40 శాతం పోలింగ్

## అశ్వారావుపేటలో అత్యధికంగా 71.84 శాతం పోలింగ్

## కొత్తగూడెంలో అత్యల్పంగా 64.73 శాతం పోలింగ్

## 144 సెక్షన్ అమలు.. స్ట్రాంగ్‌రూమ్‌కు చేరిన ఇవిఎంలు

**కొత్తగూడెం, నవంబరు 30, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. ముందు మందకొడిగా సాగిన ఓటింగ్ ప్రక్రియ తర్వాత జోరందుకుంది. ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వందశాతం ఓటింగ్ జరిగేలా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ జిల్లాలో కేవలం 66.40 శాతం ఓటింగ్ నమోదు అయింది. ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, అధికారులు అవగాహన సదస్సులు, పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినా కానీ ఓటర్లు చాలా మంది ఓటు హక్కును వేసేందుకు ముందుకు రాలేదు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండటంతో, మావోయిస్టు ప్రభావితం ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్‌కు సమయం కేటాయించడంతో చాలా వరకు ప్రజలు ఈ విషయం తెలియక తమ ఓటుహక్కును వినియోగించుకోలేకపోయి ఉంటారని పలువురు చెప్పుకుంటున్నారు.

అయితే కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో కొద్దిసేపు ఓటింగ్‌కు అంతరాయం కలిగింది. వెంటనే టెక్నీషియన్లు రంగంలోకి దిగి వాటిని సరిచేశారు. మరికొన్ని ప్రాంతాల్లో ఓటర్లు తమ డిమాండ్లు పరిష్కరించలేదంటూ ఓటింగ్‌ను బహిష్కరించడంతో అధికారులు వెళ్లి వారిని సముదాయించి బుజ్జగించి వారి డిమాండ్లను నేరవేరుస్తామని హామీలు ఇవ్వడంతో ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగింది. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు, ఆయా పంచాయతీల అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో దివ్యాంగ, వృద్ధులైన ఓటర్లు ఇబ్బందులు పడకుండా ఉండేలా వీల్‌చైర్లు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే అశ్వారావుపేట నియోజకవర్గంలో అత్యధికంగా 71.84 శాతం పోలింగ్ నమోదు కాగా కొత్తగూడెం నియోజకవర్గంలో అత్యల్పంగా 64.73 శాతం పోలింగ్ నమోదైంది.

ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ సమయం ముగిసే సాయంత్రం 4 గంటల వరకు ఉండగా, ఆ సమయం వరకు పోలింగ్ కేంద్రంలో ఉన్న వారిని ఓటింగ్ వేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 66.40 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

### స్ట్రాంగ్‌రూమ్‌కు చేరిన ఇవిఎంలు

పోలింగ్ ప్రక్రియ మ ముగిసిన తర్వాత ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది ఈవీఎంలు, వీవీప్యాట్‌లతో పాటు పోలింగ్ సామాగ్రిని సురక్షితంగా అందించారు. రిసెప్షన్ కేంద్రాలకు చేరుకున్న ఈవీఎంలను అన్నింటిని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.

గురువారం రాత్రి అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీకి చేరిన ఈవీఎంలను అధికారులు లెక్కచూసుకొని అన్ని వచ్చాయా లేదా అని పరిశీలించుకున్నారు. సీసీటీవీలు ఏర్పాటు ద్వారా భద్రత మధ్య వాటిని భద్రపర్చారు. అపరిచిత వ్యక్తులను పరిసరాల్లో అనుమతించ కుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహి స్తున్నారు. డిసెంబర్ 3వ తేదీ ఆదివారం నాడు ఓట్ల లెక్కింపు జరగనుంది.

### అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్న ఎస్పీ

పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ వినీత్ నేతృత్వంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారు, గొడవలకు కారణమైన వారిని పిలిపించి ముందుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను పటిష్టంగా అమలు చేశారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే అలాంటి వారిని వెంటనే పోలీసులు సముదాయించి పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలగకుండా చూశారు. అతి సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల వద్ద మరింత బందోబస్తును పటిష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ప్రతీ గంటకు ఒకసారి పోలింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుందో ఎస్పీ ఆరా తీశారు. ఏది ఏమైనా జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది.



ఓటు హక్కును వినియోగించుకున్న పువ్వాడ అజయ్‌కుమార్ కుటుంబసభ్యులు

### వందశాతం పోలింగ్ ఎందుకు జరగలేదు?

ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం... ఓటుకు ఉన్న విలువ అంతా ఇంతా కాదు... కేవలం ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వాలే తారుమారు అయ్యే పరిస్థితులు. అయితే అలాంటి ఓటు వజ్రాయుధం ప్రజల చేతుల్లో ఉండటంతో ఆయా పార్టీల నాయకులు, ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులంతా వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారాలు ముమ్మరం చేశారు. అయినా ఓటర్లు ఎందుకో తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు సంకుచించినట్లు అవగతమవుతోంది.

జిల్లా వ్యాప్తంగా పరిశీలన చేస్తే కొత్తగూడెంలో అత్యల్పంగా కేవలం 64 శాతం మాత్రం పోలింగ్ నమోదైంది. అంటే 36 శాతం మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోలేదు. అంటే గతంలో ఉన్న నాయకులు, పాలన నచ్చలేదా.. లేదా ఈసారి ఎన్నికల్లో తాము అనుకున్న వారు పోటీ చేయలేదా... లేదా ఈసారి బరిలో ఉన్న వారు ఎవరూ అర్హులు కారని భావించి ఓటుహక్కును వినియోగించుకోలేదా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాము అధికారంలోకి వస్తే గ్యారెంటీ పథకాలని కొందరు, తమను మళ్లీ గెలిపిస్తే అన్నింటి ధరలు తగ్గించి ప్రతీ ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని మరొకరు... నేను స్థానికుడిని నాకు అవకాశం ఇవ్వండి అంటూ కొందరు... ఈసారి కొత్తవారికి అవకాశం కల్పించండి అంటూ ఇంకొందరు... నా హయాంలోనే అభివృద్ధి జరిగిందని పాతవారు... ఇలా ఎవరికి వారు ప్రచారం చేసుకున్నా కానీ కొత్తగూడెం ఓటర్లు ఎందుకో ఓటింగ్‌లో పాల్గొనలేదు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినా కానీ అధికారులు ఆశించిన స్థాయిలో పోలింగ్ నమోదు కాకపోవడంతో అధికారులు కొంత నిరాశ చెందుతున్నారు.

# సమ్మర్‌కు విద్యుత్ అలర్ట్

## ఏప్రిల్‌లో 256 గిగావాట్ల డిమాండ్ అంచనా

## 10 శాతం పెరగనున్న గరిష్ట వినియోగం

## రాష్ట్రాలను అప్రమత్తం చేసిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త :** వచ్చే వేసవి కాలంలో విద్యుత్ ఉత్పత్తి, డిమాండ్ పట్ల రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) హెచ్చరించింది. జాగ్రత్తగా ఉండకపోయినట్లయితే విద్యుత్ సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ మేరకు ఎలక్ట్రిసిటీ అథారిటీ తాజాగా రాష్ట్రాలకు ముందస్తు జాగ్రత్తలు సూచించింది. సిఇఎ రూపొందించిన నివేదిక ప్రకారం 2024 ఏప్రిల్ నెలలో విద్యుత్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. గత ఏప్రిల్ నెల కన్నా 10 శాతం అధికంగా డిమాండ్ నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో వచ్చే ఏప్రిల్ నెలలో దేశ వ్యాప్తంగా 256 గిగావాట్ల నుండి మే నెలలో 260 గిగావాట్ల వరకూ విద్యుత్ డిమాండ్ పెరగవచ్చుని అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 241 గిగావాట్లు విద్యుత్ వినియోగం జరిగిందని నివేదికలో పేర్కొంది. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 210 గిగావాట్ల థర్మల్ పవర్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. ఇందుకు అనుగుణంగా బొగ్గు నిల్వలను అందుబాటులో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. కరోనా నిబంధనలు సడలించిన తర్వాత ఈ సంవత్సరం వేసవిలో విద్యుత్ రంగం నుండి బొగ్గు డిమాండ్ భారీగా ఏర్పడింది. దేశం పునరుత్పాదక వనరులకు కట్టుబడి ఉన్నప్పటికీ ఇంధన భద్రత ప్రధాన ఆందోళనగా భావిస్తోంది. ఇదే సమయంలో దేశంలోని థర్మల్ పవర్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతోందని లెక్కకట్టింది. బొగ్గు తదితర సమస్యల నేపథ్యంలో పునరుత్పాదక వనరులపై దృష్టిసారిస్తూ థర్మల్ పవర్ ప్రాజెక్టుల కెపాసిటీని దశల వారీగా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు నివేదికలో తెలియచేసింది. మొత్తం బొగ్గు ఆధారిత విద్యుత్ సామర్థ్యం పెరిగినప్పటికీ మొత్తం ఉత్పత్తిలో దాని వాటా ఇప్పుడు 75 శాతం నుండి 50 శాతం తగ్గుతుండడం పునరుత్పాదక వనరులతో సాధ్యమైందని భావిస్తోంది. స్థాపిత సామర్థ్యం పరంగా ఇది 30 నుండి 35 శాతానికి తగ్గిపోతుందని నివేదికలోని అంచనాలు తెలియచేస్తున్నాయి. మరోపక్క లాజిస్టిక్స్, ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గు గని పిట్‌హెడ్‌ల వద్ద మొత్తం 30 గిగావాట్లా సామర్థ్యం కలిగిన ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది.

సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కలిపి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన మరియు, 536 గిగావాట్ల ప్రసార సామర్థ్యం కోసం ఒక ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించింది. మరోపక్క వచ్చే వేసవి కాలంలో విద్యుత్ సంక్షోభం తలెత్త కుండా పీక్ డిమాండ్‌ను అధికమించేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం మిగులు విద్యుత్ వినియోగాన్ని సులభతరం చేసేందుకు పశ్చిమ (డబ్ల్యుఎల్), తూర్పు (ఇఆర్) ప్రాంతాల్లో పోర్టల్ పనిచేస్తోంది. దీన్ని రానున్న వేసవి కాలానికి దేశ వ్యాప్తంగా విస్తరించేందుకు జాతీయ స్థాయి వినియోగ యంత్రాంగంతో పాటు, పోర్టల్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది. తద్వారా ఏదైనా రాష్ట్రానికి సంబంధించిన విద్యుత్ పంపిణీ సంస్థలు వేసవిలో ఎదురయ్యే విద్యుత్ సంక్షోభాన్ని అధికమించేందుకు సెంట్రల్ సెక్టార్ జనరేటింగ్ స్టేషన్ల (సిజిఎస్) నుండి మిగులు విద్యుత్‌ను ఉపయోగించుకునే అవకాశం కలుగుతుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

వేసవిలో వివిధ రాష్ట్రాల్లో ఎదురయ్యే విద్యుత్ సంక్షోభం నుండి వాటిని గట్టెక్కించేందుకు ప్రత్యేక చర్యలను చేపడుతోంది. పలు రాష్ట్రాల్లో మిగులు ఉత్పత్తి సామర్థ్యాన్ని లోటు రాష్ట్రాలకు అందించేలా చేసేందుకు ఒక ప్రత్యేకమైన యంత్రాగాన్ని రూపొందించడంపై ఇప్పటికే నేషనల్ పవర్ కమిటీ చర్చించింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) చైర్‌పర్సన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ, రాష్ట్రాలు, విద్యుత్ పంపిణీ సంస్థలు, స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్‌లు (ఎస్ఎల్‌డిసి), విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు (జెన్‌కో) మిగులు ఉత్పత్తి సామర్థ్యాన్ని జాతీయ స్థాయి కార్యాచరణ ముసాయిదా ప్రతిపాదనపై కూడా చర్చలు జరిపింది.



గురువారం నిర్వహించిన పోలింగ్ తర్వాత ఇవిఎంలను స్ట్రాంగ్‌రూమ్‌కు తరలిస్తున్న అధికారులు

# రైతులను ముంచిన నకిలీ ఆలూ విత్తనాలు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త :** నకిలీ ఆలు విత్తనాలు రైతులను నిండాముంచాయి. స్వల్పకాలిక పంట, నీటి తడులు అంతగా అవసరం ఉండకపోవడంతో తెలంగాణలోని పలు ప్రాంతాల రైతులు ఆలుగడ్డను సాగు చేసేందుకు మొగ్గుచూపారు. ఇందులో భాగంగా మెదక్ తదితర జిల్లాల్లో పలువురు రైతులు ఆలుగడ్డను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు అక్రమార్జనపరులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం పరిధిలోని పలువురు ఆలుగడ్డ సాగు చేస్తున్న రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయారు. విత్తనాలు వేసి నెలలు గడుస్తున్నా ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు అయితే ఆలుగడ్డ విత్తనాలతో ప్రయోజనం కనిపించక ఆ భూములను దున్నివేశారు. ఆలుగడ్డ విత్తనాలు వేయడానికి ఎకరానికి సుమారు 35 వేల రూపాయల వరకూ ఖర్చు పెట్టిన రైతుల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా తయారైంది. దీంతో నకిలీ విత్తనాలపై పట్టించుకునే దిక్కులేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.



చింతమడకలో ఓటు వేయడానికి వస్తున్న వృద్ధ దంపతులు

# అందరి కళ్లూ కొల్లాపూర్‌పైనే..

## బర్రెలక్కకు వచ్చే ఓట్లు 10 వేలు పైనే

## ఎగ్జిట్ పోల్స్ అంచనా

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** నిరుద్యోగుల తరపున నామినేషన్ వేసిన కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి శిరీష అలియాస్ బర్రెలక్కకు వచ్చే ఓట్లపై రాష్ట్రం ఎదురు చూస్తోంది. సాధారణ నిరుద్యోగిగా నామినేషన్ వేసిన బర్రెలక్క తన ప్రసంగాల ద్వారా, తన లక్ష్యం ద్వారా ఒక్కసారిగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. శిరీష లక్ష్యాన్ని గుర్తించి ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఆమె విజయం కోసం ప్రచారం చేశారు. సీబిఐ మాజీ జేడి లక్ష్మీనారాయణ సైతం ప్రచారంలో పాల్గొన్నారు. ఆమెకు వచ్చే ఓట్లను సైతం ఎగ్జిట్ పోల్స వేశాయి. శిరీషకు దాదాపు 10 వేల ఓట్లు రావచ్చని కొన్ని సంస్థలు ప్రకటించాయి. ఆమెకు ఎన్ని ఓట్లు వచ్చినప్పటికీ , సామాన్యులు సైతం ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆమె మార్గ నిర్దేశ్యం చేశారని ప్రశంసిస్తున్నారు.

# సైబర్ సెక్యూరిటీ పటిష్టం చేయాలి

## జోనల్ నోడల్ అధికారుల నియామకం

## బ్యాంకులకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాలు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా సైబర్ నేరాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జోనల్ నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులను ఆదేశించింది. సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయడానికి ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్‌కు సహకారం అందించాలని కోరింది. పని చేయని బ్యాంకు ఖాతాల నుండి చేసే విత్ డ్రాయెల్స్‌కు సంబంధించి కఠినమైన నియంత్రణ ఉండలని స్పష్టం చేసింది. పెరుగుతున్న సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపుల మోసాలపై సమీక్షించేందుకు సీనియర్ బ్యాంక్ అధికారులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, పేమెంట్ అగ్రిగేటర్లతో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సమావేశాన్ని నిర్వహించింది. ఏజెన్సీల మధ్య సమాచార మార్పిడిని పెంచాలని ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి వివేక్ జోషి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలతో సమన్వయం చేయడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పేరుతో నోడల్ ఏజెనెన్సీ ఏర్పాటు చేసిందని వివరించారు. దీని ద్వారా ఈ ఏడాది 600 కోట్ల రూపాయల విలువైన అనుమానాదాస్పద లావాదేవీలను బ్లాక్ చేయడం జరిగిందని తెలిపారు. కాగా సైబర్ క్రైమ్ రిపోర్టులపై స్పందించే సమయాన్ని బ్యాంకులు తగ్గించుకోవాలని సూచించారు. తద్వారా గోల్డెన్ పీరియడ్ లోపు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ గోల్డెన్ పీరియడ్ సాధారణంగా హెల్ప్‌లైన్ నంబరు 1930 ద్వారా సైబర్ నేరంపై ఫిర్యాదు చేసిన 30 నిముషాల తర్వాత ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతీ రాష్ట్రంలోని ప్రతీ జోన్‌కు ఒక నోడల్ అధికారిని నియమించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# ఓట్లతో పోటెత్తిన పల్లెలు

## అత్యధికంగా మెదక్ జిల్లాలో 82 శాతం పోలింగ్

## అత్యల్పంగా హైదరాబాద్‌లో 41 శాతం పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 30:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోలాహలం సందడిగా సాగింది. ప్రజాస్వామ్యంలో కీలకమైన ఓటు హక్కును వినియోగించుకు నేందుకు పెద్ద సంఖ్యలో గ్రామీణ ఓటర్లు ఆసక్తి చూపారు. ఓటు చైతన్యంలో ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగించుకుంటున్నారు. ఒకే విడతలో 119 నియోజకవర్గాలకుగానూ ఉదయానే ప్రారంభమైన ఓటింగ్... తొలుత మందకోడీగా సాగినప్పటికీ మధ్యాహ్నం సమయంలో అనుహ్యాంగా అత్యధిక స్థాయికి చేరుకుంది. సాయంత్రం 5 గంటల వరకు సుమారు 63.94శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అత్యధికంగా మెదక్ జిల్లాలో 82.00శాతం, అత్యల్పంగా హైదరాబాద్‌లో 41.00 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఉన్నవారిని ఓటు వేసేందుకు అనుమతించారు. దీంతో పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. దీంతో పోలింగ్ శాతం పోరిగే అవకాశం ఉంది. పట్లణాలకు ధీటుగా పల్లెల్లో పోలింగ్ వెల్లువెత్తింది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు పోటెత్తడంతో అత్యధిక ఓటింగ్ శాతం నమోదవ్వటంతో పోలింగ్ కేంద్రాలు వద్ద ఓటర్లు బారులు తీరారు. పట్టణాల నుంచి పల్లెలకు చేరుకున్న గ్రామీణ ఓటర్లతో ఉన్నట్లుండి పోలింగ్ కేంద్రాలు కిటకిటలాడాయి. ఓవైపు రాష్ట్రం నుంచి వలస వెళ్లిన ఓటర్లు రాక... మరోవైపు కెరటంలా వెలిసిన యువ ఓటర్లతో ఓటింగ్ ఊపందుకుందని చెప్పవచ్చు. ఇవన్నీ ఒక ఎత్తయితే... అత్యధిక వయస్సులు,దివ్యాంగులు సైతం ఉల్లాసంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా పలు పల్లెలో ఓటర్ల రద్దీతో పోలింగ్ కేంద్రాలు, పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ క్రమంలోనే పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గానికి చెందిన 96 యేళ్ల దేవెళ్ల రత్నమ్మ తన ఓటును వేసి ఓటర్లకు ఆదర్శంగా నిలిచారు. కామారెడ్డి జిల్లా బిర్కూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో 102 ఏళ్ల కస్తూరమ్మ ఓట హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఎన్నికలలో క్రమం తప్పకుండా తాను ఓటు హక్కు వినియోగించుకున్నానని తెలిపారు. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి ఒక్కరూ నచ్చిన నాయకుల్ని ఎన్నుకోవాలని సూచించారు. జగిత్యాల గ్రామీణ మండలం పొలాసలో 105 ఏళ్ల రుక్కమ్మ... ఓటు వేశారు. కుటుంబ సభ్యులు ఆమెను వీల్‌చైర్‌లో తీసుకువచ్చి ఓటు వేయించారు. 105 ఏళ్ల వయస్సులో ప్రజాస్వామ్యం కోసం ఓటు వేయటం ఆనందంగా ఉందని రుక్మమ్మ అన్నారు. అత్యంత బలమైన ఆయుధం ఓటని, మంచి పాలన కావాలంటే జీవించి ఉన్నంతకాలం వినియోగిస్తూనే ఉండాలని పలువురు వృద్ధురాలు చాటిచెప్పారు. ఓటేయడానికి వయసు,అనారోగ్యం వంటివేవి అందుకు అడ్డురాదని నిరిపించారు. కాగా, 2014 ఎన్నికలో 63శాతం పోలింగ్ కాగా, 2018 ఎన్నికలో 73శాతం పోలింగ్ జరిగింది.

సాయంత్రం 5 గంటల వరకు జిల్లాల వారీగా పోలింగ్

ఆదిలాబాద్- 73.58శాతం, భద్రాద్రి- 66.37శాతం, హనుమకొండ-62.46శాతం, హైదరా బాద్-41శాతం, జగిత్యాల- 74,87 శాతం, జనగామ-80.23శాతం, భూపాల పల్లి-76.10శాతం, గద్వాల-73,60శాతం, కామారెడ్డి-71శాతం, కరీంనగర్-69.22శాతం, ఖమ్మ-73,77శాతం, కుమురంభీం- 71.63 శాతం, మహబూబాబాద్- 77.50శాతం, మహబూబ్ నగర్-73.70శాతం, మంచిర్యాల-70.71శాతం, మెదక్-82 శాతం, మేడ్చల్ మల్కాజిగిరి-49.25శాతం, ములుగు- 75.02శాతం, నాగర్‌కర్నూల్-70.83శాతం, నల్లగొండ-75.72శాతం, నారాయణ పేట- 67.70శాతం, నిర్మల్-71.47శాతం, నిజామా బాద్-68.30శాతం, పెద్దపల్లి-69.83 శాతం, రాజన్న సిరిసిల్ల-71.87శాతం, రంగారెడ్డి- 53.03 శాతం, సంగారెడ్డి-73.83శాతం, సిద్దిపేట-77.19 శాతం, సూర్యపేట- 74.88 శాతం, వికా రాబాద్-69.79శాతం, వనపర్తి- 72.60 శాతం, వరంగల్-73.04శాతం, యాదాద్రి భువనగిరి-78.31శాతం పోలింగ్ నమోదైంది.



# ఫైబర్ నెట్ కేసు : బాబు ముందస్తు బెయిలుపై

# ‘సుప్రీం’ విచారణ 12కు వాయిదా

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిసి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిల ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణ డిసెంబరు 12వ తేదికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పిటిషన్‌ను విచారిస్తామని, అంతవరకు చంద్రబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి గత నెల 13,17,20 తేదిల్లోను,నవంబరు 9 తేదిల్లో ఇదే పిటిసన్ సుప్రీం కోర్టు ధర్మాసనం ముందుకు వచ్చింది. అయితే ఈకేసు విచారణకు సంబంధించి నిర్ణయం చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో క్వాష్ పిటషన్ దాఖలు చేసి ఉన్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వు చేసి ఉంచింది, ఈ తీర్పు వెలువడిన తరువాత ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు ఇచ్చిన సాధారణ బెయిల్ రద్దు అంశంపై సుప్రీం కోర్టు విచారణను డిసెంబర్8కి వాయిదా వేసింది. ఈ లోపుగా కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును ఎపి సీఐడీ ఆశ్రయించింది. అయితే చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం చంద్రబాబు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు అంశాన్ని వచ్చే నెల 8న వరకు స్కిల్‌స్కామ్ కేసులో ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది. అయితే ర్యాలీలు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశం క్వాష్ పిటిషన్ పెండింగ్‌లో ఉండటం, దీనితోనే ఫైబర్‌నెట్ కేసును కలిపి చూడాలని చంద్రబాబు న్యాయవాదులు వాదించిన పరిస్థితుల్లో సుప్రీం కోర్టు ధర్మాసనం ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబర్12కి వాయిదా వేసినట్లు సమాచారం. ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబరు 6కి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. ఇసుకకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారన్న అబియోగాలు ఎదుర్కొంటున్న కేసులో చంద్రబాబు హైకోర్టులో విపక్షనేత చంద్ర బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారించింది. ఏజీ శ్రీరామ్ అభ్యర్థన మేరకు బెయిల్ విచారణను డిసెంబరు 6వ తేదికి హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# తడలో భారీ వర్షం

## పొంగుతున్న పంట కాలువలు

## జాతీయ రహదారిపైకి నీళ్లు

**తడ, నవంబరు 30 ప్రభాతవార్త:** తమిళనాడులో గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ మీద ప్రభావం చూపాయి. గత రెండు రోజులుగా అధిక వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా మండలంలోని పల్లపు ప్రాంతాల్లో జలమయం అయ్యాయి. పంట కాలువలకు వరదనీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పులికాట్ సరస్సు సముద్రంలా నీటి నురగలను సంతరించుకుంది. దీనితో జాలర్లంతా వేట మానుకొని కుప్పాలలోనే ఉంటున్నారు. పులి కాట్ సరస్సు మధ్యలో ఉన్న ఇరకం, వేనాడు దీవులు తుపాను భయంతో అల్లాడుతున్నాయి. తడలో జాతీయ రహదారిపై నీళ్లు ప్రవహిం చాయి. రెవెన్యూ, పోలీసు అధికారులు వాహ నాల రాకపోకలను క్రమబద్ధీకరించడానికి నడుంకట్టారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సహాయ చర్యలు చేపడుతు న్నారు. ఇదిలావుంటే తడ మండలంలో ఆల స్యంగా వరినాట్లు వేసుకున్న రైతులకు ఈ వర్షం కన్నీళ్లు తెప్పించింది. ఇప్పుడిప్పుడే మందులు వేసుకుంటున్న రైతులు కుండపోత వర్షంతో అవికొట్టుకుపోవడంతో దిగాలు పడ్డారు. పైగా పాముల కాలువ సమీపంలో, కాళంగినది ఒడ్డున నెర్రికాలువ ఆయకట్టు దారులైన తీరప్రాంత గ్రామాల రైతులు పంట పూర్తిగా మునిగిపోవడంతో తీవ్రంగా నష్టపోయి నట్లు చెప్పారు.



గురువారం హైదరాబాద్‌లో ఓటు వేసిన డిజిపి అంజనీకుమార్ దంపతులు










## శరవేగంగా 'గేమ్ చేంజర్' షూటింగ్




మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కు తున్న పొలిటికల్ యాక్షన్‌డ్రామా గేమ్ చేంజర్.. ఈ మూవీ షూటింగ్ మైసూర్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే.. ప్రస్తుతం ఈ సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. హీరో రామ్ చరణ్, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం ఓటు వేయటానికివచ్చారు.. తిరిగి డిసెంబర్ 1న షూటింగ్‌లో జాయిన్‌కానున్నారు.. ఈ కీలక షెడ్యూల్‌లోఎస్‌జె సూర్య, పృధ్వీ, నవీన్‌చంద్ర, అంజలి జయరామ్, సముద్రఖని పాల్గొన్నారు. డిసెంబర్ 3 వరకు ఈ షెడ్యూల్ జరగనుంది. మ్యూజికల్ సెన్సే షన్ థమన్ సంగీ తం అందిస్తున్నారు. కియారా అద్వానీ హీరో యిన్‌గా నటిస్తోంది.

## 'హాయ్ నాన్న' మరపురాని మూవీ: నాని


నాని ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్‌నాన్న.. వైర ఎంటర్‌టైన్ మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొం దింది.. ఈచిత్రంలో శౌర్యన్ దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబి కియారా ఖన్నా కీలకపాత్రలో నటించింది.. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ పాటలకు మంచి స్పందన వచ్చింది.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం డిసెంబర్ 7న విడుదల కానుంది.. వైజాగ్‌లో ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నాని మాట్లాడుతూ, స్టార్ నాని మాట్లాడుతూ, వైజాగ్‌తోతనకు ప్రత్యేక అనుబంధంఉందన్నారు. ఇక్కడి అమ్మాయిని పెళ్లి చేసుకున్నానని కాదని, నేనుచేసిన యాక్షన్ చిత్రాలు మిగిలిన ప్రాంతాలతోపోలిస్తే సీడెడ్‌లో బాగా ఆడాయన్నారు. ఈ డిసెంబర్ నెల కొత్త సంక్రాంతి అని నా ఫీలింగ్ అన్నారు. తెలియకుండానే ఇది సినిమా పండుగ నెల అయిపోయిందాన్నరు ఇకపై డిసెంబర్, జనవరి రెండు నెలలు సినిమాలకు సెలబ్రేట్ చేసుకోవాలన్నారు. హాయ్ నాన్న సినిమా మనస్సుల్లో నిలిచిపోతుందన్నారు. పూర్తినమ్మకంతో చెబుతు న్నానని అన్నారు విరాజ్, మహి, యష్ణ, జస్టిస్ ఈ టీం అంద



రూ కూడ మీ మనసులో ప్రత్యేకమైన స్థానం సంపాదించు కుం టున్నారన్నారు. హాయ్ నాన్న హాయిగా ఉండబోయే సినిమా అన్నారు. మా నిర్మాతలు మోహన్, విజయేందర్‌రెడ్డి గారు అద్భు తంగా ఈచిత్రాన్ని నిర్మించారన్నారు.. నిర్మాత డాక్టర్ విజయేం దర్‌రెడ్డి మాట్లాడుతూ, శౌర్యన్ చెప్పిన ఈ కథను నాని గారు సింగిల్ సిట్టింగ్‌లో ఓకేచేశారన్నారు. శౌర్య చెప్పిన విధంగానే అద్భుతంగా తీశారన్నారు... మా ఫ్యామిలీతోకలిసి సినిమా చూశా నని,నానిగారుప్రేమతో ఆనందంతోకన్నీళ్లు తెప్పించేశారని అన్నారు. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, ప్రియదర్శి, బేబి కియారా,, విరాజ్, రచయిత కాశీ, అనంత్ శ్రీరామ్ మాట్లాడారు.

## మరోసారి క్రేజీ జోడీ!?

మాస్ మహారాజా రవితేజ తాజాగా 'టైగర్‌నాగేశ్వరరావు'మూవీతో మంచి సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం యువ దర్శకుడు కారీనతక్ ఘట్టమనేనఇ దర్శకత్వంలో థ్రిల్లింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగిల్ చేస్తున్నారు. ఈమూవీని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా





జనవరి 13న విడుదల చేయనున్నారు. కాగా రవితేజ హరీశ్ శంకర్ దర్శకత్వంలో తనకొత్త చిత్రంగా చేయనున్నారని తెలిసిది. ఈ క్రేజీ ప్రాజెక్టును పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ గ్రాండ్‌లెవల్లో నిర్మించనుందని, ఇందులో రవితేజకు జోడీగా ఇలియానా నటించనున్నారనే టాక్ విన్పిస్తోంది. ఇందులో యాక్షన్‌తోపాటు ఎంటర్‌టైనర్ కూడ ఉంటుందని అంటున్నారు. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

## ఏప్రిల్‌లో 'ది గోట్ లైఫ్' రిలీజ్

మలయాళ స్టార్ హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటించిన కొత్త సినిమా ' ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ ఆల్ బలూషి తదితరులు ఇతరకీలకపాత్రల్లో నటించారు. బెన్యామిన్





రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొం దించా రు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజి యస్ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తోనిర్మించింది.. ఈసినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ గురువారం తెలి పారు. వచ్చేఏడాది ఏప్రిల్ 10న ఈచిత్రాన్ని పాన్‌ఇండియా స్థాయిలో మలయా ళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ చేయనున్నట్టు వెల్లడించారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుకునకంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను ది గోట్ లైఫ్‌లో చూపించబోతున్నారు. పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందు తున్న తొలి భారతీయ సినిమా ది గోట్ లైఫ్ కావటం విశేషం... వాస్తవ సంఘ టనల ఆధారంగా తెరకెక్కు తున్న చిత్రమిది.. సినిమా గురించి దర్శకుడు బ్లెస్సీ మాట్లాడారు. యూనివర్సల్ అప్పీల్ ఉన్న సబ్జెక్టు అన్నారు. ఈ కథను వీలైనంత సహజంగా చూపించడాన్ని ఒక సవాల్‌గా తీసుకున్నామన్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా చేసిన రచన అన్నారు. ఒక వ్యక్తి జీవితంలో జరిగిన అనూహ్య ఘటన లనుప్రేక్షకులకు వాస్తవిక అనుభూతిని కల్గించేలా తెరకెక్కించేప్రయత్నం చేశామ న్నారు.. సినిమాను పలు దేశాల్లోని లొకేషన్స్‌లో లార్జ్ స్కేల్‌లో రూపొందిం చామని తెలిపారు.. ఇలాంటి సినిమాను థియేటర్లలోనే చూడాలని, అపుడే ఆ అను భూతి కలుగుతుందన్నారు. ఏప్రిల్ 10న సినిమాను తీసుకొస్తున్నామని చెప్పారు.

## మరోసారి షేక్ చేసేలా సాంగ్



పాన్‌ఇండియా ఐకాన్ స్టార్ హీరో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్‌ఇండియా సీక్వెల్ మూవీ 'పుష్ప2'.. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ప్లానింగ్ ప్రకారం రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈచిత్రంలో చాలానే సర్‌ప్రైజ్ లు ప్లాన్ చేశారు మేకర్స్.. ఫస్ట్‌పార్ట్‌లో దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన పాటలు కానీ వాటికి బన్నీ వేసన హుక్ స్టెప్పులను ఏ స్థాయిలో రీచ్ సొంతం చేసుకున్నామో తెలిసిందే.. మరి ఈసాంగ్స్‌లో శ్రీవల్లి కూడ ఒకటి అయితే ఈ సాంగ్‌కు వర్క్ చేసిన ప్రముఖ కొరియోగ్రాపర్ జానీ మాస్టార్ మళ్లీ పార్ట్ 2లో కూడ ఓ సాంగ్



చేసినట్టుగా ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది. ఆయన రీసెంట్‌గా సుకుమార్‌ను కలవటంపై పోస్ట్ పెట్టిన జానీ మాస్టర్ లాస్ట్‌లో తమ సాంగ్ కోసం కూడ వెయిట్ చేయండి.. అంటూ కన్ఫర్మ్‌చేశారు. దీంతో పుష్ప2లో క్రేజీ సాంగ్ ఉందని తెలుస్తోంది.

## 'రౌడీ హీరో'తో కలిసి స్టెప్పులు

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలోనటిస్తున్న తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్.. ఇందులో నేషనల్‌క్రష్ రష్మికమందన్న అతిథి పాత్రలోకన్పించనున్నారు.. పరశురామ్ పట్ల దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈచిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల ఢిల్లీలోని నోయిడాలో చిత్రీకరించన డ్యాన్స్ సీక్వెన్స్‌లోవిజయ్ దేవరకొండ, మృణాల్‌ఠాకూర్‌లతో రష్మిక





చేరినట్టు తెలిసింది. ఆమె పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.. కాగా విడుదల కానున్న తన చిత్రం యానిమల్‌కు ప్రేక్షకుల స్పందన కోసంరష్మిక ఆసక్తిగా ఎదురు చూస్తోంది..




## 'జగజ్జీవన్‌రామ్' బయోపిక్

మాజీ ప్రధాని దివంగత బాబూ జగజ్జీవన్‌రామ్ బయోపిక్ రెండో షెడ్యూల్ గురువారం తెనాలిలోని రత్న ఫార్చ్యూన్ కల్యాణ్ మండపంలోస్టార్ట్ అయ్యింది. డాక్టర్ యశోధర పువ్వాడ క్లాప్ ఇవ్వగా వైకాపా నేత గడ్డేటి సురేంద్ర కెమెరా స్విచ్చాన్ చేశారు. లాల్ బహదూర్ శాస్త్రితోపాటు జగజ్జీవన్‌రామ్ పాత్ర ధారులు మాట్లాడుతున్న సన్నివేశాన్ని తొలిషాట్‌గా చిత్రీకరించారు.. జగజ్జీవన్ రామ్‌గా మిలటరీ ప్రసాద్, లాల్ బహ దూర్‌శాస్త్రి పాత్రలో ఉత్తర ప్రదేశ్‌కుచెందిన నటుడు అమీర్‌చౌదరి నటిస్తున్నారు. ఇంకా గాంధీజీ పాత్రలో కెఆం ్డిశెట్టి, ఆయన అను చరుల పాత్రలు




మనుగా పూజా కటారి, ఆబాగా సుశీల జొన్నల గడ్డ, దళిత నాయకుడిగా చదలవాడ హరిబాటు నటిస్తున్నట్టు దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.. రెండో షెడ్యూల్‌లో కీలకపాత్రలతో ముఖ్యసన్నివేశల చిత్రీకరణను హైదరాబాద్‌లో జరుపుతున్నట్టు తెలిపారు. జగజ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సంగ్రా మంలో గాంధీజీ తో రెండు పర్యాయాలు చెరసాలకు వెళ్లిన సన్నివేశాల చిత్రీకరణను తెనాలిలోనే ఇండోర్ చిత్రీకరిస్తున్నట్టు వెల్లడించారు. నిర్మాత ఆలూరి సుందర రామయ్య, ప్రొడక్షన్ కంట్రోలర్ అయినంపూడి రాజేష్, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటిటిలో 'గదర్ 2' తెలుగు వెర్షన్



బాలీవుడ్ సినిమా నుంచి వచ్చిన పలు భారీ హిట్ చిత్రాల్లో సన్నీడియోల్ హీరోగా అమీషా పటేల్ హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం గదర్ 2.. అనీల్ శర్మ దర్శకత్వం వహించారు. ఆల్ టైం రికార్డు గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది. ఇపుడు తెలుగు వెర్షన్ మరోస్ట్రీమింగ్‌యాప్‌లో వస్తున్నట్టు తెలిసింది.. దీన్ని ప్రముఖ ఆన్‌లైన్ బుకింగ్స్ యాప్ బుక్‌మై షోలో డిసెంబర్ 1నుంచి రాబోతోందని తెలిపారు.

## ఓవర్సీస్‌లో బుకింగ్స్ అపుడే..



బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం డంకీ.. అల్‌రెడీ ఈ ఏడాదిలో షారూక్ రెండు భారీహిట్స్ కొట్టి ఫుల్‌ఫామ్‌లో ఉన్నారు. దీంతో ఇపుడు షారూక్ నుంచి మూడో సినిమా వస్తుండటంతో అందరూ హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు.. కాగా షారూక్ సినిమాలకు ఓవర్సీస్ లో వసూళ్లు ఏస్థాయిలో ఉంటాయో పఠాన్, జవాన్ చిత్రాలు నిరూ పించిన సంగతి తెలిసిందే. ఇపుడు డంకీ ఓవర్సీస్ బుకింగ్స్‌ను ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేసినరోజు నుంచే ఈసినిమా ఓవర్సీస్ బుకింగ్స్ కూడ స్టార్ట్ చేయను న్నట్టుగా తెలుస్తోంది.. దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీ కాబట్టి ఈ నంబర్స్ మరింత ఎక్కువ ఉన్నా ఆశ్చర్యం లేదని అంటున్నారు. ఈచిత్రం డిసెంబర్ 21న థియే టర్లలో విడుదల కానుంది.

# చలికాలంలో సహజ సీరమ్..



శీతలగాలులకు చర్మంలో తేమ తగ్గి నిర్జీవంగా మారుతుంది. దానికి తగిన పోషకాలందిస్తూ.. మెరిసేలా చేయాలా? ఈ సహజ సీరమ్‌లను ప్రయత్నించండి.

**కమలాపండుతో..** ఒక కమలాపండు తొక్కను చిన్న ముక్కలుగా కోసి, ఎండబెట్టాలి. ఆ ముక్కలను ఒక గిన్నెలో వేసి రెండు టేబుల్ స్పూన్ల గులాబీ నీరు, అర టేబుల్ స్పూన్ గ్లిజరిన్, మూడు విటమిన్ ఈ క్యాప్సుల్స్ నూనెను కలపాలి. వీటన్నింటనీ మిక్సీలో మెత్తగా చేసి, రసాన్ని వడకట్టాలి. ఈ మిశ్రమానికి మూడు టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జు కలిపి బాగా గిలకొట్టి పొడి గాజు సీసాలోకి తీసుకుంటే సరి. ఫ్రిజ్‌లో ఉంచితే, నాలుగు నుంచి ఏడు వారాలపాటు నిల్వ ఉంటుంది. క్రీము రాయడానికి ముందు ఈ సీరమ్ నాలుగైదు చుక్కలు ముఖానికి రాస్తే సరిపోతుంది. ఇది చర్మాన్ని తాజాగా, మృదువుగా మారుస్తుంది. తర్వా మేకప్ వేసుకున్నా సహజ లుక్ రావడం ఖాయం.

**బియ్యం కడుగుతో....** రెండు చెంచాల చొప్పున కలబంద గుజ్జు, బియ్యం కడుగు తీసుకోవాలి. ఈ మిశ్రమానికి పావుచెంచా బాదం నూనె, రెండు చెంచాల గులాబీ నీరు చేర్చి బాగా కలిపితే చాలు సహజ సిద్ధమైన సీరం రెడీ అయినట్లే. రోజూ రాత్రి నిద్రపోయే ముందు శుభ్రపరిచిన ముఖానికి రెండు చుక్కలు రాసి, ఆరాక మాయిశ్చరైజర్ పట్టిస్తే చాలు. తెల్లారేసరికి ముఖచర్మం తాజాగా మారుతుంది.



**ప్రయోజనాలు ....** ఈ సీరమ్‌ల్లోని సి విటమిన్ చర్మంలో కొలాజెన్ ఉత్పత్తికి దోహదపడుతుంది. ఇది చర్మానికి తేమతోపాటు సాగే గుణాన్ని, మెరుపును అందిస్తుంది. వృద్ధాప్యం ఛాయలను ధరిచేరనివ్వదు. చర్మరంధ్రాలను మూసుకొనేలా చేసి మురికి చేరకుండా సంరక్షిస్తుంది. దీంతో మొటిమలు, మచ్చలు వంటి సమస్యలూ దరిచేరవు. ❑

# అనాథల జీవితాల్లో వెలుగులు..

అమ్మానాన్నలు లేరు.. బంధువులు దూరం పెట్టారు. అనాథాశ్రమంలో చదవుకుని, ఐటి ఉద్యోగం కొట్టిందా అమ్మాయి. అతటితో లక్ష్యం నెరవేరిందని.. తన అడుగుల్ని ఆపేయలేదు. ఒంటరి పోరాటం చేస్తున్న అనాథల జీవితాల్లో వెలుగులు నింపాలనుకుంటోంది. తననాలుగు నెలల జీతాన్ని ముఖ్యమంత్రి రిలిఫ్‌ఫండ్‌కి అందించి యువతలో స్ఫూర్తిని నింపుతోంది జగిత్యాల అమ్మాయి రుద్ర రచన.

నాన్న ఎలా ఉంటారో నాకు తెలియదు. ఎందుకంటే నేను పుట్టిన మూడు వారాలకే ఆయన కామెర్లతో చనిపోయారు. మా సొంతూరు జగిత్యాల జిల్లాలోని రైకల్. నాన్న చనిపోయాక అమ్మ నన్నూ, అక్క రమ్యనీ తీసుకుని అమ్మమ్మ వాళ్ల ఊరు తాండ్రియాలకు వచ్చింది. బిడిలు చుట్టి మమ్మల్ని పోషించేది. ఆ పని తప్ప మాకే ఆధారం లేదు. దాంతో అమ్మ తన అనారోగ్యాన్ని కూడా లెక్క చేయకుండ రెక్కలుముక్కలు చేసుకొనేది. డబ్బుల్లేక ఆసుపత్రికీ వెళ్లలేదు. నేను ఐదో తరగతిలో ఉండగా జ్వరంతో చనిపోయింది. అప్పుడే అక్క ఇంటర్ కాలేజీలో చేరింది. బంధువులు ఎవరూ మమ్మల్ని ఆదరించలేదు. ఒంటరివాళ్లమైపోయాం. ఇంటి ఎదురుగూ ఉండే అమ్మ స్నేహితురాలే అద్దె తీసుకోకుండా వాళ్ల ఇంట్లో ఉండనిచ్చారు. అక్కడ నుంచి అక్క, అమ్మలా మారింది. తను బీడిలు చుట్టి, కూలికి వెళ్లి ఇంటి అవసరాలు తీర్చేది. తీరిక సమయంలో తనకి సాయం చేసేదాన్ని. ఆ



డబ్బుతోనే ఇద్దరం చదువుకొనేవాళ్లం కానీ ఎంత కష్టపడ్డా.. ఒక్కోసారి తిండిక్కూడా ఇబ్బందయ్యేది. దాంతో అక్క డిగ్రీ రెండో సంవత్సరంలో చదువాపేసింది. ఆ తర్వాత విద్యావాలంటీరుగా మారింది. ఆదివారాలు కూలీకి వెళ్లేది. మా పరిస్థితి చూసి అక్కని కులాంతర వివాహం చేసుకున్నారు. మా బావ శేఖర్. ఆ తర్వాత నేను వాళ్లకి భారం కాకూడదని జగిత్యాలలోని బాలసదన్‌లో చేరాను. పదోతరగతి వరకూ అక్కడే చదువుకున్నా. ఆ తర్వాత యూసఫ్‌గూడ స్టేట్ హోంలో ఉంటూ పాలిటెక్నిక్ పూర్తి చేశా. 2019లో ఈసెట్ రాసి హైదరాబాద్‌లోని సిబిఐటి కాలేజీలో కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించా. అతవరకూ నా అవసరాలన్నీ అక్కా బావా చూసేవాళ్లు. ఇంజినీరింగ్ కాలేజీలో చేరాక ఫీజులు కట్టడానికి వాళ్లకీ ఇబ్బంది అయింది.

**సమాజానికి తిరిగి ఇవ్వాలిన...** మొదటి సంవత్సరం కొంతమంది అధికారులు, మేము సైతం, 'సహాయ' సహ ఇతర ఎన్జీవోలు నాకు సాయం చేశాయి. రెండో ఏడాదీ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న సమయంలో మంత్రి కెటిఆర్ నాకు అండగా నిలబడ్డారు. నా గురించి తెలిసి చదివిస్తానని మాట ఇచ్చారు. అలా మంచి మనుషుల సహకారంతో నా ఇంజినీరింగ్ పూర్తయ్యింది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా కాగ్నిజెంట్, విప్రో, ఎల్‌అండ్‌టి సహ మరో సంస్థ నుంచి పిలుపొచ్చింది. తొలి అవకాశం అందుకొని కాగ్నిజెంట్‌లో చేరిపోయా. ఈ విషయం తెలిసి.. కెటిఆర్ పిలిచి అభినందిం చారు. అంతవరకూ మా ఇంట్లో ఏ పండగలూ లేవు. అందుకే ఆయనకి రాఖీ కట్టి సంతోషపడ్డాను. కాలేజీలో చదివినంత సేపూ కనీసం పాకెట్‌మనీ కూడా లేక చాలా ఇబ్బందులు పడ్డా. అయినా సరే నా తొలి నాలుగు నెలల జీతంలో పైసా కూడా తీయకుండా లక్ష రూపాయలు దాచిపెట్టాను. ఆ డబ్బులు నాలాంటి అనాథలకి ఉపయోగపడాలని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించాను. నాకంటే కనీసం అక్కాబావ





అయినా ఉన్నారు. నాతో పాటు స్టేట్‌హోంలో చదువుకన్న చాలామందికి వాళ్లూ లేరు. కనీస అవసారాలు తీరేందుకు వస్త్ర దుకాణాల్లో పనిచేసేవారు. నేనూ అంతకంటే ఎక్కువే ఇబ్బందిపడ్డా. ఫీజు కట్టడానికి నా ఆర్థిక ఇబ్బందులు గురించి చెబితే చాలామంది మంచి మనసుతో స్పందించేవారు. కొందరు అసలు వినేవారు కాదు. అనాథలు ఎవరిపైనో ఆధారపడాల్సిన అవసరం లేకుండా. వాళ్లకు ఉద్యోగాల్లో చదువులో రిజర్వేషన్ కల్పిస్తే బాగుంటుంది కదా! భవిష్యత్‌లో సివిల్స్ రాసి ఓ అనాథ అమ్మాయిని దత్తత తీసుకోవాలని ఉంది.కాస్త స్థిరపడ్డాక అనాథ శరణాలయం ఏర్పాటు చేయాలన్నది నా కల. ❑

# సమయాన్ని మిగిల్చే సౌకర్యాలు..

ఇల్లు, వంట, పిల్లల స్కూలు, ఆఫీసు అంటూ ఉదయం నుంచి పరుగులు పెడుతుంటాం. ఇటువంటప్పుడు చిన్న సౌకర్యం కూడా ఎక్కువ సమయాన్ని మిగిల్చినట్లు అనిపిస్తుంది. అటువంటివాటి గురించి తెలుసుకుందాం.

**హ్యాంగర్స్....** పిల్లలకు లేదా మనకు ప్రతి రోజూ దుస్తులను ఎంపిక చేయడం కష్టతరం. కొన్నిసార్లు సమయం సరిపోకపోవచ్చు. అదే వారానికి సరిపడా దుస్తులను సర్దుకొనే ఏర్పాటు ఇప్పుడొచ్చింది. అవే 'డే టు డే హ్యాంగర్స్' వారంలో సోమ, మంగళ అంటూ.. ఒక్కొక్క రోజు పేరుతో ఒక్కో హ్యాంగర్ ఉంటుంది. ఆయా రోజుల్లో మనం ధరించే దుస్తులను ఎంపిక చేసి ఐరన్ చేసి వాటికి గిలించి వార్డ్ రోబ్‌లో ఉంచితే





చాలు. ఏ రోజుకారోజు దుస్తుల ఎంపిక పని తగ్గినట్లే. అలాగే రెడీమేడ్ కప్‌బోర్డులొస్తున్నాయి వీటికున్న అలమరలో ఆయా రోజులకు తగ్గట్లు ముందుగానే దుస్తులను సర్దుకుంటే చాలు. సమయం మిగిలినట్లే. అలాగే రెడీమేడ్ కప్‌బోర్డులొస్తున్నాయి. వీటికున్న అలమరలో ఆయా రోజులకు తగ్గట్లు అలాగే రెడీమేడ్ కప్‌బోర్డులొస్తున్నాయి. వీటికున్న అలమరలో ఆయా రోజులకు తగ్గట్లు ముందుగానే దుస్తులను సర్దుకుంటే చాలు. సమయం మిగిలినట్లే.

**ఇస్త్రీ..** మైక్రో స్టీమ్ ఐరన్ పరికరం అప్పటికప్పుడు ఇస్త్రీ చేయడానికి సౌకర్యంగా ఉంటుంది. సమయం ఉన్నప్పుడు ఛార్జింగ్ పెట్టి ఉంచితే, అత్యవసరానికి పిల్లలు లేదా మన దుస్తులను క్షణాల్లో దీంతో ఇస్త్రీ చేసుకోవచ్చు.

**వృథా కాకుండా....** టూత్‌పేస్ట్, లేదా క్రీం చివరికొచ్చింది. కొత్తది కొనే సమయం లేదు. అలాంటప్పుడు అడుగున ఉన్నదాన్ని బయటకు తీసే ప్రయత్నంలో సమయం వృథి చేస్తుంటాం. ఇలాంటప్పుడు 'ప్లాస్టిక్ ట్యూబ్ స్క్వీజర్‌ని వాడండి. క్షణాలో క్రీం బయటక వచ్చేస్తుంది.

**అప్పటికప్పుడు..** సీల్.. వంట చేసే హడావుడిలో పిండి, పప్పుల కవర్లు ఓపెన్ చేసి తిరిగి మర్చిపోతుంటాం. ఇవి నేలపాలై వృథా అవుతుంటాయి. అలాకాకుండా కవర్లను తెరిచిన వెంటనే ఈ మాన్యువల్ సీలింగ్ మిషన్‌తో సీల్ చేయొచ్చు. చేతిలో ఇమిడేలా ఉండే ఈ మిషన్ సౌకర్యాన్నిస్తుంది. అలాగే ఫ్రిజ్ నుంచి తీసిన కాయగూరలు, పండ్ల కవర్లనూ అప్పటికప్పుడూ సీల్ చేసి తిరిగి ఫ్రిజ్‌లో ఉంచొచ్చు.



# ముఖం మెరవాలా..



కొంతమంది మహిళాలు పని ఒత్తిడిలో అంతగా తమపై శ్రద్ధ పెట్టకుండా ఉంటారు. ఒక వేడుక వెళ్లాల్సి వచ్చింది. అప్పటికప్పుడు ముఖంపై మెరుపునెలా తెచ్చుకోవాలో తెలియలేదు. నాలుగు దశల్లో ముఖాన్ని మృదువుగా, మెరిసేలా చేయొచ్చు అంటున్నారు సౌందర్యనిపుణులు.

- పేరుకొన్న మురికిని పోగొట్టడానికి ముందుగా క్లెన్సింగ్ చేయాలి. చెంచా శనగపిండికి నాలుగు చెంచాల టొమాటో రసం కలిపిన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేస్తూ రెండు నిమిషాలు మృదువుగా రుద్దాలి. తర్వాత గోరువెచ్చని నీటిలో ముంచిన మృదువైన వస్త్రంతో ముఖాన్ని తుడవాలి.
- ముఖానికి ఇన్‌స్టెంట్ స్క్రబ్బింగ్ చేయాలి. దీనికి ఒక గిన్నెలో చెంచా కాఫీపొడి. రెండు చెంచాల తేనె, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకు రాయాలి. తడిగా ఉన్నప్పుడే మృదువుగా నాలుగైదు నిమిషాలు మునివేళ్లతో స్క్రబ్బింగ్ చేసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే, చర్మరంధ్రాల్లో పేరుకొన్న మురికి, చర్మంపై చేరిన మృతకణాలు దూరమవుతాయి.
- ఒక గిన్నెలో నాలుగైదు గ్లాసుల మరిగిన నీటిని నింపి రెండు మూడు చుక్కల రోజ్ ఎస్సెన్షియల్ నూనె వేసి ఆ నీటితో ముఖానికి ఆవిరిపట్టాలి. దీంతో చర్మంలో రక్తప్రసరణ సవ్యంగా జరగడంతోపాటు పూర్తిగా శుభ్రపడుతుంది.
- ముఖాన్ని మెరిసేలా చేయడానికి ఫేస్‌ప్యాక్ వేసుకోవాలి. దీనికోసం ఓ గిన్నెలో నాలుగుచెంచాల ముల్తానీమట్టి, చెంచా ఆర్గానిక్ పసుపు, అయిదు చెంచాల టొమాటో రసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు మృదువుగా అప్లై చేసి ఓ ఆరగంట ఆరనివ్వాలి. గోరువెచ్చని నీటిలో ముంచిన మెత్తని వస్త్రంతో ముందుగా ప్యాక్‌ను తుడిచిన తర్వాత ముఖాన్ని కడిగేయాలి. మేకప్ వేయడానికి ముందుగా ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని మృదువుగా రుద్ది తుడిచిన తర్వాత ప్రైమర్ వేస్తే చాలు. మేకప్‌కు మీ ముఖారవిందం సిద్ధమైనట్లే. లైట్ మేకప్ కూడా మీకు ఇట్టే సరిపోతుంది. ❑

## చెలిచిట్కా



మెంతి కూరతో వంటలు చేసేటప్పుడు చేదు తెలియకుండా ఉండాలంటే కాసేపు వేడినీటిలో ఉంచి దానికి కొద్దిగా ఉప్పు, పసుపు కలిపితే సరి.

# ఉప్పుతో మిలమిల !




వంట రుచిని పెంచడానికే కాదు ఇంటిని శుభ్రం చేయడానికీ ఉప్పు కీలకమేనండోయ్ !

- ఫ్రిజ్‌ని ఎంత శుభ్రం చేసినా లోపల ఎంతోకొంత బ్యాక్టీరియా దాగి ఉంటుంది. అందువల్లే నిల్వ చేసిన ఆహారం త్వరగా పాడై పోయి ఫ్రిజ్ దుర్వాసన వస్తుంటుంది. ఒక లీటరు నీటిలో టీస్పూన్ ఉప్పు.. అందులోనే రెండు స్పూన్ల డిటర్జెట్ కలపాలి. మెత్తని డిష్ వాషింగ్ స్పాంజ్‌తో ఫ్రిజ్‌ను శుభ్రం చేస్తే సరి. కొత్తదానిలా మెరుస్తుంది. అయితే ఇదంతా చేయడానికి ముందు ప్లగ్ తీసేయడం మరచిపోవద్దు.
- ఇంట్లో లేదా బాత్‌రూంలో టైల్స్ నాచే పట్టేసినట్లుగా, రంగు మారినట్లుగా కనిపిస్తుంటాయి. వాటిపై మొండి మరలను వదిలించడానికి మగ్గు నీటిలో అరకప్పు ఉప్పు, స్పూన్ బేకింగ్ సోడాలను కలిపాలి. ఈ మిశ్రమాల్ని టైల్స్ మీద వేసి రుద్దాలి. ఆపై నీటితో కడిగేస్తే సరి.
- వంట చేసేటప్పుడు కొన్నిసార్లు గిన్నెలు మాడిపోతుంటాయి. ఆ నలుపుదనం వదిలించటం కష్టమే. అలాంటప్పుడు ఉప్పులో కాస్త వెనిగర్ వేసి.. మూడు చెంచాల నిమ్మరసం కూడా కలుపుకోవాలి. దాన్ని పేస్ట్‌లా చేసుకుని, ఆ మిశ్రమాన్ని పాత్రలకు రుద్దితే సరి. గిన్నెలు తెల్లగా మారుతాయి. ❑

# మహిళా సౌభాగ్యం 'కార్తికం'

మహిళలకు కోరిన వరాలు నిచ్చే సౌభాగ్య మాసం ఈ కార్తీక మాసం, ఉదయం దగ్గర్లోనే వున్న నదీ స్నానం ఆచరించి, శివాలయానికి వెళ్లి శివలింగానికి అభిషేకం చేయడం ఉత్తమం కార్తీకం ఎంతో విశిష్టమైనది. ఈ మాసంలోనే మహిళలు శ్రద్ధతో శివ పూజలు చేస్తారు. సాయంత్రం వాకిలి ముంగిట ముగ్గులు వేస్తారు. శ్రీలక్ష్మిదేవిని స్వాగతిస్తూ, అత్యంత భక్తి శ్రద్ధలతో కోలుస్తారు. ఈ కార్తీక మాసంలో విష్ణు సహస్రనామం జరిపించాలి. కొందరు లలితా సహస్రనామం, మరికొందరు శ్రీ దుర్గా, లక్ష్మి, సరస్వతిలను ఆరాధిస్తారు.



మానవులకు పవిత్రమైన సందేశం అందజేసినది ఈ మాసం కావడం విశేషం కొన్ని ప్రాంతాలలో ఈ మాసంలో నోములు చేస్తారు. స్త్రీలు పసువు, పారాణి, ధరించి, ఆకిట్లో ముత్యాల ముగ్గులు వేసే కార్తీక మాసంనకు శుభ ఆహ్వానం పలుకుతారు. తెలుగింటి మహిళలు భక్తి శ్రద్దలతో చేసుకునే పండుగ వాతావరణం ఈ మాసంలోనే మనకు కనిపిస్తుంది. ఈ మాసంలో సంధ్య సమయంలో దీపాలు వెలిగించి కైలాస గిరినాధుని అమ్మవారిని పూజస్తే సకల సౌభాగ్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. అందరికీ శుభములు కలిగించే కార్తీక మాసం. మాసం ఎంతో శుభ దాయకం. అని పండితులు చెబుతారు. ముఖ్యంగా తెలుగు వారి పండుగలు ప్రారంభం అయ్యేది. ఈ మాసంలోనే కావడం విశేషం. కార్తీక మాసంలో హయగ్రీవ అవతారం ఉద్భవించింది. ఈ లోకానికి ధర్మస్థాపన అన్ని విధాలుగా సకల శుభకార్యాలకు పండుగల స్వీకారం ఈ మాసశుభ సమయం, శుభ ముహుర్తాలు కలిగివున్న మాసం ఈ కార్తీక మాసం హిందూ ధర్మ వికాసం కోసం అన్ని విధాలుగా శుభ ప్రదం ఈ మాసం మహిళలు తమ తమ ఇష్టదైవాలనుకార్తీక మాసంలో కొలిస్తే కార్యసిద్ధి కాగలదు. విశిష్టమైన గాయత్రీ దేవి మంత్రం భువికి వచ్చిన మాసం ఈ పవిత్రమైన మాసం ఈ కార్తీక మాస శుభోదయం కావడం విశేషం. ఈ మాసంలోనే కార్తీక దీపాలు నదిలో వదులుతారు. ఇది చాలా మంచి శుభములు కలిగిస్తుంది. మహిళలు భక్తి శ్రద్దలతో చేసుకునే పండుగ మాసం ఈ కార్తీక మాసం. ❑

ఆధ్యాత్మికం

# ఎదిగే అమ్మాయిలకు ఆహారం..

రజస్వల వయసుకి చేరువవుతోన్న అమ్మాయిల్లో శారీరకంగా, మానసికంగా పలు మార్పులు చోటుచేసుకోవడం సహజం. హార్మోన్ల స్థాయుల్లో హెచ్చు తగ్గుల వల్లే ఇలా జరుగుతుంటుంది. నిజానికి ఈ మార్పులు టీనేజీ దశలోకి ప్రవేశించే అమ్మాయిలకు కాస్త అసౌకర్యాన్ని, ఇబ్బందిని కలగజేస్తాయి. అయితే ఈ దశలో హార్మోన్లలో మార్పులొచ్చినా.. వాటి ప్రభావం వారిపై పడకుండా ఉండాలంటే.. వారి ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేయాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ముందు నుంచే కొన్ని పదార్థాల్ని వారికి అందించడం వల్ల.. పోషకాలన్నీ వారి శరీరానికి అంది.. ఈ దశనూ వారు సౌకర్యవంతంగా దాటేయగలరని చెబుతున్నారు. ఏంటా పదార్థాలు? తెలుసుకుందాం..

- హార్మోన్లను సమతులంగా ఉంచడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి రజస్వలకు చేరవుతోన్న అమ్మాయిల్లో హార్మోన్ల ఆరోగ్యానికి ఐరన్ అధికంగా లభించే మునగాకు పొడి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. రోజూ టీస్పూన్ పొడిని వారు తినే వంటకాల్లో భాగం చేయడం లేదంటే ఉదయాన్నే ఓ గ్లాసు నీటిలో కలిపి ఇవ్వడం..వంటివి చేస్తే మంచిది.
- అవిసె గింజల్లో ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియంతో పాటు 'సి', 'ఇ', 'కె'.. వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరించేవే! కాబట్టి టీనేజ్ అమ్మాయిలకు ఇది మంచి ఆహారం. వీటిని లడ్డూలు, పొడి, కూరల్లో భాగం చేయడం ఇలా వారికి నచ్చినట్లుగా అందించచ్చు.



- రజస్వల ప్రారంభమైన తొలినాళ్లలో కొంతమంది అమ్మాయిలకు ఎక్కువ బ్లీడింగ్ అవుతుంటుంది. దీనివల్ల రక్తహీనత తలెత్తకుండా ముందు నుంచే జాగ్రత్తపడమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అంజీర్‌ను వారి ఆహారంలో చేర్చడం మంచిది. ఈ పండు హెమోగ్లోబిన్ స్థాయుల్ని పెంచడమే కాదు. రక్తాన్నీ శుద్ధి చేస్తుంది. అయితే వేడి శరీరం ఉన్న అమ్మియిలకు దీన్ని రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే ఇవ్వాలి. తద్వారా ఒంట్లో వేడి మరింత పెరగకుండా జాగ్రత్తపడచ్చు.
- క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు, పాల పదార్థాల్ని వారికి అందించాలి. ఒకవేళ ఇవి ఇష్టపడకపోతే.. బాదం/కొబ్బరి/సోయా పాలు చక్కటి ప్రత్యామ్నాయం. అలాగే ఆకుకూరలు, బ్రకలీ కూడా వారికి మేలు చేస్తాయి.
- శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల నీరసం, అలసట ఆవహిస్తుంది. వీటిని ఎదుర్కొని శారీరక శక్తి స్థాయుల్ని పెంచుకోవాలంటే బీన్స్, పప్పులు, చేపలు, నిమ్మజాతి పండ్లు సెరల్స్. వంటివి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.
- శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో మార్పుల కారణంగా కడుపుబ్బరం.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి ఎదిగే అమ్మాయిల్లో ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఫైబర్ అధికంగా ఉండే బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, తాజా పండ్లు, కాయగూరలు పప్పులు వారి మెనూలో చేర్చాలంటున్నారు.
- శరీరంలో హార్మోన్లు, ఎంజైమ్‌ల స్థాయుల్ని క్రమబద్ధీకరించి.. కండరాల్ని దృఢం చేయడంలో ప్రొటీన్ల పాత్ర కీలకం. కాబట్టి రజస్వలకు దగ్గరయ్యే అమ్మాయిలు.. ప్రొటీన్లు ఎక్కువగా లభించే చేపలు, మాంసం, పప్పులు, గింజలు, కోడిగుడ్లను ఆహారంలో చేర్చుకోవాలి. ❑

# టి20 ప్రపంచకప్‌కు 20 టీమ్‌లు రెడీ




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగే వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ ఫార్మాట్ ఎలా ఉంటుందన్నది తేలిపోయింది. మొత్తంగా 20 జట్లు ఈటోర్నీలో పాల్గొంటున్నాయి. టోర్నీకి సంబంధించిన వివరాలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వనేనడ ప్రపంచకప్ 2023 రౌండ్ రాబిన్ పద్దతిలో జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం టోర్నీలో 10 జట్లు పాల్గొనగా ఒక్క జట్టు మిగతా టీమ్‌లతో ఒకో మ్యాచ్ ఆడింది. అయితే టి20 ప్రపంచకప్ 2024 మాత్రం అందుకు భిన్నంగా ఉంటుంది. మొత్తం 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ఒక్కో గ్రూపులో ఐదు జట్లు ఉంటాయి. గ్రూప్‌లోని జట్టు అదే గ్రూప్‌లోని మిగతా నాలుగు టీమ్‌లతో తలపడాల్సి ఉంటుంది. మొత్తంగా లీగ్‌దశలో ఒక్కోగ్రూప్‌లో టాప-2లో నిలిచిన రెండు జట్లు సూపర్-8కి అర్హత సాధిసానతయి. సూపర్-8లోనూ జట్లను మరో రెండుగ్రూపులుగా విభజిస్తారు. అందులో నాలుగేసి జట్లతో రెండుగ్రూపులను ఏర్పాటుచేస్తారు. అయితే ఈ గ్రూపులను ఎలా విభజిస్తారన్నది తెలియాలి. సూపర్ 8 పోరులో రెండుగ్రూపుల్లోను తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు సెమీఫైనల్‌కు క్వాలిఫై అవుతాయి. అందులో గెలిచిన జట్లు ఫైనల్‌కు చేరతాయి. మొత్తంగా చూసేనత ఎక్కువ మ్యాచ్‌లు జరుగుతాయి. టోర్నీకి అర్హత సాధించిన జట్లను ఐసిసి విడుదలచేసింది. వెస్టిండీస్, యుఎస్‌ఎ జట్లు ఆతిథ్య హోదాలో నేరుగా అర్హత సాధించాయి. 2022 టి20 ప్రపంచకప్‌లో టాప్ 8లో నిలిచిన జట్లుసైతం క్వాలిఫై అయ్యాయి. అందులో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్; పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంకలున్నాయి. టి20 ర్యాంకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఈటోర్నీకి అర్హత సాధించాయి. కెనడా( అమెరికా క్వాలిఫయర్), నేపాల్, ఒమన్; (ఆసియా క్వాలిఫయర్), పపువాన్యూగునియా(ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్') ఐర్లాండ్; స్కాట్లాండ్(యూరోప్ క్వాలిఫయర్) నమీబియా, ఉగాండా(ఆఫ్రికా క్వాలిఫయర్) జట్లు కూడా టి20 ప్రపంచకప్ 2024లో భాగం కానున్నాయి.



## భారత్ సిరీస్‌లో బజ్‌బాల్‌ను కొనసాగిస్తాం

### ఇంగ్లండ్ క్రికెటర్ ఓలీ పోప్

**లండన్:** ఇంగ్లండ్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కోసం వచ్చే ఏడాదిజనవరిలో భారత్‌కు వస్తోంది. జనవరి 25నుంచి రెండుజట్లమధ్య హైదరాబాద్‌లో తొలిటెస్టు ప్రారంభం అవుతుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-2025లో భాగంగా ఈ సిరీస్ జరగనుంది. అయితే ఈహైప్రొఫైల్ సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ టెస్టు బ్యాటర్ ఓలీ పోప్ కీలక వానయఖ్యలుచేసాడు. భారత్ టెస్టు సిరీస్‌లో కూడా బజ్‌బాల్‌ను కొనసాగిస్తామని ఓలీపోప్ ధీమా ప్రకటించాడు. కొంతకాలంగా టెస్టుల్లో ఇంగ్లండ్ బజ్‌బాల్ విధానం అనుసరిస్తోంది. అంటే దూకుడుగా వ్యవహారిస్తోంది. ఇప్పటివరకూ ఏటెస్టుల్లో ఏవిధంగా ఆడామో అదే కొనసాగిస్తామని, ప్రతిమ్యాచ్‌లోను సెంచరీలు చేయాలని మాపై అంచనాలు ఉంటాయని, సెంచరీలు చేయకుంటే విఫలం అయినట్లు భావిస్తారన్నాడు.కొన్ని పిచ్‌ల్లో 200 కొట్టినా మంచి స్కోరు కావచునచయ. భారత స్పిన్నర్లనుంచి మారైట్‌హ్యాండ్ బాటర్లకు గట్టి సవాలు ఎదురవుతుంది. అశ్విన్‌ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్నర్ ఆతడితోపాటు రవీంద్రజడేజా, అక్షర్ వంటి అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నారు. మేం పరుగులు సాధించాలంటే బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టడం ఒక్కటే మార్గం అని భారత్‌పరిస్థితుల్లో మ్యాచ్‌లను గెలవడం అంత సులభం కాదని, కానీ గెలిచేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తామని అన్నాడు.



### దక్షిణాఫ్రికా సిరీస్‌కు టీమ్ సెలక్షన్స్

## కెప్టెన్‌లుగా రోహిత్, రాహుల్ ఖాయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో టి20 సిరీస్ ముగిసిన తర్వాత టీమిండియా, దక్షిణాఫ్రికా పర్యటనకువెళుతోంది. వచ్చేనెల 10వ తేదీ జరిగే తొలతి టి20తో టీమిండియా షెడ్యూలు మొదలు కానుంది. అయితే సఫారీలతో టి20 సిరీస్‌కోసం రోహిత్‌శర్మను కెప్టెన్‌గా వన్డేసిరీస్‌కు కెఎల్‌రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించినట్లు తెలిసింది. మొత్తం 45 మందితో జంబో టీమ్‌ను సఫారీ పర్యటనకు పంపిస్తున్నారు. ఇక టీమిండియా టి20 కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, ఏడాదితర్వాత మళ్లీ కెప్టెన్సీ తీసుకున్నాడు. ఇక సఫారీలతో సిరీస్‌కు కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్‌నుప్రకటించారు. ఇక దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా మూడు టి20లు ఆడనుండగా ఆసిరీస్‌కు రోహిత్ కెప్టెన్‌గా ఉంటాడు. ఈసిరీస్‌ముగిసాకా టీమిండియా మూడు వన్‌డేలు,రెండు టెస్టులు ఆడుతుంది. వన్డేలకు కెఎల్‌రాహుల్‌ను ఎంపికచేసానతరని తెలుస్తోంది. 2024 టి20 ప్రపంచకప్‌లో టీమిండియాను రోహిత్‌శర్మ ముందుండి నడిపించడం ఖాయం అని తెలుస్తోంది. 2022 టి20 ప్రపంచకప్ తర్వాత రోహిత్‌శర్మ టి20 ఆడటంలేదు. మరోవైపు కెఎల్‌రాహుల్‌ను వన్డేలకు కెప్టెన్‌చేస్తారన్న అంచనాలక్రమంలో రోహిత్ వన్డేలనుంచి తప్పుకోవచ్చున్న విశ్లేషణలు కూడా ఉన్నాయి., ఇక వైట్‌బాల్‌క్రికెట్‌నుంచి కొంతకాలం బ్రేక్ తీసుకుంటానంటూ కోహ్లీ ఇప్పటికే బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో టెస్టులకోసం మాత్రమే కోహ్లీపేరు పరిగణిసానతరు. దక్షిణాఫ్రికా పర్యటనకోసం బిసిసిఐ 45మంది ఆటగాళ్లను పంపిస్తుందని సమాచారం. ఈమేరకు వీసాకోసం కూడా దరఖాస్తుచేసారు. దక్షిణాఫ్రికాతో టి20 డిసెంబరు పదిన జరుగుతుంది. రెండో టి20 అదేనెల 12, మూడో టి20 14వ తేదీల్లో జరుగుతాయి. వన్డేలపరంగా మొదటి వన్డే డిసెంబరు 17 కాగా రెండో వన్డే డిసెంబరు 19, మూడో వన్డే డిసెంబరు 21న జరుగుతుందని అంచనా. ఇక టెస్టులపరంగా డిసెంబరు 26నుంచి 30వ తేదీవరకూ మొదటి టెస్టు, జనవరి మూడునుంచి ఏడు తేదీల్లో రెండో టెస్టు జరుగుతుంది.

## బాబర్‌పై నెటిజన్ల మీమ్స్ వెల్లువ





**న్యూఢిల్లీ:** ఉగాండా క్రికెట్‌జట్టు ప్రపంచకప్‌కు అర్హత సాధించిననరకమంలో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజం ట్రెండింగ్‌లోకి వచ్చాడు. ఇకపై తనను జిబాంబర్ అని కాకుండా బగాండా అజం అని పిలవాలని కోరతాడేమోనని నెటిజన్లు జోకులు పేలుస్తున్నారు.య మాజీ వరల్డ్‌నంబర్‌వన్ బ్యాటర్‌పై పెద్ద ఎత్తున మీమ్స్‌కూడా షేర్‌చేస్తున్నారు. జూన్ 4నుంచి టి20 ప్రపంచకప్ టోర్నీ మొదలవుతోంది. అమెరికా, వెస్టిండీస్‌ల వేదికగాజరిగే ఈ ఐసిసి ఈవెంట్‌కు ఆఫ్రికా దేశం ఉగాండా తొలిసారి క్వాలిఫై అయింది. ఆఫ్రికా రీజినల్ క్వాలిఫయర్స్‌లో భాగంగా గురువారం రువాండాను తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుచేసి అర్హత సాధించింది. ఉగాండా గెలుపును పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజంతో ముడిపెట్టి నెటిజన్లు కామెంట్లు పెట్టారు. వరలఖ్డ్ క్లాస్ బ్యాటర్‌గా పేరున్న బాబర్ పసికూనలు నేపాల్; జిబాంబ్వేలపై మాత్రమే ప్రతాపం చూపిస్తాడన్న ఛలోక్తులున్నాయి. ఆసియాకప్‌లో నేపాల్‌పై 151పరుగులు,జిబాబ్వేతో మ్యాచ్‌లోను ఇన్నింగ్స్ సాధించాడు. బాబర్ విఫలం అయినపుడల్లా జింబాంబర్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేయడం పరిపాటిగా మారింది. నేను మరో వేటకు సిద్ధం కావాల్సిందే. ఇకపై నేను జింబాబర్‌కాదు. బగాండా ఆజం అయిపోతా అంటున్నట్లుగా మీమ్స్ సృష్టిస్తున్నారు. బాబర్ షికారుకు మరోపసికూన బలికావడం లాంఛనమే అని సరదా ట్రోల్స్ హోరెత్తిస్తున్నారు. మెగా టోర్నీకి ఇప్పటికే 12 జట్లు నేరుగా అర్హత సాధించాయి.

## చేతికర్రలతో నడుస్తున్న బెన్‌స్టోక్స్



**లండన్:** ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ వన్డేలకు ప్రకటించిన రిటైర్‌మెంట్‌ను కూడా పక్కనబెట్టి ఇటీవల వరల్డ్‌కప్‌లో ఆడిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో పలు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న స్టోక్స్ ఆ తర్వాత బరిలో దిగి కొద్దిమేర రాణించినప్పటికీ ఇంగ్లండ్ జట్టుకు ఘోరపరాజయాలు మాత్రం తప్పలేదు. వరల్డ్‌కప్‌లో స్టోక్స్ బ్యాటింగ్ అయితే చేసినా బౌలింగ్‌కు మాత్రం దూరంగా ఉన్నాడు. దీనితో తన ఆల్‌రౌండర్ ట్యాగ్‌కు న్యాయం చేయలేకపోయాడు. అందుకు కారణం సుదీర్ఘకాలంగా వేధిస్తున్న మోకాలి గాయమే. ప్రపంచకప్ ముగియడంతో స్వదేశానికి వెళ్లిపోయిన స్టోక్స్ మోకాలికిశస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆసుపత్రి ఎదుట చేతి కర్రల సాయంతో నిలుచున్న ఫోటోను స్టోక్స్ సోషల్‌మీడియాలో పంచుకున్నాడు. ఆసుపత్రిలో చేరాను. డిశ్చార్జి అయ్యాను. శస్త్రచికిత్స జరిగింది. ఇక కోలుకోవడమే తరువాయి అంటూ ట్వీట్‌చేసాడు. స్టోక్స్ టెస్టుల్లో ఇంగ్లండ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. వచ్చే ఏడాది జనవరిలో టెస్టుసిరీస్‌కోసం ఇంగ్లండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ పరనయటనకల్లా స్టోక్స్ కోలుకుని బరిలో దిగే అవకాశాలున్నాయి.

## ఉచితాలపై ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి అసంతృప్తి!

**ముంబై, నవంబరు 30:** ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ఇటీవల అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అయితే ఈ క్రమంలో కొన్ని కామెంట్స్ వ్యతిరేకతను అందుకుంటున్నాయి. తాజాగా బెంగళూరు టెక్ సమ్మిట్‌లో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి ఉచితాలపై అసంతృప్తిని వ్యక్తం



చేశారు. ప్రభుత్వాల నుంచి సబ్సిడీ రేట్లలో సేవలను పొందిన తర్వాత సమాజానికి తిరిగి ఇవ్వాలని ప్రజలను కోరారు. భారత్ సంపన్నమైన దేశంగా మారాలంటే పెట్టుబడిదారి విధానం మాత్రమే పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. తాను ఉచితాలకు వ్యతిరేకిని కాదని పరిస్థితులను తాను కూడా అర్థం చేసుకోగలనని అన్నారు. తాను సైతం పేద కటుంబం నేపథ్యం నుంచి వచ్చానని, అయితే ఆ ఉచిత రాయితీలను పొందిన వారి నుంచి సమాజానికి కొంత బాధ్యతను తిరిగి ఆదేశించాలని అన్నారు. పథకాలను పొందే వ్యక్తులు వారి పిల్లలు, మనవళ్లు, భవిష్యత్తు తరాల మేలు కొరకు వారిని పాఠశాలకు పంపే విషయంలో మెరుగ్గా ఉండేలా పెద్ద బాధ్యత స్వీకరించాలని అన్నారు. దేశంలో సమర్థవంతమైన, అవినీతి రహిత, ప్రభావవంతమైన ప్రజా వస్తువులను సృష్టించడానికి, అభివృద్ధి చెందిన దేశాల్లో చూస్తున్న దానికంటే ఎక్కువ పన్నులు ఉండాలన్నారు. మనలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, చైనా, భారత్ కంటే 5-6 రెట్లు జిడిపికి చేరుకుందని మూర్తి తెలిపారు. అందువల్ల రాజకీయ నాయకులు చైనాను చాలా జాగ్రత్తగా అధ్యయనం చేసి, చైనా నుంచి మనం నేర్చుకోగల మంచి విషయాలు ఏమిటో చూడాలని అన్నారు. దీని వల్ల ఇండియా చైనాలాగా వేగంగా వృద్ధి బాట పడుతుందన్నారు.

## ఆరేళ్ల గరిష్టానికి విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు!

### ఒక్క నవంబరులోనే రూ.14,556 కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశీయ మార్కెట్లలోకి నవంబరు నెలలో విదేశీ పెట్టుబడులు భారీగా వచ్చాయి. ప్రత్యే కించి విదేశీ పోర్టుఫోలి యో ఇన్వెస్ట్‌మెంట్ పరంగా చూస్తే ఆరేళ్ల గరిష్ట స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. దేశీయంగా బాండ్ల మార్కెట్ ఆశాజనకం గా ఉంది. జెపిమోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్ గ్లోబల్ బాండ్ సూచి కూడా ఆశాజనకమైన సంకేతాలివ్వడంతో విదేశీ పోర్టుఫోలియో ఇన్వె స్టర్లు 14,556 కోట్ల రూపాయలు ఈ నెలలోనే పెట్టుబడులు



కుమ్మరించారు. ఎన్ఎస్‌డిఎల్ గణాంకాలప్రకారంచూస్తే గతఆరేళ్ల లో ఇంతటి గరిష్టస్థాయి విదేశీ పెట్టుబడులు డెట్ మార్కెట్లకు రాలేదని తెలుస్తోంది. ఎకునకవ రాబడులున్న కూపన్‌రేట్లు డెట్ మార్కెట్లలో ఇన్వెస్టర్లను ఊరిస్తు న్నాయి. అందువల్లనే ఎఫ్‌పిఐ పెట్టుబడులు గణనీయంగా ఉన్నాయని రాక్‌ఫోర్ట్ ఫిన్‌క్యాప్ వ్యవస్థాపకుడు వెంకటకృష్ణన్ శ్రీనివాసన్ తెలిపారు. అమెరికా పదేళ్ల ట్రెజరీ రాబడులు గణనీ యంగా తగ్గాయి. 4.30శాతానికి పడిపోయాయి. భారత ప్రభుత్వం జారీచేసిన పదేళ్ల ట్రెజరీ రాబడులను పరిశీలిస్తే తక్కువే. భారత్ బాండ్ల కూపన్‌రేటు 7.25శాతంగా ఉన్నట్లు శ్రీనివాసన్ తెలిపారు. ఇదే తీరు కొన సాగితే విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంట్లు మరిం తగా పెరుగుతాయని ఆయన అంచనా వేసారు. ఇప్పటివరకూ ఈ ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు 50,057 కోట్ల రూపాయలు భారతీయ డెట్‌మార్కెట్లకు పెట్టుబడులు పెట్టినట్లు తేలింది. గత ఆరేళ్లలో డెట్‌మార్కెట్లలోకి పెట్టుబడులు ఆశాజ నకంగా మెరుగుపడినట్లు తేలింది. సావరిన్, కార్పొరేట్ బాండ్లు ఈ దశలో ఉత్సాహాన్నిస్తున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు వీటికే మొగ్గుచూపిస్తున్నారు. దేశీయ ఇన్వెస్టర్ల కంటే విదేశీ ఇన్వెస్టర్లే ఎక్కువ ఇపుడు డెట్ మార్కెట్లపై దృష్టిపెట్టారు. ఇక ఇన్వెస్టర్లు ఈ తీరులో చూస్తే పదేళ్ల బాండ్లవైపు చూస్తున్నారు. సెక్యూరిటీ మార్కెట్లపైనే ఎక్కువ దృష్టికేంద్రీకరించినట్లు ఇన్వెస్టర్లు చెపుతు న్నారు. జెపి మోర్గాన్ జిబిఐ ఇఎం సూచీలో భారత్ చేరడంతో మొత్తం 25 నుంచి 50 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిం చే అవకాశం ఉందని డెట్ మార్కెట్ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే ఇన్వెస్టర్లు ఎక్కువ రిటర్నులు వచ్చే కార్పొరేట్ బాండ్లపైనే ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ఇపుడు డెట్ మార్కెట్లలో డిమాండ్ కూడా పెరిగిందని పరిశీలకులు చెపుతున్నారు.

## అంబానీతో చేతులు కలిపిన ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్


**ముంబై, నవంబరు 30:** ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్ ఎస్ఎంసిపి భారతమార్కెట్లోకి ప్రవేశించాలని నిర్ణయించింది. ఇందుకోసం అంబానీకి చెందిన రిటైల్ వెంచర్-రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఈ కంపెనీ సాండ్రో, మెజే, ఫోర్సెక్ బ్రాండ్ల కింద తన ఫ్యాషన్ ఉత్పత్తులను విక్రయిస్తోంది.

అంబానీతో ఒప్పందం తర్వత ఈ బ్రాండ్ దుస్తులు రిలయన్స్ రిటైల్ ద్వారా దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రియులకు విక్రయించవచ్చని తెలుస్తోంది. సాండ్రో అండ్ మజే 2024లో దేశంలో తమ మొదటి స్టోర్‌ని ప్రారంభిస్తుందని అంచనా. అంబానీతో ఫ్రెంచ్ కంపెనీ కొత్త భాగస్వామ్యం ఎస్ఎంసిపి కంపెనీని ప్రపంచవ్యాప్తంగా 47 దేశాల్లో విస్తరించడంలో భాగంగా జరిగింది. ప్రీమియం నుంచి లగ్జరీ లైఫ్‌స్టైల్ బ్రాండ్‌ల వరకు దేశంలోని అగ్రగామి కంపెనీ అయిన రిలయన్స్ బ్రాండ్స్, బొట్టెగా వెనెటా, టిఫనీ అండ్ కో, వాలెంటినో, వెర్సేస్, జెగ్నా వంటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్రాండ్‌లతో భాగస్వామ్య కలిగి ఉంది. ఇటీవల రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ నీతా అంబానీ రిలయన్స్ రిటైల్ మొదటి స్వదేశ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు.



## చైనా ఫుడ్ వ్యాపారంలోకి జాక్ మా..!


**చైనా, నవంబరు 30:** తాజాగా ఆలీబాబా ఫౌండర్ జాక్ మా ఆహార వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. మా కిచెన్ ఫుడ్ పేరుతో దీనిని ప్రజల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. సమాచారం ప్రకారం కంపెనీ గతబుధవారం తూర్పు చైనాలోని జాక్ మా స్వస్థలమైన హాంగ్‌జౌలో స్టార్టప్ కంపెనీని రిజిస్టర్ చేశారు. ఇది ఇ-కామర్స్, టెక్ దిగ్గజం అలీబాబాకి కూడా స్థావంగా పనిచేస్తుంది. మా కొత్త వెంచర్ ముందుగా ప్యాక్ చేయబడిన ఆహారం, దిగుమతులు, ఎగుమతులు, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడంపై దృష్టిపెడుతుందని నేషనల్ ఎంటర్‌ప్రైజ్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ పబ్లిసిటీ సిస్టమ్ సమాచారం ప్రకారం వెల్లడైంది. కంపెనీని 10 మిలియన్ యువాన్ల పెట్టుబడితో ప్రారంభించినట్లు తెలిసింది. జాప్ మా 100 శాతం యాజమాన్యాన్ని కలిగి ఉంది. సెటప్ చైనాలో రేడీమేడ్ మీల్స్ వ్యాపారంలో విస్తృతంగా వ్యాపారాన్ని విస్తరించాలని చూస్తున్నట్లు ఊహాగానాలు నడుస్తు న్నాయి.



చైనా ప్రధాన నగరాల్లో రెడీటూఈట్ భోజన కిట్లు, ఇతర రకాల ప్రీ -ప్యాకేజ్డ్ ఫుడ్‌లకు కూడా డిమాండ్ పెరిగింది. సాధారణ అసెంబ్లీ లేదా వంట అవసరమయ్యే ఫుడ్ బాక్స్‌ల విక్రయాలు 2018లో 10.6 బిలియన్ యూవాన్ నుంచి 29.1 బిలియన్ యువాన్‌కి దాదాపు మూడు రెట్లు పెరుగుదలను నమోదుచేసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఉదయం స్వల్ప లాభాల మధ్య ప్రారం భమై చివరికి లాభాల్లో ముగిసాయి. బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 87 పాయింట్లు లాభపడి 66,988 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 37 పాయింట్లు పుంజుకొని 20,133 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 85 పాయింట్ల నష్టాన్ని చవిచూసినప్పటికీ, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 290 పాయింట్ల మేర పుంజుకుంది. ఈ క్రమం లో ఫార్మా, రియాల్టీ రంగాలకు చెందిన షేర్లు లాభా లతో మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. ఎన్ఎస్ఇలో అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అపోలో హాస్పిటల్స్, భారతీ ఎయిర్ టెల్, సన్‌ఫార్మా, బిపిసిఎల్, ఐషర్ మోటార్స్, ఎస్‌బిఐ లైఫ్, హీరో మోటార్స్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బ్రిటానియా, విప్రో, ఒఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, ఎల్‌టి, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, సిప్లా జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందు స్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టాటా కన్జ్యూమర్, హెచ్‌సిఎల్ టెక్నా లజీ కంపెనీలతో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అదానీ పోర్ట్స్, ఎల్‌టిఐఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్ టిసిఎస్, ఏసియన్‌పెయింట్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, హిండాల్కో, టక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, యుపిఎల్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.